RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 65, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 07 - జూన్ - 2026 , వెల రూ.5/-

## ఏపీలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు.. దక్షిణ కోస్తా, రాయలసీమకు అలర్ట్

- జూన్ 4న కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు



2లో

- వేగంగా ముందుకు కదిలి నేడు ఏపీలో అడుగుపెట్టిన రుతుపవనాలు

# హైడ్రాపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

## హైడ్రా అనే పేరు హిట్లర్‌కు చాలా ఇష్టం

హైదరాబాద్: నగరంలోని విపత్తు నిర్వహణ, ప్రజా ఆస్తుల రక్షణ, పట్టణ నియంత్రణ ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడానికి ఏర్పాటైన సంస్థే హైడ్రా . అయితే ఇది గత కొంతకాలంగా బాగా ఫేమస్ అయ్యింది. అక్రమ నిర్మాణాల కూల్చివేత ఘటనలకు సంబంధించి హైడ్రా పేరు మార్మోగుతూనే ఉంది. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ సంస్థను ఏర్పాటు చేశారు. 2024, జూలైలో దీన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సంస్థను ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తీసుకొచ్చారు. అయితే తాజాగా హైడ్రాపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా అని పేరు పెట్టడానికి గల కారణాలను వెల్లడిం చారు. నియంతగా పేరుగాంచిన హిట్లరే ఇందుకు కారణమన్నారు సీఎం రేవంత్. హైడ్రా అనే పేరు హిట్లర్‌కు చాలా ఇష్టమని, హిట్లర్‌కు చాలా దగ్గరగా ఉన్న హంతక ముఠా పేరు హైడ్రా అని సీఎం రేవంత్ తెలిపారు. అందుచేత అక్రమ కట్టడాలు చేసే వారు




భయపడాలనే ఉద్దేశంతోనే హైడ్రా అని పేరుపెట్టామన్నారు. హైదరాబాద్‌లో చెరువులను ఎవరు ఆక్రమించాలనుకున్నా భయపడాలని ఉద్దేశంతోనే ఈ పేరు పెట్టామన్నారు.



2లో

## కోటిచెరువు భూమిని వెంటనే వెనక్కివ్వు పవన్ కల్యాణ్‌పై కవిత ఫైర్

- కోటి చెరువు శిఖం భూమిని పవన్ కబ్జా చేశారన్న కవిత
- తెలంగాణ ప్రభుత్వానికి భూమిని అప్పగించాలని డిమాండ్



## ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు

### సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే హక్కు రేవంత్ కు లేదన్న హరీశ్

- కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదని వ్యాఖ్య
- ఈ ఏడాది 75 శాతం కృష్ణా నీటిని ఏపీ వాడుకుందని ఆరోపణ

2లో

హైదరాబాద్: పాలమూరు ప్రాజెక్టు సందర్శనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి "మతిలేని మాటలు" అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. నేడు ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన హరీశ్ రావు...

## సింగరేణిలో భారీ కుంభకోణం.. రూ.1,600 కోట్ల బొగ్గు మాయంపై న్యాయ విచారణకు కేటీఆర్ డిమాండ్



2లో

- సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైనట్లు కేటీఆర్ ఆరోపణ

## డీఎస్సీపై 'గొడ్డలి పార్టీ' దుష్ప్రచారాన్ని ఆధారాలతో తిప్పికొట్టాం

### క్యాడర్ కు చంద్రబాబు క్లారిటీ

- పనితీరు ఆధారంగానే పార్టీలో గుర్తింపు ఉంటుందని చంద్రబాబు స్పష్టీకరణ
- తప్పులు చేసేవారిని వదిలించుకుంటాం
- లోకేష్ పట్టు దలతో పనిచేసి మంగళగిరిని టీడీపీకి కంచుకోటగా మార్చారని ప్రశంస

అమరావతి: తెలుగుదేశం పార్టీలో ఇకపై పనితీరే ప్రామాణికమని, తప్పులు చేసే వారిని, తేడాగా వ్యవహరించే వారిని వదిలించుకుంటానని



ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పార్టీ పదవుల నుంచి ఎన్నికల టిక్కెట్ల కేటాయింపు వరకు నిరంతరం సర్వేలు చేయిస్తానని, మిగతా 2 లో



## మన్యం జిల్లా పెదపెంకిలో అభివృద్ధి పనులపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష

### ప్రజలు ప్రమాదకర జ్వరాల బారిన పడుతుండటంతో పవన్ అక్కడి సమస్యలపై దృష్టి

### గ్రామంలో పారిశుద్ధ్యం సరిగా లేకపోవటమే అన్ని సమస్యలకు మూలం

### ఈనెల 24న పెదపెంకి గ్రామానికి వచ్చి మ్యాజిక్ డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తాం

అమరావతి: పార్వతీపురం మన్యం జిల్లా పెదపెంకి గ్రామంలో అభివృద్ధి పనులపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. పెదపెంకి గ్రామంలో వందకు పైగా ఫైలేరియా కేసులు నమోదవటం, మిగతా 2 లో

## 2029 ఎన్నికల్లోనూ మిమ్మల్ని ఓడిస్తాం

### చర్చలో నేను ఓడితే.. అక్కడికక్కడే క్షమాపణ చెబుతాల

- మీ పదేళ్ల పాలన.. మా రెండున్నరేళ్ల పాలనపై సభలో చర్చిద్దామా?
- లేదంటే మీరు ఫామ్‌హౌస్‌కే పరిమితం కండి
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చిన చోటే మీరు ఓట్లు అడగాలి
- ఇందిరమ్మ ఇళ్లు కట్టిన చోటే మేము ఓట్లు అడుగుతాం



మహబూబ్‌నగర్: పాలమూరు బిడ్డనైన నేను రెండు రోజులుగా ఈ గడ్డపై.. విస్తృతంగా తిరిగా. ఇక్కడి తాగు, సాగునీటి అవసరాల కోసం.. పడావుపడిన ప్రాజెక్టులను పరిశీలించా. పరిష్కారాల కోసం యంత్రాంగానికి సూచనలిచ్చా. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మిగతా 2 లో

## భారత్‌పై ఆంక్షలు పెడితే.. అవి మీకే ఎదురుదెబ్బలవుతాయ్



ఢిల్లీ: భారతదేశానికి బయటి నుంచి ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినప్పటికీ.. తన జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగానే వ్యవహరించిందని రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యాఖ్యానించారు. రష్యాతో సంబంధాల విషయంలో కూడా

మిగతా 2 లో



2లో

## జనసేన తరపున రాజ్యసభ బరిలోకి లింగమనేని రమేష్.. నామినేషన్ దాఖలు

- జనసేన తరపున తొలి రాజ్యసభ సభ్యుడిగా పెద్దల సభలోకి అడుగుపెట్టనున్న లింగమనేని
- అసెంబ్లీలో నేడు నామినేషన్ వేసిన లింగమనేని
- లింగమనేని సభ్యత్వాన్ని సమర్థిస్తూ సంతకాలు చేసిన కూటమి

# ప్రపంచ స్థాయి 'బే సిటీ'గా విశాఖ..

## సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సీఎం ఆదేశం
- కైలాసగిరి నుంచి భోగాపురం వరకు తీర ప్రాంత సమగ్రాభివృద్ధి
- గ్రేహౌండ్స్ కు చెందిన 303 ఎకరాల్లో కన్వెన్షన్ సెంటర్ నిర్మించాలన్న సీఎం



విశాఖపట్నం: విశాఖపట్నం నగరాన్ని 'బే సిటీ'గా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణను తక్షణమే చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మిగతా 2 లో

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. ప్రధాని మోదీ కీలక భేటీ

### భారత్‌పై యుద్ధ ప్రభావం తగ్గించే చర్యలపై కసరత్తు

### ఆర్థికవృద్ధిని బలోపేతం చేయడంతో పాటు అంతర్జాతీయంగా వచ్చే ఒడుదొడుకులను తట్టుకునే సామర్థ్యం

### ప్రపంచ ఆర్థిక ఒడిదుడుకుల సమయంలో భారత్ ఆర్థిక వృద్ధిని మరింతగా ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై వివిధ వ్యూహాలను, చర్యలను చర్చించారు

ఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఆర్థిక సలహా మండలితో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం నిర్వహించారు. భారత్‌పై




యుద్ధ ప్రభావం తగ్గించే చర్యలపై కసరత్తు, ప్రపంచవ్యాప్త అస్థిరతల మధ్య భారతదేశ ఆర్థిక వృద్ధిని మరింత పెంపొందించడానికి వివిధ ఆలోచనలు, చర్యలపై చర్చలు జరిపారు. ఆర్థికవృద్ధిని బలోపేతం మిగతా 2 లో

## మిత్రదేశంపైనే గూఢచర్యం.. ఇజ్రాయెల్‌పై అమెరికాకు అనుమానాలు?

ఢిల్లీ: అమెరికా రక్షణ శాఖ నిఘా సంస్థ (డీఐఏ) ఇటీవల అంతర్గతంగా ఒక హెచ్చరిక నోటీసును జారీ చేసింది. ఇజ్రాయెల్ తమ దేశ ఉన్నతాధికారులపై నిఘా వేసిందన్నది దాని సారాంశం. పశ్చిమాసియా వివాదాలపై అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వం తీసుకునే అంతర్గత నిర్ణయాలను దొంగిలించడానికి ఇజ్రాయెల్ ప్రయత్నిస్తోందని పెంటగాన్ అనుమానిస్తోంది. ఎన్‌బీసీ న్యూస్ ఈ షాకింగ్ నిజాలను బయటపెట్టింది. ఈ తాజా నివేదిక నేపథ్యంలో ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లే యూఎస్ అధికారులకు నిబంధనలను కఠినతరం చేశారు. ఉన్నత స్థాయి చర్చల కోసం వెళ్లేవాళ్లు సాధారణ ఫోన్లకు బదులుగా 'బర్నర్ ఫోన్లు', తాత్కాలిక కంప్యూటర్లను మాత్రమే వాడనున్నారు. హోటల్ గదుల్లో ఎలాంటి సున్నితమైన విషయాలను మాట్లాడొద్దని సూచించారు. ఇజ్రాయెల్ నిఘా సంస్థలు సమాచారాన్ని సేకరించడంలో చాలా దూకుడుగా వ్యవహరిస్తాయని ఇప్పటికే పేరుంది. అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఇరాన్ యుద్ధంపై వస్తున్న విభేదాలే ఈ తాజా వివాదానికి కారణం. ఇటీవల ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ తర్వాత ట్రంప్ దౌత్యపరమైన చర్చలు జరుపుతున్నారు. కానీ ఇరాన్‌పై మళ్లీ సైనిక దాడులు చేయాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పట్టుబడుతున్నారు. ఇటీవల వీరిద్దరి మధ్య జరిగిన ఓ ఫోన్ సంభాషణలో ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని, నెతన్యాహును పిచ్చివాడు అని సంబోధించారని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ గూఢచర్య ఆరోపణలను వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం తోసిపుచ్చింది. తమపై వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని వివరించింది. ఇజ్రాయెల్ ఎప్పుడూ అమెరికా ప్రభుత్వ అధికారులపై నిఘా పెట్టదని, తమ శత్రువులపై మాత్రమే నిఘా ఉంచుతుందని పేర్కొంది. అటు వైట్ హౌస్ కూడా ఈ వార్తలను అధికారికంగా ఖండించింది. అయినప్పటికీ ఇరుదేశాల మధ్య అంతర్గతంగా నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ఏపీలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు.. దక్షిణ కోస్తా, రాయలసీమకు అలర్ట్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. రాష్ట్రవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. వాతావరణ శాఖ అధికారుల సమాచారం ప్రకారం... జూన్ 4న కేరళను తాకిన రుతుపవనాలు, అక్కడి నుంచి అత్యంత వేగంగా ముందుకు కదిలి ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోకి అడుగుపెట్టాయి. రాబోయే కొన్ని రోజుల్లో ఇవి దక్షిణ కోస్తా జిల్లాలతో పాటు రాయలసీమ ప్రాంతమంతటా విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు పూర్తిగా అనుకూలంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గత రెండు, మూడు రోజులుగా ఇప్పటికే తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. అయితే రుతుపవనాల రాకతో రాబోయే వారంలో ఏపీవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. గత కొన్ని రోజులుగా జనాలను హడలెత్తించిన భానుడి భగభగలు తగ్గి, ఉష్ణోగ్రతలు ఈ వర్షాలతో అదుపులోకి రానున్నాయి. మరోవైపు రుతుపవనాల ప్రవేశంతో రైతన్నల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడితే, ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సాగు పనులు.. ముఖ్యంగా వరి నారుమళ్లు, నాట్లు వేసే ప్రక్రియ ఎలాంటి ఆటంకం లేకుండా సజావుగా సాగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సింగరేణిలో భారీ కుంభకోణం.. రూ.1,600 కోట్ల బొగ్గు మాయంపై న్యాయ విచారణకు కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో సుమారు రూ. 1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు (కేటీఆర్) సంచలన ఆరోపణలు చేశారు. ఈ భారీ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి కేటీఆర్ ఒక లేఖ రాశారు. సింగరేణిలోని పలు స్టాక్‌యార్డులలో బొగ్గు నిల్వల నిర్వహణలో తీవ్ర అవకతవకలు జరిగాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. రికార్డుల ప్రకారం బొగ్గుపై సెస్, ఆదాయపు పన్ను చెల్లించినప్పటికీ, క్షేత్రస్థాయి తనిఖీల్లో నిల్వల మధ్య భారీ వ్యత్యాసం కనిపించిందని వివరించారు. ఈ వ్యవహారం వెనుక బొగ్గును అక్రమంగా తరలించి బహిరంగ మార్కెట్‌లో విక్రయించిన భారీ కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఈ కుంభకోణం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ హస్తం ఉందని, లేదా బాధ్యులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఈ విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేంద్రంలోని బీజేపీ మంత్రులకు మధ్య లోపాయికారీ సంబంధాలు ఉన్నాయేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అందుకే కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ స్కామ్‌ను బయటపెట్టకుండా ఉండేందుకే తమ పార్టీ నేతలను అరెస్టు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## లండన్‌లో భారత ప్రధాన న్యాయమూర్తి సభలో 'కాక్రోచ్' వ్యాఖ్యల కలకలం!

ఢిల్లీ: లండన్‌లోని బిర్క్‌బెక్ కాలేజీలో జూన్ 4న జరిగిన ఓ అంతర్జాతీయ సదస్సులో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ప్రసంగానికి కొందరు ప్రేక్షకులు అంతరాయం కలిగించడం తీవ్ర కలకలం రేపింది. 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ – అంతర్జాతీయ చట్టాలు' అనే అంశంపై సీజేఐ తన ఉపన్యాసం ముగించిన తర్వాత 'క్వశ్చన్ అండ్ ఆన్సర్' సెషన్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సదస్సులో పాల్గొన్న కొందరు ప్రేక్షకులు.. భారత్‌లో భిన్నాభిప్రాయాలను, నిరసనలను అణచివేస్తున్నారంటూ సీజేఐని ప్రశ్నించే ప్రయత్నం చేశారు. అలాగే ఇటీవల ఆయన చేసిన 'కాక్రోచ్' (బొద్దింకలు) వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ నిలదీశారు. అయితే ఆ ప్రశ్నలు సదస్సు ప్రధానాంశానికి సంబంధించినవి కావని పేర్కొంటూ నిర్వాహకులు మధ్యలోనే జోక్యం చేసుకుని వారి మైకులను కట్ చేశారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై లండన్‌లోని భారత హైకమిషన్ తీవ్రంగా స్పందించింది. సీజేఐ హాజరైన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో కొందరు ప్రదర్శించిన 'అభ్యంతరకరమైన ప్రవర్తన'ను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటన విడుదల చేసింది. ప్రజాస్వామ్యంలో ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే వాటిని నమ్రతతో, గౌరవప్రదమైన రీతిలో వ్యక్తపరచాలే తప్ప.. ఇలాంటి అంతరాయాలు కలిగించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని భారత్ స్పష్టం చేసింది. ఈ వివాదానికి ముందు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తన ప్రసంగంలో.. సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తున్నప్పటికీ అది ఎప్పుడూ రాజ్యాంగ విలువలకు, ప్రజాస్వామ్యానికి, మనుషుల గౌరవానికి లోబడి జవాబుదారీగా ఉండాలని నొక్కిచెప్పారు. సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తున్నప్పటికీ మనం తీసుకునే నిర్ణయాలు సాంకేతికత, స్వేచ్ఛ, న్యాయం మధ్య సంబంధాన్ని శాసిస్తాయని పేర్కొన్నారు.

## గూగుల్‌తో ఎలాన్ మస్క్ భారీ డీల్.. ఏకంగా 30 బిలియన్ డాలర్ల ఒప్పందం!

ఢిల్లీ: ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్, ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్ఎక్స్ మధ్య ఒక భారీ ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోవడానికి క్లౌడ్ కంప్యూటింగ్ సేవల కోసం స్పేస్ఎక్స్‌కు నెలకు 920 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 7,600 కోట్లు) చెల్లించేందుకు గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ అంగీకరించింది. ఈ ఒప్పందం 2026 అక్టోబర్ నుంచి 2029 జూన్ వరకు కొనసాగనుండగా, దీని మొత్తం విలువ దాదాపు 30 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఈ ఒప్పందం ప్రకారం గూగుల్ తమ ఏఐ సేవలకు అవసరమైన కంప్యూటింగ్ సామర్థ్యం కోసం స్పేస్ఎక్స్ నుంచి 110,000 ఎన్విడియా (గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు (జీపీయూ)) యాక్సెస్ చేస్తుంది. వీటితో పాటు సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్లు (సీపీయూ), మెమరీ, ఇతర కీలక భాగాలను కూడా వినియోగించుకుంటుంది. ఎన్విడియా ఎ200 చిప్ సామర్థ్యం ఆధారంగా చూస్తే, ఈ ఒప్పందం ద్వారా అందే కంప్యూటింగ్ పవర్ 100 మెగావాట్లకు పైగా ఉంటుందని, ఇది ఒక సంవత్సరంలో 75,000 ఇళ్లకు విద్యుత్తును అందించగల శక్తితో సమానమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. తమ ఏఐ సేవలను, ముఖ్యంగా 'జెమిని ఎంటర్‌ప్రైజ్' ప్లాట్‌ఫామ్‌కు అనూహ్యంగా పెరిగిన డిమాండ్‌ను తట్టుకోవడానికి ఈ ఒప్పందం చేసుకున్నట్లు గూగుల్ క్లౌడ్ ప్రతినిధి తెలిపారు. ఇది ఒక స్వల్పకాలిక, సమయానుకూల ఒప్పందమని, పెరిగిన కస్టమర్ డిమాండ్‌కు అనుగుణంగా తాత్కాలిక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఇది దోహదపడుతుందని వివరించారు. ఒప్పందంలో భాగంగా 2026 సెప్టెంబర్ 30 నాటికి స్పేస్ఎక్స్ ఈ చిప్‌లను అందించడంలో విఫలమైతే, ఒప్పందాన్ని రద్దు చేసుకునే హక్కు గూగుల్‌కు ఉంటుంది. ఇదివరకే స్పేస్ఎక్స్, ఆంత్రోపిక్ పీబీసీ అనే మరో సంస్థతోనూ ఇలాంటి ఒప్పందమే కుదుర్చుకుంది. ఎలాన్ మస్క్‌కు చెందిన మరో సంస్థ ఎక్స్ఏఐ కూడా సొంతంగా డేటా సెంటర్లను నిర్మిస్తోంది. కాగా, స్పేస్ఎక్స్‌లో గూగుల్‌కు సుమారు 5% వాటా ఉండటం గమనార్హం. ఈ తాజా డీల్, ఏఐ రంగంలో కంప్యూటింగ్ పవర్‌కు ఎంతటి ప్రాధాన్యం ఉందో స్పష్టం చేస్తోంది.

## జనసేన తరపున రాజ్యసభ బరిలోకి లింగమనేని రమేష్.. నామినేషన్ దాఖలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిగా లింగమనేని రమేష్ అసెంబ్లీలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. జనసేన పార్టీ తరఫున రాజ్యసభ రేసులోకి ఒక అభ్యర్థి అధికారికంగా ఎంట్రీ ఇవ్వడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ నామినేషన్ ప్రక్రియ అధికార ఎన్డీఏ కూటమిలోని మూడు భాగస్వామ్య పార్టీల మధ్య ఉన్న బలమైన ఐక్యతను స్పష్టం చేసింది. లింగమనేని రమేష్ నామినేషన్‌ను సమర్థిస్తూ ఆయనకు జనసేన ఎమ్మెల్యేలు, మిత్రపక్ష టీడీపీ ఎమ్మెల్యేలు, ఒక బీజేపీ ఎమ్మెల్యే సంతకాలు చేశారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో కూటమికి చెందిన ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా పెద్ద సంఖ్యలో అసెంబ్లీకి తరలివచ్చారు. వీరిలో నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, బొలిశెట్టి శ్రీనివాస్ నాయక్, వంశీకృష్ణ శ్రీనివాస్, పులపర్తి రామాంజనేయులు, దేవ వరప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, నక్కా ఆనంద్ బాబు, బీజేపీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు వంటి నేతలు ఉన్నారు. మరోవైపు, మిగిలిన మూడు రాజ్యసభ స్థానాలకు టీడీపీ అభ్యర్థులు నామినేషన్ వేయనున్నారు. టీడీపీ అభ్యర్థుల పేర్లు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.

## 2029 ఎన్నికల్లోనూ మిమ్మల్ని ఓడిస్తాం

మొదటి పేజి తరువాయి

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో తీవ్రంగా నష్టాలు, కష్టాలు ఎదుర్కొంటున్న నా సోదర సోదరీమణుల ఆవేదనను తెలుసుకున్నా. మీ అందరికీ గుర్తుండే ఉండొచ్చు. 2009లో ఒక నాయకుడు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని.. కరీంనగర్‌లో ఓడిపోతానని.. అక్కడి నుంచి ఇక్కడకు వచ్చారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి.. పాలమూరు జిల్లా వలసలు, రైతుల ఆత్మహత్యలు, కాలిపోతున్న మోటార్లు, పేలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లను ప్రస్తావించి పాలమూరు ఎంపీగా గెలిపించాలని కోరారు. వలసల కష్టాలు, ఆత్మహత్యల నష్టాలు మనకు తెలుసు. వాటిని పార్లమెంటులో చెబుతారనే నమ్మకంతో.. కరీంనగర్ నుంచి రాజకీయంగా వలస వచ్చిన కేసీఆర్‌ను మనం గుండెల్లో పెట్టుకొని అందరం కష్టపడి గెలిపించుకున్నాం. గెలిచిన కేసీఆర్ ఐదేళ్లు ఎంపీగా ఉన్నా.. కనీసం ఐదుసార్లు కూడా మన జిల్లాకు రాలేదు. అయినా మనమేమీ బాధపడలేదు. దేవుడు కరుణించాడు. సోనియమ్మ ఆశీర్వదించారు. మన్మోహన్‌సింగ్ చట్టం తెచ్చారు. జూన్ 2, 2014న తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు.

కేసీఆర్ రాసిపెట్టుకోండి.. మీ పార్టీని మళ్లీ మొలకెత్తనీయం

"కేసీఆర్ రాసి పెట్టుకోండి.. ఏ ఊర్లో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారో.. ఆ ఇళ్లు కట్టిన చోటే మీరు ఓట్లు అడగాలి. ఇందిరమ్మ ఇళ్లు కట్టిన చోటే మేము ఓట్లు అడుగుతాం. ఇళ్లు, రిజర్వాయర్లు ఇస్తామని చెప్పి మోసం చేసి.. ఇప్పుడు ఇక్కడి అభివృద్ధిని అడ్డుకుంటారా? అభివృద్ధిని అడ్డుకుంటే.. పాలమూరు జిల్లాలో మీ పార్టీని మళ్లీ మొలకెత్తనీయం. మీ జెండా ఎగరనీయం. భవిష్యత్‌లో మీ పార్టీ గుర్తు మీద ఒక్క ఎమ్మెల్యేను కూడా గెలవనీయం. 2029 ఎన్నికల్లోనూ ఓడిస్తాం. కాంగ్రెస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకొస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'మీ పదేళ్ల పాలనలో.. మా రెండున్నరేళ్ల పాలనలో ఏం చేశామో.. అసెంబ్లీలో చర్చిద్దామా? కేసీఆర్.. మీరు అసెంబ్లీకి రండి. చర్చలో నేను ఓడితే.. అక్కడికక్కడే క్షమాపణ చెబుతా. లేకపోతే మీరు ఫామ్‌హౌస్‌కే పరిమితం కండి' అని సీఎం రేవంత్.. భారాస అధినేతకు సవాల్ విసిరారు. "రేవంత్‌రెడ్డి ఏం చేశారని కొందరు అవాకులు చవాకులు పేలుతున్నారు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు.. ఒక్క రేషన్ కార్డు ఇచ్చారా? ఒక్క ఇల్లు కట్టిచ్చారా? ఉచిత కరెంటు ఇచ్చారా? ఉచిత బస్సు సౌకర్యం కల్పించారా? మా ప్రభుత్వం వచ్చాక.. 15 లక్షల రేషన్‌కార్డులు ఇచ్చాం. 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. రూ.10వేల కోట్లు మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ఇచ్చాం. 1,000 బస్సులకు మహిళలను యజమానులను చేశాం. 67,616 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేశాం. రూ.20,616 కోట్ల రుణమాఫీ, రూ.27వేల కోట్ల రైతుభరోసా అందించాం.

ఆయన.. తర్వాత కొడుకు.. ఆ తర్వాత మనవడు రాజ్యం ఏలుతారట!

ఇక ఏ తెలంగాణ బిడ్డ మరణించొద్దు.. ఏ తల్లీ కడుపుకోత అనుభవించొద్దు అని.. ఆ తల్లుల దుఃఖాన్ని ఆపాలని ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ చచ్చిపోయినా.. రాజకీయ స్వార్థాన్ని వదిలేసి సోనియా ధనిక రాష్ట్రంగా తెలంగాణను అప్పగించారు. కానీ కేసీఆర్ మోసాన్ని గుర్తించలేని తెలంగాణ ప్రజలు.. రెండుసార్లు ఆయన్ను ముఖ్యమంత్రిని చేశారు. పదేళ్లలో పాలమూరు జిల్లాలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు. ఉదండాపూర్ మునిగితే రూ.800 కోట్లు ఇవ్వలేదు. మన కష్టాలు తీర్చలేదు. మన కన్నీళ్లు తుడవలేదు. మనకు సాగునీరు రాలేదు. తాగునీరు దక్కలేదు. కేసీఆర్‌ను ఈ వేదికపై నుంచి అడుగుతున్నా.. ఆనాడు ప్రారంభించిన జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిల సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల్లో ఏ ఒక్క ప్రాజెక్టు అయినా.. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పూర్తిచేయలేదు? ఆయన.. తర్వాత ఆయన కొడుకు.. ఆ తర్వాత ఆయన మనవడు రాజ్యం ఏలుతారట! మనమేమో చేపలు పట్టుకుంటూ.. చెప్పులు కుట్టుకుంటూ బతకాలట!

## డీఎస్సీపై 'గొడ్డలి పార్టీ' దుష్ప్రచారాన్ని ఆధారాలతో తిప్పికొట్టాం

మొదటి పేజి తరువాయి

ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన తేల్చి చెప్పారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొని, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇకపై పార్టీకి ఓటమి లేదు, రాదు. ఆ స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ప్రజలతో మంచిగా ఉంటున్నాం, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నాం, సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తున్నాం. అన్నింటికీ మించి ఆత్మవిమర్శ చేసుకుంటున్నాం. అందుకే ఓటమి మన దరికి చేరదు. రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వారిని, తేడాగా ఉన్నవారిని వదిలించుకోవడానికి వెనుకాడను" అని స్పష్టం చేశారు. గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచిస్తూ, మంగళగిరి నియోజకవర్గాన్ని ఉదాహరణగా చూపారు. "మంగళగిరిలో పార్టీ గెలిచి చాలా కాలమైంది. 2019లో లోకేష్ ఓడినా పట్టు వదలకుండా పనిచేసి, 2024లో అద్భుత విజయం సాధించారు. ఇప్పుడు ఆ నియోజకవర్గాన్ని టీడీపీకి కంచుకోటగా మార్చారు. అందరూ లోకేష్‌లా పనిచేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. మంచి సంకల్పంతో పనిచేస్తే దానికి తగ్గ వాతావరణం దానంతట అదే ఏర్పడుతుందని, 'ది సీక్రెట్' పుస్తకాన్ని ప్రతి కార్యకర్తా చదవాలని సూచించారు.

### 'గొడ్డలి పార్టీ' చేతులెత్తేసింది

గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "మద్యపానం నిషేధం, సీపీఎస్ రద్దు, జాబ్ క్యాలెండర్ వంటి హామీలిచ్చి 'గొడ్డలి పార్టీ' చేతులెత్తేసింది. వారు చెప్పినవి చేయకపోగా, మేం నిర్వహిస్తున్న డీఎస్సీ-2025పై బురదజల్లారు. వివేకా హత్య విషయంలో ఎలా దుష్ప్రచారం చేసి లబ్ధి పొందారో, డీఎస్సీ విషయంలోనూ అదే ప్రయత్నం చేశారు. కానీ మేం ఆధారాలతో సహా కౌంటర్ ఇవ్వడంతో వారు డిఫెన్స్‌లో పడ్డారు. ఫేక్ రాజకీయాలు చేయడమే గొడ్డలి పార్టీ సిద్ధాంతం" అని ఆయన విమర్శించారు. తాము అధికారంలో ఉన్నందున సహనంతో ఉంటామని, అయితే ప్రతిపక్షం ఆగడాలు శ్రుతి మించితే సహించేది లేదని హెచ్చరించారు. కూటమి ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. "కూటమిగా వెళ్లాం కాబట్టే 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిచాం. ఓట్లు చీలకూడదనే బీజేపీతో పొత్తులో ఉన్నా టీడీపీతో కలుస్తానని పవన్ కల్యాణ్ చెప్పారు. ఈ స్ఫూర్తిని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కొనసాగించాలి" అని సూచించారు. "యుద్ధాన్ని గెలిపించే బాధ్యత నాది, నాతో పాటు అలుపెరగకుండా యుద్ధం చేసే బాధ్యత మీది. రాష్ట్రంలోని ప్రతి బూత్‌లో గతానికి మించి ఓట్లు రావాలి" అని శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గడప గడపకు వెళ్లి వివరించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ప్రజలకు గుర్తు చేయాలని ఆదేశించారు.

## మన్యం జిల్లా పెదపెంకిలో అభివృద్ధి పనులపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష

మొదటి పేజి తరువాయి

తరచూ ప్రజలు ప్రమాదకర జ్వరాల భారిన పడుతుండటంతో పవన్ అక్కడి సమస్యలపై దృష్టి పెట్టారు. గ్రామంలో పారిశుద్ధ్యం సరిగా లేకపోవటమే అన్ని సమస్యలకు మూలమని అధికారులు గుర్తించారు. గ్రామంలో మురుగునీరు వెళ్లే మార్గాలు సరిగా లేకపోవటంతోపాటు, కొన్నిచోట్ల కాలువలు అక్రమణలకు గురయ్యాయి. అక్కడి ప్రజలతో మాట్లాడి అక్రమణలు తొలగించి గ్రామంలో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నట్లు అధికారులు పవన్‌కు వివరించారు. గ్రామస్థుల నుంచి మొదట్లో ప్రతిఘటన ఎదురైనా... వారిని ఎలాగోలా ఒప్పించి అక్రమణలు తొలగించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సామాజిక సమస్యలు ఉన్నప్పటికీ.. వాటిని అధిగమించి పనులు ముందుకు తీసుకెళ్లిన జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఈనెల 24న పెదపెంకి గ్రామానికి వచ్చి మ్యాజిక్ డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తానని తెలిపారు.

## భారత్‌పై ఆంక్షలు పెడితే.. అవి మీకే ఎదురుదెబ్బలవుతాయ్

మొదటి పేజి తరువాయి

రష్యాతో సంబంధాల విషయంలో కూడా ముున్ముందు అలాగే వ్యవహరిస్తుందన్నారు. ఆంక్షల రూపంలో భారత్‌ను ఇబ్బందిపెడితే.. అవి తిప్పికొడతాయంటూ పశ్చిమదేశాలకు చురకలు అంటించారు. "భారత్ సార్వభౌమాధికార దేశం. ప్రధాని మోదీ నాయకత్వంలోని భారత్‌కు ఆంక్షల పేరిట ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే... అవి వారికే ఎదురుదెబ్బలవుతాయి. అక్కడి ప్రజలకు అనుకూలమైన ఉత్పత్తులను ఎంచుకోవడానికి ఆ దేశానికి స్వేచ్ఛ ఉంది. ఎవరు ఎలాంటి వ్యాఖ్యలు చేసినా.. భారత్ తన వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటోంది'' అని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరుగుతోన్న ఆర్థిక సదస్సులో పుతిన్ మాట్లాడారు. ఎస్‌యు 57, ఎస్-500 వంటి రష్యా రక్షణ ఉత్పత్తులను భారత్ ఒకవేళ కొనుగోలు చేస్తే.. అమెరికా నుంచి ఆంక్షలు ఎదురుకావొచ్చేమోనని అడిగిన ప్రశ్నకు పుతిన్ బదులిచ్చారు. జాతీయ ప్రయోజనాలకు అనుగుణమైన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని భారత్ అవలంబిస్తోందని పేర్కొన్నారు.

### భారత్‌కు సు-57 స్టెల్త్ ఫైటర్ జెట్లు..సంసిద్ధత వ్యక్తంచేసిన పుతిన్

ఇదిలాఉంటే.. భారత్-అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌కు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. ఆ క్రమంలోనే భారత్‌లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పర్యటించారు. భారత్ తమకు కీలక భాగస్వామి అని పేర్కొన్నారు. అనంతరం అమెరికా వెళ్లిన ఆయన మన దేశాన్ని ఇబ్బందిపెట్టేలా వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురుపై ఇచ్చిన మినహాయింపులను వీలైనంత త్వరగా తొలగించాలని భావిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం వేళ.. ఆ చమురు భారత్‌కు కీలకమన్న సంగతి తెలిసిందే.

## ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ చేపట్టబోయే పాదయాత్ర భయంతోనే సీఎం రేవంత్ రెడ్డికి నిద్ర కరువైందని, సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని స్పష్టం చేశారు. "అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు తీవ్ర ద్రోహం చేస్తున్నారు. అందుకే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ 75 శాతం కృష్ణా నీటిని వాడుకుంటే, తెలంగాణ కేవలం 25 శాతానికే పరిమితమైంది" అని హరీశ్ రావు ఆరోపించారు. ఈ వైఫల్యానికి గానూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు పరిధిలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. పాలమూరు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని, రాబోయే రోజుల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని మళ్లీ ఓడించి, పాలమూరు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## ప్రపంచ స్థాయి 'బే సిటీ'గా విశాఖ.. సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

విశాఖపట్నం: విశాఖపట్నం నగరాన్ని 'బే సిటీ'గా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణను తక్షణమే చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ (వీఈఆర్)పై తొమ్మిది జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. విశాఖలోని కైలాసగిరి నుంచి భోగాపురం వరకు ఈ బే-సిటీ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని సూచించారు. వీఈఆర్ పనుల పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఒక ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్రేహౌండ్స్ పరిధిలోని 303 ఎకరాల స్థలంలో అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించాలని ఆదేశించారు. అలాగే, కైలాసగిరి ప్రాంతాన్ని అటు ఆధ్యాత్మికంగా, ఇటు పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయాలని దిశానిర్దేశం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా బీచ్ వాటర్ స్పోర్ట్స్, వినోదాత్మక ప్రాజెక్టుల ఏర్పాటుకు అవసరమైన పెట్టుబడులను ఆహ్వానించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విశాఖలోని జంతు ప్రదర్శనశాలను ఆధునీకరించి, పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా తీర్చిదిద్దాలని సూచించారు. నగరంలోని ఎర్రమట్టి దిబ్బలు, బౌద్ధ క్షేత్రాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని వెల్లడించారు. రాజమహేంద్రవరంలోని అఖండ గోదావరి ప్రాజెక్టుతో పాటు పోలవరం, పాపికొండలు వంటి ప్రాంతాలు పర్యాటక రంగానికి అదనపు ఆకర్షణగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా భారీ ఎత్తున పర్యాటక ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతాలను ఆనుకుని నిర్మించే టౌన్‌షిప్‌ల అభివృద్ధిపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నీతి ఆయోగ్ సమర్పించిన వీఈఆర్ ప్రాజెక్టు నివేదికపై ప్రజల్లో విస్తృత చర్చ జరగాలని, ముఖ్యంగా విద్యార్థులు, మేధావుల నుంచి విలువైన అభిప్రాయాలు, ఆలోచనలను స్వీకరించాలని సీఎం కోరారు. ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కిమిడి అచ్చెన్నాయుడు, డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, విశాఖ జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి వరకు గల తొమ్మిది జిల్లాల కలెక్టర్లతో పాటు వీఈఆర్ కన్వీనర్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, విశాఖ జిల్లా కలెక్టర్ హరీష్ అభిషిక్త్ కిషోర్ తదితరులు హాజరయ్యారు.

## కోటిచెరువు భూమిని వెంటనే వెనక్కివ్వు పవన్ కల్యాణ్‌పై కవిత ఫైర్

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో భూకబ్జాల వ్యవహారం ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వర్సెస్ కవితగా మారి సరికొత్త వివాదానికి తెరలేపింది. హైదరాబాద్‌లోని 'కోటిచెరువు' శిఖం భూమిని పవన్ కల్యాణ్ కబ్జా చేశారంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్‌లోని పార్టీ ఆఫీస్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ.. పవన్ గనుక ఆ భూమిని ఆక్రమించలేదని చెబితే, వెంటనే ఆ స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించి, అక్కడి నిర్మాణాలను, మట్టిని తొలగించాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల శాఖ రికార్డుల ప్రకారం ఆ 10 ఎకరాల భూమి పూర్తిగా 'శిఖం' (ప్రభుత్వ) భూమి అని కవిత స్పష్టం చేశారు. కానీ రిజిస్ట్రేషన్ సమయంలో కేవలం 3 ఎకరాలను మాత్రమే శిఖం భూమిగా చూపి, మిగిలిన 7 ఎకరాలను 'మాగాణి' (ప్రైవేట్) భూమిగా మార్చేశారని.. ఇది స్పష్టమైన నిబంధనల ఉల్లంఘనే అని ఆమె ఎండగట్టారు. ఇటీవల పవన్ చేసిన "తెలంగాణ మీ అబ్బ సొత్తా.. మీ జాగీరా?" అనే వ్యాఖ్యలపై కవిత అత్యంత ఘాటుగా స్పందించారు. "అవును, ఇది కచ్చితంగా మా జాగీరే! 1,200 మంది అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ ఇది. ఇది తెలంగాణ ప్రజల సొత్తు, ఎవరి ముత్తాతలదో కాదు" అని కవిత ప్రతిస్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజధానిని కూడా నిర్మించలేకపోయిన పవన్.. ఇప్పుడు తెలంగాణలో కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీకి సరైన స్థానిక నాయకులు లేకపోవడం వల్లే పవన్‌ను వాడుకుంటున్నారని విమర్శించారు. ప్రజా గాయకుడు గద్దర్‌కు తాను కారు కొనిచ్చి సాయం చేశానన్న పవన్ వ్యాఖ్యలను కూడా కవిత తప్పుబట్టారు. నైజాం ఏరియా నుంచి తన సినిమాల ద్వారా కోట్లాది రూపాయల రెవెన్యూ సంపాదిస్తున్న పవన్.. ఇక్కడి జానపద కళాకారులను గానీ, చిన్న నిర్మాణాత్మక శక్తులను గానీ ఎప్పుడైనా ఆదుకున్నారా? అని ప్రశ్నించారు. పైగా జానపద కళాకారుల ట్యూన్లను వాడుకుంటూ వారికి కనీస గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆమె ఒక ఆసక్తికరమైన పోలికను తెరపైకి తెచ్చారు. "అప్పట్లో కూటీర్ (కేసీఆర్, టి. హరీశ్ రావు, రామారావు (కల్వకుంట్ల తారకరామారావు) పాలన అనుకుంటే.. ఇప్పుడు కూడా నడుస్తోంది ఖు= (కొండారెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి) పాలనే" అంటూ వ్యగ్యంగా కామెంట్ చేశారు. గతంలో దోపిడీకి కిటికీలు తెరిస్తే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా తలుపులే బార్లా తెరిచిందని ఆరోపించారు. ప్రభుత్వ భూములను ఇలాగే అమ్మేసుకుంటూ పోతే రాబోయే తరాలకు ఏమీ మిగలదని, ఈ ల్యాండ్ స్కామ్‌లన్నింటినీ తాము త్వరలోనే బయటపెడతామని కవిత హెచ్చరించారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. ప్రధాని మోదీ కీలక భేటీ

ఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఆర్థిక సలహా మండలితో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం నిర్వహించారు. భారత్‌పై యుద్ధ ప్రభావం తగ్గించే చర్యలపై కసరత్తు, ప్రపంచవ్యాప్త అస్థిరతల మధ్య భారతదేశ ఆర్థిక వృద్ధిని మరింత పెంపొందించడానికి వివిధ ఆలోచనలు, చర్యలపై చర్చలు జరిపారు. ఆర్థికవృద్ధిని బలోపేతం చేయడంతో పాటు అంతర్జాతీయంగా వచ్చే ఒడుదొడుకులను తట్టుకునే సామర్థ్యం పెంపుదల, వాణిజ్యానికి మరింత అనుకూల వాతావరణాన్ని కల్పించేలా సంస్కరణలను వేగవంతం చేయడం వంటి అంశాలపై చర్చించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రపంచ ఆర్థిక ఒడిదుడుకుల సమయంలో భారత్ ఆర్థిక వృద్ధిని మరింతగా ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై వివిధ వ్యూహాలను, చర్యలను చర్చించారని వారు పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ ప్రమాదకర స్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. హర్మూజ్ జలసంధిలో అమెరికా దళాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ డ్రోన్ల దాడికి దిగింది. అయితే వాటిని తిప్పి కొట్టడంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. అంతటితో ఆగకుండా ఇరాన్‌కు చెందిన తీర ప్రాంత రాడార్ కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఇప్పటికే సున్నితంగా మారిన గల్ఫ్ ప్రాంతంలో తాజా పరిణామాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. హర్మూజ్ జలసంధి వద్ద ప్రారంభమైన ఈ తాజా ప్రతిష్ఠంభన ఎటు దారి తీస్తుందనేది ఇప్పుడు ప్రపంచ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ప్రపంచ చమురు ధరలు, అంతర్జాతీయ వాణిజ్యం, పశ్చిమాసియా భద్రతా పరిస్థితులపై కూడా ఈ ప్రభావం పడే అవకాశం ఉంది.

## పంచె కట్టుకున్నోళ్లంతా రాజశేఖరరెడ్డి కాదు..

హైదరాబాద్: 'పాలమూరు' ప్రాజెక్టును కొలిక్కి తీసుకురావడానికి నేను ప్రయత్నిస్తుంటే రాజకీయ కార్యాచరణ తీసుకుంటాం అని వారు (బీఆర్ఎస్) బయలుదేరారు. ఒకాయన పంచె కట్టుకొని రాజశేఖరరెడ్డి అనుకుంటడు. పంచె కట్టుకున్నోళ్లంతా రాజ శేఖరరెడ్డి అయితే బానే ఉండే. ఇంటి పేరు మార్చుకున్నడు ఇంకొకాయన. ప్రజలు చీదరించుకుంటారనే సోయి కూడా లేకుండా మా గురించి మాట్లాడి జిల్లాకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు' అని రేవంత్ విమర్శించారు. 'పక్క రాష్ట్రం (ఏపీ)తో చర్చలు జరుగుతున్నాయి. తొందర్లోనే వాటిని (జల వివాదాలను) పరిష్కరించుకుంటాం. మీకు తొందర్లోనే మంచి వార్త వినపించబోతున్నా. ముందు మాకు పాలమూరు--రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులకు నూటికి నూరు శాతం నికర జలాలను ఇస్తే సముద్రంలో పోయే నీళ్ల గురించి ఏపీతో మాట్లాడతాం. కృష్ణా జలాల పంపిణీ అంశం బచావత్ ట్రిబ్యునల్‌లో పెండింగ్‌లో ఉంది. తెలంగాణకు 299 టీఎంసీల కృష్ణా జలాలు చాలు.. మీరు (ఏపీ) 512 టీఎంసీలు తీసుకెళ్లండని కేసీఆర్ సంతకాలు చేసి కృష్ణా పరీవాహక ప్రాంతానికి శాశ్వతంగా మరణశాసనం రాసిండు. ఆ మరణశాసనాన్ని తిరగరాయడం చెప్పలేనంత సంక్లిష్టంగా ఉంది. అందుకే పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు 90 టీఎంసీలు, డిండి ప్రాజెక్టుకు 20 టీఎంసీల నికర జలాల కేటాయింపులకు అంగీకరిస్తూ ఏపీ నిరభ్యంతర పత్రం(ఎన్‌వోసీ) ఇస్తేనే ఏపీ ప్రాజెక్టులపై చర్చిస్తాం. లేకపోతే చర్చించే సమస్యే లేదు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'గోదావరిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నికర జలాల్లో ఒక చుక్కకే రాజీపడం. వ్యూహాత్మక ఎత్తుగడలతో ప్రతి చుక్క నీటి హక్కునూ కాపాడే బాధ్యత నేను, మంత్రి ఉత్తమ్ తీసుకుంటాం. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్‌వోసీ ఇస్తేనే పోలవరం--బనకచర్ల/నల్లమల్లసాగర్ ప్రాజెక్టుపై మాట్లాడటానికి ఉంటుందని కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శితో ఏపీకి చెప్పించాం. పాలమూరుకు 90 టీఎంసీల కేటాయింపులను సైతం తీసుకొస్తాం. డిసెంబర్‌లోగా చర్చల ద్వారా జిల్లాకు సంబంధించి కృష్ణా జలాల విషయంలో మెజారిటీ సమస్యలు పరిష్కరిస్తాం. ప్రాజెక్టులు కట్టుకొని మనం 968 టీఎంసీలను వాడుకున్న తర్వాతే సముద్రంలో పోయే నీళ్ల లెక్క తేలుతుంది. 968 టీఎంసీలను మనం భద్రం చేసుకొని మిగిలిన దాని (వరద జలాలు) గురించి మళ్లీ చర్చ చేస్తాం. గోదావరిలో ఏపీకి ఉన్న 516 టీఎంసీలను వాళ్లు ఎక్కడ వాడుకుంటారో వారిష్టం. అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

'కేసీఆర్ పదేళ్ల పాలనలో పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుపై రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసిండు. అందులో అధిక భాగం పంపులు, లిఫ్టులకే ఇచ్చి రూ. వేల కోట్ల కమీషన్లు కొల్లగొట్టి ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వకుండా ఎక్కడికక్కడ వదిలేసిపోయిండు. వాళ్లలాగా కమీషన్లు, కాంట్రాక్టుల కోసం పనిచేసే వాడిని కాదు. 20 ఏళ్లలో జెడ్పీటీసీ సభ్యుడి నుంచి సీఎం వరకు జిల్లాలో రూ. వేల కోట్ల పనులు జరిగినా ఒక్క రోజైనా నాపై చిన్న ఆరోపణ అయినా వచ్చిందా?' అని రేవంత్ ప్రశ్నించారు.

# ఇంద్రజాలికుడు ప్రతాప్ ను ఆదుకోండి



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రముఖ ఇంద్రజాలికుడు ప్రతాప్ రెడ్డి ని ఆర్థికంగా ఆదుకోవాలని మొగిలి ఎంటర్టైన్మెంట్స్ అధినేత గుణకర్ కళాకారులను అభ్యర్థించారు. ప్రమాదానికి గురై గత పది నెలలుగా ప్రతాపరెడ్డి అనారోగ్యంతో బాధలు పడుతున్నారు. ఇంద్రజాలకునిగా ఏడు వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చినప్పటికీ ఆర్థికంగా వెనకేసున్నది ఏమీలేదు. కుటుంబ పోషణ,వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో ప్రస్తుతం ఆయన కొట్టుమిట్టాడుతున్నారు. దయనీయమైన స్థితిలో వున్న ప్రతాప్ ను తోటి కళాకారునిగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి కళాకారునిపై వుందని,ఉడుతా భక్తిగా చేతనైన సహాయమందించి కళాకారుడిని రక్షించుకోవాలని గుణకర్ అన్నారు.వామపక్ష భావాలు గల ప్రతాప్ కమ్యునిస్టు పార్టీల సభల్లో కూడా ప్రజలను చైతన్య పరచడానికి అనేక ప్రదర్శనలిచ్చారు.పాఠశాల,కళాశాలలతో పాటు పలు సాంస్కృతిక వేదికలపై తన మేజిక్ విద్యతో జన జాగృతం చేశారు .మరొక విశేషమేమంటే నర్సారావుపేట వీధుల్లో ట్రాఫిక్ రద్దీ వున్న సమయంలో కళ్లకు గంతలు కట్టుకొని స్కూటర్ పై గంటపాటు ఎలాంటి తొట్రుపాటు లేకుండా చేసిన ప్రదర్శన పట్టణ ప్రజల మన్నన పొందింది. ఆయన ప్రదర్శనలలో ఇది హైలైట్ గా పేర్కొనవచ్చు. తన తల్లిదండ్రుల పేరిట వున్న ఆనాధాశ్రమానికి వెళ్లి వస్తుండగా తన టూ వీలర్ ప్రమాదానికి గురికాగా గాయకలపాలై పక్షవాతం బారీన పడ్డారు. రక్తప్రసరణ మందగించి నరాలు పీక్కుపోతున్న పరిస్థితుల్లో ఆయన మంచానికే పరిమితమయ్యారు.ఇప్పుడు వాకర్ సహాయంతో కొద్దికొద్దిగా నడుస్తున్నారు.నాలుగేళ్ల కిందట భార్య కేన్సర్ వ్యాధితో మరణించగా ప్రస్తుతం ఏకైక కుమారుడు,కోడలు,మనుమరాలు ఆయన ఆలనాపాలనా చూసుకుంటూ పరిచర్యలు చేస్తున్నారు.ప్రముఖులతో పరిచయాలు





ప్రతాపరెడ్డిపై దివంగత సినీ నటుడు,రెడ్ స్టార్ మాసాల రంగారావు ప్రభావం బాగా పడింది.దీంతో యువతరం కదిలింది సినిమా విడుదల అనంతరం రెడ్ స్టార్ పేరిట సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేశారు. సినీ నటులు,రాజకీయ ప్రముఖులతో పరిచయాలు పెంచుకున్నారు.ఆయన ప్రదర్శనలు యూట్యూబ్ లో కూడా దర్శనమిస్తుంటాయి. వివాహాలు వంటి శుభకార్యాలలో నిత్యం తన ప్రదర్శనలతో బిజీ గా వుండే ప్రతాప్ ఎందరినో తన శిష్యులను మెజీషియన్ లుగా తీర్చిదిద్దారు. తన వేలాది ప్రదర్శనలతో ఎందరికో స్ఫూర్తిగా నిలిచి మరెందరినో శిష్యులుగా మలచి దశాబ్దాలుగా ప్రజలను అలరించి చైతన్యపరిచిన ప్రతాపరెడ్డి ని ఆదరించి ఆదుకోవలసిన అవసరముందని ,కళా రంగంలో సుదీర్ఘ నేపధ్యమున్న ఆయన ప్రస్తుతం నడవలేని స్థితిలో ప్రదర్శనలకు దూరమయ్యారు. ఆర్థిక సహాయం చేయాలనుకునేవారు పొన్నుపాటి లక్ష్మి 8187048437 నంబరుకు ఫోన్ పే చేసి కళాకారుని పట్ల మానవతను చూపాలని గుణకర్ కోరారు.

# నేడు స్వర మాధురి “సినీ సంగీత రాత్రి “



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: స్వరధుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 80 వ జయంతిని పురస్కరించుకొని స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 7 న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో సినీ సంగీత రాత్రి జరుగుతుందని సంస్థ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు,ఆదెపల్లి పున్నయ్య తెలిపారు. ఈ ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు గాయనీ గాయకులచే మధుర గీతాల ప్రదర్శన వుంటుందని, సంగీత ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడి గాయపడిన వ్యక్తికి గ్రామస్తుల ఆర్థిక సాయం



ఖమ్మం, కొణిజర్ల (తీగలబంజర) ::: ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి క్రింద పడి తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కాషా అనే యువకుడికి గ్రామస్తులు అండగా నిలిచారు. ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం తీగలబంజర గ్రామానికి చెందిన వారంతా కలిసి మానవత్వంతో రూ. 20,000 లు (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదేవిధంగా, కాషా తండ్రి జామ్లా కూడా ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుసుకున్న గ్రామస్తులు, వారి కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని వారికి అదనంగా మరో రూ. 10,000 లు (పది వేల రూపాయలు) ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీల బియ్యం బస్తాను అందజేసి తమ పెద్ద మనసును చాటుకున్నారు.ఈ మానవతా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నునావత్ శ్రీను, ఉప సర్పంచ్ లెనిన్ బాబు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పొట్ల శ్రీనివాసరావు, దండా ప్రదీప్, అబ్బల్, దారావత్ మస్తాన్, నునావత్ సైదా, శ్రీను, బానోతు నాగ, గుంతేటి అశోక్, నునావత్ రవి తదితరులు పాల్గొని బాధితులకు ఈ సహాయాన్ని అంద జేశారు.

## ఖమ్మం నగరాన్ని కాలుష్య రహిత నగరంగా అభివృద్ధి కి అడుగులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దాలని, భవిష్యత్తులో భావితరాల కి కాలుష్య రహిత దేశంగా ఎదిగేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జిల్లా పర్యావరణ పరిరక్షణ కంట్రోల్ బోర్డ్ అధికారి కోరారు. శనివారం ఖమ్మం పట్టణం కవితా మెమోరియల్ డిగ్రీ, పీజీ కళాశాలలో కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం లో భాగంగా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపట్టి జిల్లాలో మొక్కలు నాటామని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎన్సిసి ఎన్ఎస్ఎస్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణారావు, ఎన్సిసి అధికారి నేల రాజశేఖర్, ఎన్ ఎస్ ఎస్ పీవో వంశీ ప్రియ, అధ్యాపకులు గీత,, ఆర్ ఉపేందర్ వెంకటేష్ కమల్, జే ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రం పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి

**ఎం.ఎస్.పి.చట్టం చేసి అమలు చేయాలి.నిజామాబాద్ రూరల్ సిరికొండ**



నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 06:నిజామాబాద్ జిల్లా సిరికొండ తహసీల్దార్ కార్యాలయం ముందు ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని,ఎం.ఎస్.పి. చట్టం చేసి అమలు చేయాలని మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ డిమాండ్లి చేశారు. అఖిల భారత ఐక్యరైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ మహాసభ పిలుపు మేరకు సిరికొండ లో శనివారం నాడు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ మాట్లాడుతు: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతులపై కక్షగట్టి కార్పొరేట్లకు అనుకూలంగా చర్యలు తీసుకుంటున్నది. క్రమక్రమేనా వ్యవసాయ రంగాన్ని మొత్తం కార్పొరేట్ల చేతిలో పెట్టడానికి కుట్రపడుతున్నదని ఆయన ఆరోపించారు. అందులో భాగంగానే ఎరువుల ధరలను ఒక్కో బస్తా పై 300 నుంచి 500 వరకు పెంచి రైతుల వెన్ను విరిచింది. ఎరువుల ధరలను పెంచడమే కాకుండా ఎరువులు రైతులకు అందకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు పూనుకుంటుంది. వ్యవసాయ ఉత్పత్తులైన వరి ధాన్యం మాకు మొక్కజొన్న తదితర పంటలకు అరకొర మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకున్నది. కనీస మద్దతు ధరల చట్టబద్ధత కల్పించడానికి ఎం ఎస్ పి చట్టాన్ని చేయమని రైతులు డిమాండ్ చేస్తుంటే అనేక ఆందోళనలు చేసిన చెవిటివాడు ముందు శంఖం ఊదినట్లే ఉన్నది. ప్రధాని మోడీ రైతుల పై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే భారీగా పెంచిన ఎరువుల ధరలను తగ్గుంచాలని, ఎం.ఎస్.పి చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల్లో అనేక వాగ్దానాలు ఇచ్చి అమలుకు పునుకోవడం లేదు అన్నారు. రైతుకు ఇచ్చే ఇందిరా ఆత్మీయ రైతు భరోసా ను సకాలంలో అందివ్వాల్ని, ఎరువులు, విత్తనాలను సమయనుకూలంగా అందించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ మండల నాయకులు ఇ రమేష్, బి కిశోర్, అఖిల భారత ఐక్యరైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా కార్యదర్శి ఆర్ దామోదర్, జిల్లా నాయకులు బి సర్పంచ్, మండల నాయకులు వి భూమాగౌడ్, జి కిరణ్, ఎన్ రాములు, ఎస్ గంగాధర్, పి ఎల్లయ్య, జే రాజు, ఎం పండరి, ఎన్ చిన్నరాజన్న, ఇ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్‌లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బండి రమేష్ పాదయాత్ర



కూకట్‌పల్లి, జూన్ 06(నేటిశుభోదయ)కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్‌లో కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ విస్తృత పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు బండి రమేష్‌కు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పాదయాత్రలో భాగంగా ఆయన ప్రతి గల్లీ, ప్రతి వీధిని సందర్శించి స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. కాలనీవాసులు, మహిళలు, అసోసియేషన్ ప్రతినిధులు, పెద్దలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల నుంచి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించిన బండి రమేష్ మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధి పేరుతో భారీగా ఖర్చు చేశామని చెప్పుకున్నప్పటికీ కాలనీల్లో ఇంకా అనేక సమస్యలు కొనసాగుతుండటం ఆందోళనకరమని అన్నారు.ప్రధానంగా డ్రైనేజీ సమస్యలు, దెబ్బతిన్న రోడ్లు, మౌలిక సదుపాయాల కొరతపై స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అపోలో ఫార్మసీ ఎదురుగా ఉన్న రోడ్డును 60 అడుగులకు విస్తరించడం, మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై కూడా ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.ఈ అంశాలపై స్పందించిన బండి రమేష్, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులతో చర్చించి అందరికీ అనుకూలంగా ఉండే విధంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీలోని డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణకు చర్యలు చేపడతామని, రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.అపోలో ఫార్మసీ ఎదురుగా ఉన్న రోడ్డును ప్రభుత్వం ఇప్పటికే 40 అడుగుల రహదారిగా మంజూరు చేసిందని, ఇందుకోసం సుమారు రూ.1 కోటి నిధులు కూడా కేటాయించినట్లు వెల్లడించారు. ప్రజల సూచనలను దృష్టిలో ఉంచుకుని తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతానని తెలిపారు. చిన్న సమస్యలను వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు."నేను మళ్లీ పాదయాత్రకు వచ్చే సమయానికి బాలాజీ నగర్‌లో ఒక్క సమస్య కూడా మిగలకుండా చూడాలి" అని అధికారులకు, ప్రజలకు సూచించారు.ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, పెద్దలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ బండి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# అవయవదానం.. మరో జీవితానికి ఆశాకిరణం

**– దాత కుటుంబాలకు అపోలో ఘన సన్మానం**



హైదరాబాద్, జూన్ 6, 2026: అవయవదానం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని, సమాజంలో అవయవదానంపై మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని నిపుణులు పేర్కొన్నారు. ప్రపంచ అవయవ మార్పిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని అపోలో ఆస్పత్రులు శనివారం బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో "ఏ కీ డట్ ఓపెన్స్ న్యూ హోప్ -- సెలబ్రేటింగ్ ది గిఫ్ట్ ఆఫ్ లైఫ్" కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ముఖ్య అతిథిగా, నిమ్స్ నెఫ్రాలజీ విభాగాధిపతి డా. శ్రీభూషణ్ రాజు గౌరవ అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ వైద్య విద్యా సంచాలకుడు డా. ఏ. నరేంద్ర కుమార్, ఎన్‌హెచ్ఎస్ ఇండియా అండ్ ట్రాన్స్‌ప్లాంట్ అసోసియేట్ మెడికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జేమ్స్ న్యూబెర్గర్ ప్రసంగించారు.అవయవదానం ద్వారా ఇతరులకు జీవనదాతలుగా నిలిచిన దాత కుటుంబాలను ఈ సందర్భంగా సన్మానించారు. అవయవ మార్పిడి పొందిన పలువురు తమ అనుభవాలను పంచుకొని కొత్త జీవితాన్ని పొందిన ఆనందాన్ని వివరించారు.అపోలో ఆస్పత్రుల తెలుగు రాష్ట్రాల సీఈఓ తేజస్వి రావు వీరపల్లి మాట్లాడుతూ, అవయవదానం అనేది ఒక వ్యక్తి అందించగలిగే అత్యంత గొప్ప బహుమతి అని అన్నారు. అవయవాల అవసరానికి, లభ్యతకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ప్రజల్లో మరింత చైతన్యం అవసరమని పేర్కొన్నారు.లివర్ ట్రాన్స్‌ప్లాంట్ విభాగాధిపతి డా. శరత్ పుట్ట మాట్లాడుతూ, 1984లో ట్రాన్స్‌ప్లాంట్ సేవలను ప్రారంభించినప్పటి నుంచి అపోలో దేశవ్యాప్తంగా 27,500కు పైగా ఘన అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించిందని తెలిపారు. వీటిలో 21,500కు పైగా కిడ్నీ, 5,000 లివర్, 400 హార్ట్-లంగ్ ట్రాన్స్‌ప్లాంట్లు ఉన్నాయని చెప్పారు.అపోలో ఆస్పత్రుల తెలుగు రాష్ట్రాల సీఈఓ తేజస్వి రావు వీరపల్లి మాట్లాడుతూ, జీవన్‌దాన్ పథకం, పోలీసుల గ్రీన్ ఛానల్ వంటి ప్రభుత్వ వ్యవస్థలు అవయవదాన ఉద్యమానికి ఎంతో బలాన్నిస్తున్నాయని తెలిపారు. ఈ చర్యల వల్ల మరిన్ని కుటుంబాలు అవయవదానానికి ముందుకు వస్తున్నాయని, అనేక మంది రోగులకు సకాలంలో అవయవాలు అందుతున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో లివర్ ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్స నిపుణులు డా. రామచంద్రబాబు, డా. రవిచంద్, హార్ట్-లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా. గోపాలకృష్ణ గోఖలే, హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా. ఏ. నాగేశ్, లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ వైద్యులు డా. చైతన్య భట్టు, డా. చేతన్ రావు వడ్డేపల్లి, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ నిపుణులు డా. సోమశేఖర్, డా. శ్రీధర్, డా. సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే యూరాలజిస్ట్ డా. సుబ్రహ్మణ్యం కొండుకుదురు, హేమటో-ఆంకాలజిస్టులు డా. పవన్ కుమార్ బోయెల్ల, డా. పద్మజ లోకిరెడ్డి, నేత్ర వైద్య నిపుణుడు డా. రాజేష్ ఫోగ్లా, మైక్రో హ్యాండ్ సర్జన్ డా. జి.ఎస్. భండారి తదితరులు హాజరయ్యారు.

# ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది

**రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి**



మంథని, జూన్ 06, నేటిశుభోదయ :తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి మాట్లాడుతూ... ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులను ఏకం చేస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఉద్యమకారుల కమిటీ ఏర్పాటు చేసిన తర్వాత కొన్ని రాజకీయ కుట్రలు మొదలయ్యాయని ఆరోపించారు. తెలంగాణ ప్రకటన అనంతరం జేఏసీలో పనిచేసిన కొంతమంది నాయకులు గత ప్రభుత్వ కాలంలో పదవులు, లబ్ధులు పొందుతూ ఉద్యమకారుల సమస్యలను విస్మరించారని విమర్శించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యమకారుల హక్కుల కోసం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించని వారు ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చి కమిటీలపై పెత్తనం చేయాలని చూస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మాత్రం 2018 నుంచి రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ ఉద్యమకారుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారుల అంశాలు చేర్చేందుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. అలాగే ఉద్యమకారులను గుర్తించేందుకు కేకే కమిటీ ఏర్పాటు చేయాలంటూ పలు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చిందన్నారు. జేఏసీపై తమకు గౌరవం ఉందని, కానీ ఉద్యమకారుల కమిటీలో కొందరు ఆధిపత్యం చెలాయించే ప్రయత్నాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, కమిటీ సభ్యులు నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**చెక్కులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి**



వికారాబాద్ జూన్ 6నేటి శుభోదయ:వికారాబాద్ మండలానికి చెందిన పేద, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా సంస్థ సభ్యుడు ఎర్రవల్లి జాఫర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాపల శ్రీనివాస్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు మల్లేశం కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న సాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయని తెలిపారు. తమకు అందిన సహాయానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు భద్రత కల్పించాలి..!ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌలి అర్జున) నేటిశుభోదయ(జూన్ 6); మహిళలను గౌరవిస్తూ వారికి భద్రత కల్పించాలని వరంగల్ (హనుమకొండ)ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ అన్నారు.శనివారం నాడు అక్కంపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ ఏం సాంబయ్య అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన -- 99 రోజుల కార్యక్రమంలో డీసీపీ ఈస్ట్ జోన్, అంకిత్ కుమార్ శంఖాగ్, పరకాల-ఏసీపీ సతీష్ బాబు, ఆత్మకూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఆర్. సంతోష్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో, డీసీపీ మాట్లాడుతూ మహిళల భద్రత, "అర్రైవ్ అలైవ్" రోడ్డు భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ, రోడ్డు ప్రమాదాలపై అవగాహన, సామాజిక భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత వంటి అంశాలపై గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి ఆత్మకూర్ ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి; ఆత్మకూర్ ఎంఆర్ఓ ఎండీ, షాహీద్; అక్కంపేట సర్పంచ్ సాంబయ్య ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు ; అసిస్టెంట్ ఇంజనీర్ (విద్యుత్); ఇతర అధికారులు, పోలీసు వారు, మహిళలు హాజరయ్యారు. "బాసర్" కి "బాసర"లో "ఐఐటీ "సీటు!! అక్కంపేటకు చెందిన ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థి బాసరి మహేష్, 600 మార్కులకు 569 మార్కులు సాధించి రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఐఐటీ బాసర )లో ప్రవేశం పొందారు. మహేష్‌ను, అతని అత్యుత్తమ విద్యా ప్రతిభకు గాను డీసీపీ అంకిత్ కుమార్ అభినందించి, సత్కరించారు.

# ఎనిమిది న జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు

ఖమ్మం, నేటి శుభోదయ ::: జూన్ 8న సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు సోమవారం నిర్వహించు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొనవలసి వున్నందున జూన్ 8న నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## త్వరలో ముదిగొండ ప్రజలకు నూతన డిజిటల్ లైబ్రరి సేవలు

**– టీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రాయల నాగేశ్వరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా**



ఖమ్మం, నేటి శుభోదయ ::: త్వరలో ముదిగొండ ప్రజలకు ఒక శుభవార్త చెప్పారు . ప్రజలు పాఠకులు తమ పరిజ్ఞానాన్ని పెంపొందించు చేసుకునేందుకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు సహకారంతో నూతన లైబ్రరీ ఏర్పాటు కోసం చర్యలు వేగవంత మయ్యాయి ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా చొరవతో నూతన డిజిటల్ గ్రంథాలయ భవన సముదాయం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ ఖమ్మం జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా వినతిపత్రం అందజేశారు. శిథిలావస్థలో ఉన్న లైబ్రరీ భవన సముదాయానికి శ్రీకారం చుట్టనున్నారు. పెరిగిన జనాభా కనుగుణంగా విశాలమైన స్థలంలో డిజిటల్ మోడల్ లైబ్రరీని ముదిగొండ ప్రజలకు లైబ్రరీ సేవలను అందించేందుకు ఎండి ఖాదర్ బాబా శ్రీకారం చుట్టారు. అక్కడి ప్రజలు, దాతలు టీఎస్ డబ్ల్యు సి చైర్మన్ రాయల నాగేశ్వరావు గారి నిధుల ద్వారా రూ 40 లక్షల భవన నిర్మాణ సహకారంతో త్వరలో నూతన మోడల్ మండల కేంద్రంలో నూతన డిజిటల్ మోడల్ లైబ్రరీ భవనం అందుబాటులోకి రానుందడంతో ముదిగొండ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బాలలలో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

– బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే బాల పంచాయతీ ప్రధాన ఉద్దేశం

– శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ (సిఐడి) ఉమెన్ సేఫ్టీ వింగ్ హైదరాబాద్



ఖమ్మం, నేటి శుభోదయ ::: నేటి బాలలే రేపటి నాయకులని, మంచి లక్ష్యాలు ఏర్పర్చుకొని కృషి చేస్తే ఎ రంగంలో అయిన విజయాలు సాధించవచ్చని ఉమెన్ సేఫ్టీవింగ్ సిఐడి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ఖమ్మం రూరల్ మండలం లోని గొళ్ళపాడు, పోలేపల్లి నందుగల సి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ నందు పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల పంచాయతీ కార్యక్రమానికి బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారత రాణి తో కలిసి ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. బాలల ఆలోచనలు, అభిప్రాయాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని, చిన్న వయసు నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. బాల పంచాయతీల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సమస్యలను విశ్లేషించే సామర్థ్యం, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక స్పృహను అలవర్చుకోవాలని సూచించారు. గ్రామాలు, పాఠశాలలు, సమాజ అభివృద్ధిలో తమవంతు బాధ్యతను గుర్తించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బాలల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత,క్రమశిక్షణ అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించగలరని అన్నారు. బాల పంచాయతీలు విద్యార్థుల్లో సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు సూచించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా ఎంతో ముఖ్యమని విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టిసారించాలని సూచించారు.అనంతరం ఎస్సై రాజా రామ్ మాట్లాడుతూ పిల్లల ఆలోచనల్లోనే సమాజ భవిష్యత్తు దాగి ఉందన్నారు . బాలల అభిప్రాయాలకు విలువనిస్తూ వారికి నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కల్పించడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని. పాఠశాల స్థాయి నుంచే ప్రజాస్వామ్య విలువలను అలవర్చుకోవాలని విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలదుష్ప్రభావాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల పంచాయతీ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, సామాజిక స్పృహను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి బాధ్యతాయుత పౌరుడిగా ఎదిగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. వివిధ పాఠశాలల విద్యార్థులు బాలలహక్కులు, విద్య ప్రాధాన్యత,బాల్యవివాహాల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధిలో యువత పాత్రవంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు . విద్యార్థులు తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి సూచనలు అందించారు.ఈ కార్యక్రమం నందు భరోసా ఎస్సై షాహినా స్థానిక సర్పంచులు శ్రావణి మహేష్, ఏఐడీఎస్జీవో కోఆర్డినేటర్ కే శ్రీనివాస్, వి రాజేష్, ఫౌండేషన్ కోఆర్డినేటర్ కే సుజాత, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విహార యాత్రలో విషాదం- సీలేరు నదిలో పడి వ్యక్తి మృతి



చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు మండలంలోని కల్లేరు గ్రామ శివారులోనే సీలేరు నదిలో శనివారం స్నానానికి దిగి ఒక వ్యక్తి మృతి చెందాడు. చింతూరు ఎస్సై సంతోష్ కుమార్ కథనం ప్రకారం ఏలూరు జిల్లా నిడమర్రు మండలం లో అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేస్తున్న



సబ్బవరపు విజయానందరావు(37), అతని తండ్రి కలిసి కుటుంబంతో స్నేహితులతో విహారయాత్రకు వచ్చి సీలేరు నదిలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తు చనిపోయాడని తెలిపారు. మృతదేహానికి చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సందర్శకులు ఎవరైనా విహారయాత్రకు వచ్చినప్పుడు తెలియని ప్రదేశాల్లో నదిలో దిగి స్నానం చేయడం గాని, దిగటం చేయ వద్దని నదిలో మునిగి పోయి చనిపోయే అవకాశం ఉందని తెలియజేశారు.

## అగ్నివీర్ కు ఎంపికైన హరిదాసుపల్లి యువకుడు

– గ్రామ పంచాయతీ పెద్దల సమక్షంలో ఘన సన్మానం

– అభినందించిన గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్

– యువతకు ఆదర్శంగా నిలిచిన యువకుడు అనిల్ కుమార్




వికారాబాద్ జూన్ 06నేటి శుభోదయ:వికారాబాద్ జిల్లా దారూర్ మండల పరిధిలోని హరిదాసు పల్లి గ్రామానికి చెందిన రుక్కుంపల్లి రాములు లలిత దంపతుల కుమారుడు అనిల్ కుమార్ అగ్నివీర్ సైనిక్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో వారి కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేవు.అయితే ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చిగుర్లపల్లి శ్రీకాంత్ గౌడ్,గ్రామ పంచాయతీ కమిటీ సభ్యులు యువకుడిని ఘనంగా శాలువా,పూలమాలలతో ముంచెత్తి ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... యువకుడు అనిల్ కుమార్ అగ్నివీర్ కు ఎంపిక కావడం అనేది వారి తల్లిదండ్రుల పెంపకం,ప్రోత్సాహానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని,యువత చెడు మార్గంలో పయనించకుండా మంచి మార్గంలో ప్రాంచాలని ఈ సందర్భంగా సూచించారు.అగ్నివీర్ సాధించిన అనిల్ కుమార్ ను మిగతా యువత ఆదర్శంగా తీసుకొని వారి లక్ష్యాలకు అనుగుణంగా కష్టపడి మంచి స్థాయిలో స్థిరపడి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు



తీసుకురావాలని ఆకాంక్షించారు. వారి భవిష్యత్తును బాగు చేసుకోవాలని సదుద్దేశం కలిగిన యువతకు ఎల్లప్పుడూ తమ వంతు సహకారం ఉంటుందని భరోసానిచ్చారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ... పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, యువత సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లావణ్య,పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య ,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## “ద ప్రేమ్ స్ట్రెంత్ ఫిట్నెస్ జిమ్”ని ప్రారంభించిన సర్పంచ్ బండారి లింగం ముదిరాజ్



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 06:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో... “(ద ప్రేమ్ స్ట్రెంత్ ఫిట్నెస్ జిమ్)” ప్రారంభించిన గ్రామ సర్పంచ్, మహేశ్వరం మండల్ సర్పంచ్ సంఘం ప్రధాన కార్యదర్శి బండారి లింగం ముదిరాజ్, ఆధ్వర్యంలో ఘనంగా జిమ్ సెంటర్ ని ఓపెనింగ్ చేయడం జరిగింది ఎన్నో రోజుల నుండి గ్రామస్తులు నందు పల్లి పడమటి తండా ఏనుగు చెరువు తండా తీగల కుంట తండా ఎన్టీఆర్ తండా వాసులు జిమ్ కొరకు శంషాబాద్ పట్టణ కేంద్రానికి వెళ్లేవారు ఇప్పుడు గ్రామంలో జిమ్ సెంటర్ ఏర్పాటుచేసిన సందర్భంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. జిమ్ సెంటర్ ఓనర్స్... రైమత్ ఖాన్, నేదునూరి బాల్ రెడ్డి, ఆయాజ్ ఖాన్, నేదునూరి సుభాష్ రెడ్డి, ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు... ఉప సర్పంచ్ మంచే చంద్రకళ, పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, వార్డు సభ్యులు షాహబుద్దీన్ ఖాన్, నయీమ్ ఖాన్,మరియు ఇబ్రహీం ఖాన్, బిస్మిల్లా ఖాన్, గ్రామ పెద్దలు యువకులు, పెద్ద ఎత్తున సెంటర్ ఓపెనింగ్ కి రావడం జరిగిందని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుందని... జిమ్ సెంటర్ యజమాన్యం తెలియజేశారు

# వికారాబాద్‌కు ఆదర్శంగా నిలిచిన 22వ వార్డు

కొత్తగా నాలుగు బోర్లు ఏర్పాటు

పాత బోర్లు రిపేర్

నీటి సరఫరా సమస్య తొలగింపు

వార్డులో అండర్ డ్రైనేజ్ సమస్య తొలగింపు

వార్డులో నిరంతర కరెంట్ సరఫరా ఏర్పాటు

సమస్యల తొలగింపు కోసం వాట్సప్ గ్రూప్ ఏర్పాటు

వార్డులో వాలంటీర్ వార్డు ఇంచార్జి ఏర్పాటు



వికారాబాద్ జూన్ 6నేటి శుభోదయ:వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు అందుబాటులో ఉండే సేవల విషయంలో ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. ప్రజల అవసరాలను గుర్తిస్తూ ఎప్పటికప్పుడు స్పందిస్తూ వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కౌన్సిలర్ లంక లక్ష్మీకాంత్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. ఒకప్పుడు తాగునీరు, మురుగునీటి పారుదల, విద్యుత్ సరఫరా వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రాంతాలు నేడు సమస్యల రహిత ప్రాంతాలుగా మారడం విశేషం.వార్డులో తాగునీటి కొరతను పూర్తిగా నివారించేందుకు పాత బోర్లను మరమ్మతులు చేయించడమే కాకుండా కొత్తగా నాలుగు బోర్లను ఏర్పాటు చేయించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకున్నారు. అవసరమైన ప్రాంతాల్లో నీటి పంపులను ఏర్పాటు చేయడంతో పాటు వాటి నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నీటి నిల్వ కోసం అవసరమైన చోట్ల నీటి ట్యాంకులను అమర్చించడం జరిగింది. అదేవిధంగా నీటి సరఫరా అంతరాయం లేకుండా ఉండేందుకు అవసరమైన ప్రారంభ పరికరాలను కూడా ఏర్పాటు చేశారు.మురుగునీటి పారుదల సమస్య గతంలో వార్డు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టేది. అయితే ప్రతి వీధిలో మురుగునీటి కాలువల పనులను పూర్తి చేయించడం ద్వారా ఆ సమస్యను దాదాపు పూర్తిగా తొలగించారు. గల్లీ గల్లీకి చేరే విధంగా పారుదల సౌకర్యాలను కల్పించడం వల్ల వర్షాకాలంలో నీరు నిలిచిపోయే పరిస్థితులు తగ్గిపోయాయి. పరిశుభ్రమైన వాతావరణం నెలకొనడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ సరఫరా విషయంలో కూడా ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. తాగునీరు, మురుగునీటి పారుదల, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాల సమస్యలను అధిగమించిన వార్డుగా 22వ వార్డు నిలవడం అభివృద్ధికి నిదర్శనంగా మారింది.ప్రజలతో నిరంతర సంబంధం కొనసాగించేందుకు వార్డుకు ప్రత్యేక సమాచార వ్యవస్థను ఏర్పాటు చేశారు. వార్డులోని ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే విధంగా ప్రత్యేక సమాచార బృందాన్ని ఏర్పాటు చేసి, ఏ సమస్య వచ్చినా వెంటనే తెలుసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తున్నారు. దీంతో చిన్న సమస్య పెద్దదిగా మారకముందే పరిష్కారం అవుతోంది. ప్రజల అభిప్రాయాలు, సూచనలు కూడా నేరుగా అందుబాటులోకి వస్తుండటంతో ప్రజాపాలన మరింత పారదర్శకంగా మారింది.వార్డులో ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ప్రతి ప్రాంతానికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. వార్డు అధికారితో పాటు సేవా సిబ్బందిని నియమించి ప్రతి వీధిలో పరిస్థితులను పరిశీలించే విధానం అమలు చేస్తున్నారు. దీంతో సమస్యలను గుర్తించడంలో వేగం పెరిగి ప్రజలకు తక్షణ సేవలు అందుతున్నాయి. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా చేరేలా తీసుకుంటున్న చర్యలు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి.సామాజిక బాధ్యతను కూడా ముందుంచుకొని ప్రజల ఆనందాల్లో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో వివాహం చేసుకునే ప్రతి జంటకు యాభై వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి అందించే కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో విశేష ఆదరణ వ్యక్తమవుతోంది. యువతకు ప్రోత్సాహం అందించడమే కాకుండా కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరటనిచ్చే ప్రయత్నంగా దీనిని భావిస్తున్నారు.వార్డులోని ప్రతి కుటుంబం సమస్యలను తెలుసుకోవడం, ప్రజల అవసరాలను అర్థం చేసుకోవడం, వాటికి వెంటనే స్పందించడం అనే లక్ష్యంతో నిరంతరం ప్రజల్లోనే ఉంటూ సేవలు అందిస్తున్నారు. రోడ్లు, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, మురుగునీటి పారుదల వంటి అంశాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతోంది. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.అభివృద్ధి అంటే కేవలం నిర్మాణ పనులు మాత్రమే కాకుండా ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించడం కూడా అనే భావనతో ముందుకు సాగుతున్న 22వ వార్డు నేడు వికారాబాద్ పట్టణానికి ఆదర్శ వార్డుగా నిలిచింది. ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల కృషి, అధికారుల సమన్వయంతో ఈ వార్డు మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిబద్ధత, ప్రతి ఇంటికి చేరువైన సేవల కారణంగా 22వ వార్డు ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమాలు ఇతర వార్డులకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నాయి.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామ సభలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:మహిళల భద్రత, భరోసా సెంటర్, షీ-టీమ్స్ పనితీరు, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లాలో మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, పోక్సో, అత్యాచార కేసుల్లో భరోసా కేంద్రం పనితీరు, మహిళల రక్షణ కోసం షీ-టీమ్స్ అందిస్తున్న సేవలు, సైబర్ నేరాల నివారణ చర్యలు, అత్యవసర సేవల వినియోగం తదితర అంశాలపై ప్రజలకు వివరించారు.సబ్‌డివిజన్‌ల వారీగా ఏర్పాటు చేసిన షీ-టీమ్ బృందాలు పాఠశాలలు, కళాశాలలు, బస్ స్టాండ్లు మరియు ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తూ ఆకతాయిలకు చెక్ పెడుతున్నాయి. అదే విధంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, పోక్సో చట్టం, అత్యాచార నిరోధక చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన పోక్సో, అత్యాచార కేసుల్లో బాధిత మహిళలకు అవసరమైన అన్ని రకాల మెడికో-లీగల్ సేవలను ఒకే గొడుగు కింద అందిస్తూ, బాధిత మహిళల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు భరోసా కేంద్రం ద్వారా సహాయ సహకారాలు అందించడం జరుగుతోంది అన్నారు. మహిళలు పని ప్రదేశాల్లో గానీ, ఇతర ప్రాంతాల్లో గానీ ఎలాంటి సమస్యలను




ఎదుర్కొన్నా వెంటనే జిల్లా షీ-టీమ్ నంబర్ 8712656772 లేదా ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్-181/ దయల్-100కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, జిల్లా ప్రజల రక్షణలో జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని అన్నారు.సైబర్ నేరాల గురించి వివరిస్తూ, తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు వస్తాయని సైబర్ నేరగాళ్లు వేసే వలలో అమాయక ప్రజలు మోసపోతున్నారని తెలిపారు. మొదట కొంత డబ్బు వచ్చినట్లు చూపించి, అనంతరం భారీ మొత్తాలు పెట్టుబడి పెట్టేలా ప్రలోభపెట్టి మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింకులు లేదా ఏపీకే (ఆప్రాఖ) ఫైళ్లను ఓపెన్ చేసి మోసపోవద్దని సూచించారు.పార్సిల్ లేదా కొరియర్ పేరుతో కూడా మోసాలకు పాల్పడుతున్నారని, అత్యాశకు పోయి సైబర్ నేరాల బారిన పడవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో విద్యావంతులే అధికంగా ఉన్నారని, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని గ్రామ స్థాయిలో ప్రజలకు చైతన్యం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరిస్తూ, నేరాలు జరిగిన తర్వాత వాటిని ఛేదించడానికే కాకుండా, నేరాలను ముందుగానే నివారించడంలో కూడా సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ తెలిపారు.మునిపల్లి మండలంలో నిర్వహించిన గ్రామ సభలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొని మహిళల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించారు. గ్రామస్థులు చట్టాలపై అవగాహన కలిగి, చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్, గ్రామస్థులు, మహిళలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## జహీరాబాద్‌లో హైస్పీడ్ రైల్ స్టేషన్ కొనసాగించాలి

: నెమలికొండ వేణుమాధవ్



నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి ముంబై--హైదరాబాద్ హైస్పీడ్ రైల్ (బుల్లెట్ ట్రైన్) ప్రాజెక్టులో పాత ఖా=లో ప్రతిపాదించిన జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్‌ను యథాతథంగా కొనసాగించాలని సామాజిక కార్యకర్త నెమలికొండ వేణుమాధవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, రఘునందన్ రావు, చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి, ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, మహిపాల్‌రెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్లకు బహిరంగ లేఖ రాశారు.జహీరాబాద్ స్టేషన్ తొలగింపు వల్ల సంగారెడ్డి జిల్లా అభివృద్ధి అవకాశాలు దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జహీరాబాద్‌లో హైస్పీడ్ రైల్ స్టేషన్ ఏర్పాటు ద్వారా పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతులు, విద్యార్థులు, యువతకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. జిల్లాకు వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టులో జహీరాబాద్‌కు తగిన ప్రాధాన్యం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఇప్పటికే జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ కోసం రైతులు సుమారు 13 వేల ఎకరాల భూములను కోల్పోయారని, అదనంగా ఫార్మా సిటీ కోసం మరో 5 వేల ఎకరాల భూసేకరణ ప్రతిపాదనలు ఉన్నాయని వేణుమాధవ్ తెలిపారు. ఇంతటి త్యాగాలు చేసిన ప్రాంతానికి హైస్పీడ్ రైల్ స్టేషన్ కల్పించడం న్యాయసమ్మతమని అన్నారు.జిల్లా ప్రజలు, రైతులు, యువత, ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా ఒక్కటై “జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్ సాధన” కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. “ఇది కేవలం ఒక స్టేషన్ కోసం పోరాటం కాదు.. సంగారెడ్డి జిల్లా భవిష్యత్తు కోసం చేస్తున్న ఉద్యమం” అని వేణుమాధవ్ పేర్కొన్నారు.

## గడ్కోల్ రహదారిపై ప్రమాదకరంగా కల్వర్టుల పూడ్చివేత వాహనదారుల తీవ్ర ఆందోళన



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయం ప్రతినిధి )సిరికొండ, జూన్ 6: సిరికొండ మండలం నుండి గడ్కోల్ వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టులను నల్లమట్టితో పూడ్చివేస్తుండటం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న నీటి ప్రవాహ కాలువలను, కల్వర్టులను ఇలా మట్టితో కప్పివేయడం పట్ల ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.?త్వరలోనే వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఈ కల్వర్టులు పూడిపోతే వర్షపు నీరు సజావుగా సాగక రోడ్డుపైకి చేరే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి, రహదారి పూర్తిగా కొట్టుకుపోవడమే కాకుండా.. భారీగా గుంతలు పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో ప్రయాణించే వాహనదారులకు ఈ పూడ్చివేతలు మరింత ప్రమాదకరంగా మారేలా ఉన్నాయి.రహదారి వ్యవస్థను దెబ్బతీస్తూ, ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ వ్యవహారంపై సంబంధిత శాఖ అధికారులు, స్థానిక యంత్రాంగం వెంటనే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, పూడ్చివేసిన మట్టిని తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఏదుల్ల చెరువు శిఖం భూమి కబ్జాపై తహశీల్దార్‌కు వినతి



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 06:సిరికొండ మండలం రావుట్ల గ్రామ పరిధిలోని ఏదుల్ల చెరువు శిఖం భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నారని సర్పంచ్ రాజ్ కుమార్ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. చెరువు శిఖం భూమిని సర్వే చేసి కబ్జాదారుల నుంచి రక్షించడంతో పాటు కందకాలు తీయించాలని ఆయన కోరారు.

# ఖమ్మం ఉమ్మడి జిల్లాలో రాజ్యమేలుతున్న మాఫియా సామ్రాజ్యం

## నోరు మెదపని ముగ్గురు మంత్రులు
## క్షీణిస్తున్న శాంతి భద్రతల సమస్య

ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం ఉమ్మడి జిల్లాలో మాఫియా రాజ్యం ఏలుతున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ముగ్గురు మంత్రులు ఉన్న ఆ మాఫియాపై చర్యలు శూన్యమే అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. దీనికి తోడు శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు శూన్యం అనే అనుమానం కలగమానదు. అయితే ఇటీవల చింతకాని మండలం లో ఓ సిపిఎం నేత హత్య, బూడిదంపాడు సమీపంలో చెరువు మట్టి విషయంలో ఓ అధికారి తోపాటు ఇరువురు రైతులపై దాడి జరిగిన చర్యలు శూన్యం అని తెలుస్తోంది. వారు స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని వత్తిడి చేసిన వారు ఎవరూ అనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. ఇది ఇలా ఉండగా మరోవైపు ల్యాండ్, సాండ్,

### వైను, మైను,గోల్డ్,మిర్చి,

సుబాబులు,గిరి గిరి ఫైనాన్స్ , ల్యాండ్ మాఫియా , రియల్ ఎస్టేట్ మాఫియా సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ ఆర్థికంగా బలపడాలి అనే ఆలోచన తో ఉన్న కొందరు గ్రూపులుగా ఏర్పడి ప్రజల వద్ద అందిన కాడికి దోచుకోవడం నయా దందగా మారింది.తక్కువ ధరలకు భూమిని కొని వాళ్ళ లో వాళ్ళే కొని ఇతరులు కొన్నట్లుగా రేటు పెరుగుతుంది బూమ్ వచ్చింది అని చెపుతూ లే అవుట్ లేని ప్లాట్లను సైతం అమ్మడం ద్వారా పేద మధ్యతరగతి కుటుంబాల డబ్బులు దోచుకోవడం అలవాటైపోయింది. మధిర లో ఎవరైనా రిజిస్ట్రేషన్ చేస్తే రైల్వే స్టేషన్ అంబారుపేట చెరువుని సైతం చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్న ప్రముఖులు ఉన్నారు అంటే ఎటువైపు దారి తీస్తుందో అర్థం చేసుకోవాలి మరి.

**- ఇసుక మాఫియా**

ఇందిరమ్మ ఇళ్లకు ఇచ్చే ఒక ఇసుక కూపన్ మీద పది ట్రిప్పులు వేయడం సంబంధిత అధికారులకు డబ్బులు ఇస్తూ అక్రమార్జనతో ఎక్కువ డబ్బులు కుమ్ముకోవడం, ఎడ్లబండ్ల వాళ్లను ఇబ్బంది పెడుతూ వ్యాపారాన్ని కొనసాగించడం, వోల్టా చట్టానికి తూట్లు పడేవిధంగా భూ గర్భం లో జల సామర్థ్యం తగ్గే విధంగా ఇసుకను ప్రోక్లైన్ల ద్వారా డోజర్ల ద్వారా అర్ధరాత్రి పూట లోడ్ చేస్తూ ఆంధ్ర ప్రాంతం వారికి అమ్ముకోవడం ప్రతిరోజు చూస్తున్నాం. అయినా తనిఖీలు నిర్వహించిన పాపాన పోలేదు.

**- లిక్కర్ మాఫియా**

ఖమ్మం, వైరా, మధిర,బోనకల్లు, ఎర్రిపాలెం మండలాలలో ప్రభుత్వం వద్ద టెండర్ లో పాల్గొనే సమయంలో సిండికేట్లుగా ఏర్పడి సుమారు మండలానికి 100 బెల్ట్ షాపులు చొప్పున ఖమ్మం తో పాటు వైరా, మరో మూడు మండలాల్లో సుమారుగా 800 బెల్ట్ షాపులు నిర్వహిస్తూ ఎం ఆర్ పి ధరపై 20 రూపాయల నుండి 50 రూపాయల వరకు పెంచుతూ నైట్ కౌంటర్ పేరుతో బార్ షాపులలో ఒక్కొక్క బాటిల్ కి 100 రూపాయలు పైన వసూలు చేస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఖమ్మం నగరంలో పలు చోట్ల మాల్స్ పేరుతో గిఫ్ట్ పేరుతో నిలువు దోపిడి చేస్తున్నారు. ఖమ్మం నగరంలో చేసే మాల్స్ పేరుతో చేసే వ్యాపారులు ఇక్కడి వారు కాకపోవడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చి కోట్లకు కోట్లు సంపాదించిన సందర్భాలు లేకపోలేదు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పలువురు ఖమ్మం ఉమ్మడి జిల్లాలో సిండికేట్ గా వ్యాపారం చేస్తూ కూల్ గా దోపిడీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే వారికి దాసోహం అంటూ వారు ఇచ్చే నెల వారీ మామూళ్ల కోసం పని చేస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఇంతా జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ వారు కనీస తనిఖీలు జరపక కుండా సిండికేటు లో ఒక అధికారి భాగస్వామ్య కావడం కలిసి వచ్చే అంశంగా మారింది.

**మట్టి మాఫియా**

ప్రభుత్వ స్థలాల్లో ఉన్న ఎర్రమట్టిని ప్రోక్లైన్ల రూపంలో రియల్ ఎస్టేట్ వెంచర్లకు గృహ నిర్మాణాలకు, కాంట్రాక్టర్లకు, గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణాలకు, గవర్నమెంట్ కు ఎటువంటి పన్నులు చెల్లించకుండా అడ్డదారిలో అమ్మకాలు జరుపుతున్నారు. ఇటీవల ఖమ్మం కి కూతవేటు దూరంలో అనేక చోట్ల మట్టి మాఫియా చేసిన దాడులు చూస్తే ముచ్చట వేస్తోంది. అందుకు ఓ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రమేయం పై పలు ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులే మట్టి మాఫీయా కి సపోర్ట్ గా ఉండటం వెనుక పలు అనుమానాలకు తావు ఇస్తోంది. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని చెప్పుతున్న అయితే చర్యలు శూన్యం అని తెలుస్తోంది.

**- గోల్డ్ మాఫియా**

బంగారం వెండి ధరలు అత్యధికంగా పెరగడంతో సామాన్యులు వస్తువులు కొనడం కష్టంగా మారింది తరుగు పేరుతో,మేమే తయారు చేస్తున్నాం అని నమ్మిస్తూ 18 లేదా 19 క్యారట్ వస్తువులు తయారీ చేయిస్తూ పేద మధ్యతరగతి వాళ్లకి నష్టం కలిగిస్తున్నారు.ఆర్థికంగా ఉన్నవారు విజయవాడ, హైదరాబాద్ ప్రాంతాలలో పెద్ద పెద్ద షోరూం (కళ్యాణ్,లలిత,ఆంజనేయ జువెలరీస్) లలో ఖరీదు చేసుకుంటా డిస్కౌంట్ పొందుతారు.



**- ఎండు మిర్చి మాఫియా**

సన్న కారు రైతులు కౌలు రైతులు కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి వచ్చిన సందర్భంలో ట్రేడర్లు, కోల్డ్ స్టోరేజ్ వాళ్లు మాఫీగా ఏర్పడి తక్కువ ధర కొనుక్కొని నిల్వలు ఉంచి బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు పొంది రైతులను నష్ట పెడుతున్న పరిస్థితి మధిర ప్రాంతాల్లో ఎక్కువగా కనబడుతోంది . ఒకప్పుడు చిన్న స్థాయిలో ఉన్న వ్యాపారులు కోట్లకు పడగెత్తి రియల్ ఎస్టేట్ మాఫియాని , గ్రామాల్లో,రాజకీయాలను కూడా శాసించే పరిస్థితి వచ్చారు. మార్కెటింగ్ శాఖ వారికి ట్రేడర్ పై సరైన నియంత్రణ లేక రైతులు నష్టపోతున్నారు.

**- సుబాబుల్ మాఫియా**

భద్రాచలం పేపర్ వర్డ్ వారు కొందరికి పర్మిషన్లు ఇవ్వటంతో ఆధిపత్యం చేస్తూ తక్కువ ధరకే రైతులు వద్దనుండి ఖరీదు చేసి లారీల ద్వారా తూకంలో తేడాలతో, లెక్కలు కట్టి రైతులు నష్ట పరచడాన్ని గమనించడం జరుగుతుంది. ఇన్సెంటివులు అదనపు బెనిఫిట్స్ ఒకరిద్దరికే ఇవ్వడం ఎందుకని భావించి ఐటీసీ వారు నేరుగా రైతులకి లేదా మధ్య వర్తులకి అడిగిన వారందరికీ కూడా పర్మిషన్, పర్మిట్ ఆర్డర్ ఇవ్వడంతో ఈ మధ్య కొంత ఉపశమనం కలిగింది.

**- గిరి గిరి ఫైనాన్స్ ప్రైవేట్ చిట్టి లమాఫియా**

చిన్న వ్యాపారులు వారి అవసరాల కోసం 5000/- వేల రూపాయలు తీసుకున్నట్లయితే ముందుగా 10 శాతం రూ 500 లు కట్ చేసుకుని రోజువారీగా మొత్తం రూ 6000 లు వేల రూపాయలను వసూలు చేయడం జరుగుతుంది.అనుమతి లేని చిట్టీలను 1 లక్ష రూపాయల నుండి 50 లక్షల వరకు మధిర నిర్వహించడం జరుగుతుంది. దీనిలో 5 శాతం కమిషన్ ఓపెన్ ఆప్షన్ లో అవసరం ఉన్నవారు ఆక్షన్ లో పాడుకోడానికి సిద్ధంగా ఉంటే ఇతర సభ్యులకు కావాలని పాటను పెంచి డివిడెంట్లు ఎక్కువ వచ్చే విధంగా చేస్తూ మాఫియాను సృష్టిస్తున్నారు.ష ఎవరికైనా కుటుంబ అవసరాలు నిమిత్తం ,ఆరోగ్య నిమిత్తం, వివాహాల నిమిత్తం డబ్బులు అవసరం అయితే ఐదు రూపాయల వడ్డీ చొప్పున భూమిని కానీ బిల్డింగును గాని పొలాలని గాని రుణం తీసుకునే వారి ఖర్చులతోనే అమ్మకం రిజిస్ట్రేషన్ జరిపి గడువు తేదీ సంవత్సరంగా చూపిస్తూ సంవత్సర కాలం పూర్తవంగానే దౌర్జన్యంగా స్వాధీన పరుచుకోవడానికి అలవాటు పడడంతో ఎన్నో కుటుంబాల వారు రోడ్డున పడ్డారు.కొంతమంది వ్యాపారస్తులు అవసరాల కోసం చిన్న చిన్న వారి వద్ద దాచుకున్న డబ్బులు వడ్డీకి తీసుకొని ఎంజాయ్ చేసి తరువాత ఐపీలు పెట్టి పరారీలో తిరుగుతూ ఉన్నారు. దీంతో నిజంగా ప్రాణం మీదికి అవసరం ఉన్నా గానీ పట్టణం లో డబ్బులు పుట్టడం చాలా కష్టం అవుతుంది.ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో నియంత్రణ చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల వారిపై భారం పడకుండా చూడాల్సిన అవసరం ఉంది. వ్యాపారస్తులు కూడా అందిన కాడికి దోచుకోవడం కాకుండా ఎంతో కొంత సేవ భావంతో వ్యాపారం చేయవలసిన ఉంది మరి.

## వెల్జాల్ లో ఘనంగా ఆచారి జన్మదిన వేడుకలు

–"ఆచారి అభిమాని,రాఘవేంద్రర్ గౌడ్ (రాగి అంబలి), పండ్లు పంపిణి

–వెల్జాల్ లో ఘనంగా తల్లోజు ఆచారి జన్మదిన వేడుకలు

–వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం

–మానవసేవ యే మాధవసేవ అంటు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు




నేటిశుభోదయ:తలకొండపల్లి: ఘనంగా జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి జన్మదిన వేడుకలు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర బిజెపి సీనియర్ నాయకులు తిరుమణి రాఘవేందర్ గౌడ్(రాగి అంబలి), మరియు అరటి పండ్లు పంపిణి,చెయ్యడం జరిగింది. వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగ బిజెపి సీనియర్ నాయకుడు రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును బిజెపి కార్యకర్తల సమక్షంలో కట్ చేసి పళ్ళు పంపిణీ చేయడం జరిగింది. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.అనంతరం గ్రామంలోని పిఏసిఎస్ సహకార సంఘం గోదాం దగ్గర హమాలీ కార్మికులకు, రైతులకు (రాగి అంబలి) మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అయిల్ శ్రీశైలం గౌడ్,నర్సింహా ముదిరాజ్, రిపోర్టర్ ,విజయ్ యాదవ్, క్యాత్రమోని శ్రీను ముదిరాజ్,సిహెచ్ రాము ముదిరాజ్,సుదర్శన్ ముదిరాజ్,సదక్ అలీ,సుదర్శన్ రెడ్డి, కటికల శ్రీశైలం యాదవ్,రమేష్,అంజనేయులు ,రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఓవైసీ నీ కలిసిన మజ్లిస్ నాయకులు



నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి :సదాశివపేట మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షులు జనాబ్ షేక్ ఘౌస్ పాషా శనివారం రోజున నకీబ్-ఎ-మిల్లత్ అల్హాజ్ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ , పార్లమెంట్ సభ్యులు మరియు అఖిల భారత మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షులను వారి శాస్త్రిపురంలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సదాశివపేట ప్రాంతానికి సంబంధించిన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ కార్యకలాపాల గురించి వివరించారు.మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ ఆధ్వర్యంలో సదాశివపేట మరియు పరిసర గ్రామాల్లో హెల్ప్ డెస్కుల ద్వారా ప్రజలకు ఫారమ్‌లను పూరించడంలో అందిస్తున్న సహాయం మరియు వివరాలను తెలియజేశారు.దీనిపై గౌరవ అధ్యక్షులు ఆనందం వ్యక్తం చేసి అభినందించారు.

## ఆత్మీయుల సమక్షంలో ఘనంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..: ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి వివాహ వార్షికోత్సవ వేడుకలను ఆత్మీయుల సమక్షంలో ఆనందకరంగా ఆహ్లాద వాతావరణంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో బాగస్వాములై ప్రేమాభిమానాలు, ఆప్యాయతలతో కేక్ కట్ చేయించిన ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు లీలా ప్రసాద్, హనుమయ్య చౌదరి, నాయుడు, వెంకటరావు, చక్రపాణి,కొమ్మినేని రాంబాబు, రవి, రాజేంద్ర ప్రసాద్, బాషా, వినోద్ చౌదరి, ఎం.ఆర్.కె. చౌదరి, ప్రసాద్, వెంకటరావు, పెద్దబాబు, సింహాచలం, వి.వి.కె. వరుణ్, సత్యనారాయణ, చిన్నా, నాని (నరేష్), వీరేంద్ర, సాత్విక్, సాయి, రవి, గోపీ, రామకృష్ణ, యశ్వంత్, శ్రీధర్, తులసి, చరణ్, రాము, పవన్ రెడ్డి, బాలు, శేఖర్ నాయుడు లకు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మీ అందరి ప్రేమాభిమానాలు , ఆశీస్సులు మాకు ఎంతో విలువైనవి మా జీవితంలోని ఈ ప్రత్యేక రోజును మరింత ఆనందమయంగా, చిరస్మరణీయంగా మార్చిన మీ అందరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు.

## సంగారెడ్డి లో మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు అందజేసిన జగ్గారెడ్డి



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యం లో చిన్నారులకు విడతలవారీగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటి వరకు 400 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి శనివారం మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. చిన్నారుల్లో ఉత్సాహం, ఆరోగ్యం, చదువు పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా జగ్గారెడ్డి ఈ కార్యక్రమం చేపడుతున్నారు. స్థానిక పిఎస్సార్ గార్డెన్ లో ఈ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రతీ ఒక్క చిన్నారికి జగ్గారెడ్డి స్వయంగా సైకిల్ అందజేశారు. ఐదు సంవత్సరాలు మొదలుకుని 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు సైకిళ్ళు అందజేశారు. చిన్నారులకు,బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్ళు అందజేశారు.గత వారం టోకెన్ లు ఇచ్చిన వారికి శనివారం సైకిళ్ళు పంపిణీ చేశారు. టోకెన్ లు లేని చిన్నారుల కు మరోసారి సైకిల్ లు పంపిణీ చేసేందుకు వీలుగా అందరి చిన్నారుల ఆధార్ కార్డు, పేరెంట్స్ ఫోన్ నెంబర్స్ తో కూడిన వివరాలు



తీసుకోవాలని జగ్గారెడ్డి నిర్వాహకులకు సూచించారు. సైకిళ్ళు రాని చిన్నారులు ఎవరు ఆందోళన పడవద్దని, పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ సైకిళ్ళు పంపిణీ చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ , సుదీప్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు, రైతులు




నేటిశుభోదయ: తలకొండపల్లి:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లోని వెల్జాల్ రెవెన్యూ సెక్టార్ లోని వెల్జాల్, చౌదర్ పల్లి, గ్రామాలలోని నాయకులు, రైతులు, రైతు కూలీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు ప్రారంభించే అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ కొహేడలో ప్రారంభోత్సవం అనంతరం జరిగే భారీ బహిరంగ సభకు బయలుదేరిన పార్టీ ముఖ్య నాయకులు, రైతులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, చౌదర్ పల్లి సర్పంచ్ మెరిగే భారతమ్మ గోపాల్ ముదిరాజ్,నాయకులు ఏ అంజయ్య గౌడ్, పి అశోక్ బాబు, డిగ్రీ కృష్ణ, ఎండి ఆరిఫ్ , టి కృష్ణయ్య గౌడ్,టి .ప్రదీప్ రెడ్డి,పులిజాల విష్ణు, ఏ .జగదీశ్వర్ రెడ్డి,కాలే మహేష్, కాలె కృష్ణ , మహిళా సంఘాల సభ్యులు తదితరులు బయలుదేరారు...

## ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి వేగవంతం

: చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి



శామీర్ పేట, జూన్ 6 : అలియాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 12వ వార్డు యాడారం, 13వ వార్డు మురహరిపల్లి గ్రామాల్లో వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణకు పురపాలక సంఘం కట్టుబడి ఉందన్నారు. ప్రజల సూచనలు, వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సభల్లో తడి--పొడి చెత్త వేర్వేరుగా అందించడం, పరిశుభ్రత పాటించడం, వర్షాకాల ముందస్తు జాగ్రత్తలు, దోమల నివారణ, మురుగు కాలువల నిర్వహణ, తాగునీటి సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మురహరిపల్లి సమీపంలోని రాజీవ్ రహదారిపై నిర్మించనున్న బస్ షెల్టర్‌కు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు సహా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటరెడ్డి, కౌన్సిలర్లు యూసుఫ్ బాబా, హనుమాన్ దాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.6ఎస్ ఎమ్ పి టి 1 వార్డు సభలో ప్రసంగిస్తున్న అలియాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి తో పాటు కమిషనర్,స్థానిక కౌన్సిలర్లు తదితరులు

## ఘనంగా మర్రాపు సింహాచలం జన్మదిన వేడుకలు

పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, టీం సభ్యులు..



మియాపూర్ నేటి శుభోదయ .. : మియాపూర్ డివిజన్ కి ప్రసాద్స్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు మర్రాపు సింహాచలం పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు బాషా, వెంకట్రావు,వినోద్ చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, సుదులగుంట ప్రసాద్,తులసి, శ్రీకాంత్, పెద్దబాబు, రవి, కమలాకర్ రెడ్డి, వరుణ్ , బాలు, గొపి, సాయి పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది.ప్రసాద్ ఫౌండేష...

## రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ ని ఘనంగా సన్మానం చేసిన మహేశ్వరం మండలం ఎస్సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ

బొల్లెపాక జంగయ్య



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 06:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం... ఎస్సీ సెల్ చైర్మన్‌గా నూతనంగా నియమితులై క్యారగారి శ్రీధర్ ని మర్యాదపూర్వకంగా కలుసుకొని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఎస్సీ వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన, పార్టీ బలోపేతం మరియు ప్రజా సంక్షేమం కోసం మీ నాయకత్వంలో మరిన్ని సేవా కార్యక్రమాలు.విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము.మీకు లభించిన ఈ గౌరవనీయమైన బాధ్యతలో విశేష విజయాలు సాధించి, ప్రజల మన్ననలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయపూర్వక అభినందనలు.తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజక వర్గం అమరేందర్ రెడ్డి, మహేశ్వరం మండలం ఎస్సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొల్లెపాక జంగయ్య, మైత్రి ఆనంద్ మీర్పేట్ వైస్ ప్రెసిడెంట్ , ఎర్ర నర్సింహ, తదితరులు పాల్గొనడం జరిగింది బొల్లెపాక జంగయ్య ఎస్సీ సెల్ ఆర్గనైజయింగ్ సెక్రటరీ మహేశ్వరం మండలం

## రామప్రభు ఆధ్వర్యంలో ఆరో శనివారం అన్నదానం..




మియాపూర్ నేటి శుభోదయ .. అన్నదానం మహాదానం అనే స్ఫూర్తిమంతమైన అన్నదాన కార్యక్రమం ను అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఆరో శనివారం అన్నదానం ను నిర్వహించారు. వందలాది ప్రజల ఆకలి నీ తీర్చడం ఆనందంగా ఉందని అట్టేపల్లి పురుషోత్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, దయాకర్, తేజ, అజయ్, వినీత్, కరుణాకర్, శివయ్య, సతీష్, రాంచరణ్, రామబాణం, శోభారాణి, కల్పన, కవిత, జ్యోతి, అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సబ్యులు మరియు, ఎ ఆర్ పి టీమ్ సభ్యులు మీడియా మిత్రులు పాల్గొన్నారు.



# సుడాపై పట్టుదక్కని చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

## అక్రమాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారా..

## భట్టి అండతో పదవి కానీ అధికార యంత్రాంగంపై పట్టు ఎక్కడ..



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా రాజకీయాల్లో పైరవీలు, వర్గపోరాటాల మధ్య కీలక కార్పొరేషన్‌లు, సంస్థల చైర్మన్ పదవులు దక్కించుకున్న నేతలు ఆ పదవులకు తగిన స్థాయిలో అధికార యంత్రాంగంపై పట్టు సాధించలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఖమ్మం నగరాభివృద్ధికి కీలకమైన సుడా వ్యవహారంలో చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాత్రపై రాజకీయ వర్గాల్లోనే చర్చ జరుగుతోంది.మధిర ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అండదండలతో సుడా చైర్మన్ పదవిని దక్కించుకున్న పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బాధ్యతలు చేపట్టిన తర్వాత సంస్థపై పూర్తి స్థాయిలో పట్టు సాధించలేకపోతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగరాభివృద్ధి పనులపై సమీక్షలు, అక్రమాల నియంత్రణ, నిధుల వినియోగంపై పర్యవేక్షణ వంటి అంశాల్లో ఆయన ప్రభావం కనిపించడం లేదని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.సుడా నిధులతో ఖమ్మం నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు, అవకతవకలు, కాంట్రాక్టర్లకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చవుతున్నప్పటికీ వాటిపై చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నుంచి గట్టిగా స్పందన లేకపోవడం, సమీక్షలు నిర్వహించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.అక్రమాలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు వస్తున్నప్పటికీ వాటిపై విచారణకు ఆదేశించకపోవడం, బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇక జిల్లాలో చైర్మన్ పదవుల పంపకాల్లో ఇద్దరు మంత్రులు తమ అనుచరులకు అవకాశాలు కల్పించడంలో విజయవంతం కాగా సీనియర్ కాంగ్రెస్ నేత, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి వర్గానికి ఒక్క కీలక పదవి కూడా దక్కకపోవడం ఆ వర్గంలో అసంతృప్తికి దారితీసింది. పదవులపై ఆశలు పెట్టుకున్న నాయకులు తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది.ఖమ్మం నగరాభివృద్ధి కోసం కేటాయిస్తున్న కోట్లాది రూపాయల నిధులు సక్రమంగా వినియోగం అవుతున్నాయా. పనుల్లో నాణ్యత పాటిస్తున్నారా..? అక్రమాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..అనే ప్రశ్నలకు సుడా యంత్రాంగం, చైర్మన్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.పదవి పొందడం ఒక ఎత్తైతే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మరో ఎత్తు అని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఇకనైనా వ్యవస్థపై పట్టు సాధించి, అక్రమాలకు అడ్డుకట్ట వేసి, నగరాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారా లేక విమర్శలకే పరిమితం అవుతారా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# భావితరాల కోసం హరిత సంకల్పం..

## వరంగల్ సిపి -సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి ఆర్షం) శుభోదయ(జూన్ 6);వరంగల్: పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని.. భవిష్యత్తు తరాలకు కాలుష్యరహిత వాతావరణం అందించాలంటే ఇప్పటినుంచి ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులు సిబ్బందితో కలిసి పండ్ల మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "ప్రపంచవ్యాప్తంగా అటవీ సంపద క్రమంగా తగ్గిపోవడం, పట్టణీకరణ వేగంగా పెరగడం , పచ్చదనం స్థానంలో కాంక్రీట్ నిర్మాణాలు విస్తరించడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొన్నారు. వాహనాలు, పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం కూడా ప్రకృతి పై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని పెంచే బాధ్యత తీసుకుంటే పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున తోడ్పాటు అందించినట్లు అవుతుందని సిపి పేర్కొన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఆర్ఐలు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రావూరి కృష్ణయ్య దశదినకర్మలో..



కొండబాల తిరుమలాయపాలెం/ జూన్ 6 /శుభోదయ:తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన రావూరి క్రిష్ణయ్య దశదిన కార్యక్రమం తిరుమలాయపాలెం లోని వారి స్వగృహం లో జరిగినది అట్టి కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగుదేశం జిల్లానాయకులు కొండబాల కరుణాకర్ . మండల నాయకులు కొప్పుల వెంకట్రావు పంచాయతీ వార్డ్ సభ్యులు మల్లీడి భాగ్యమ్మ , నల్లమోతు సత్యనారాయణ , కర్ణాటి అశ్వనీకుమార్ , కామినేని శ్రీనివాస్ రావు గ్రామ శాఖ అధ్యక్షులు మల్లీడి నాగేశ్వరరావు , మల్లెంపాటి లహరిన్ తదితరులు

# గుండా నాగరాజుకు ఘన నివాళ్లు

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని, జూన్ -06, నేటిశుభోదయ :తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ గుండా నాగరాజుకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఘననివాళి అర్పించారు. నాగరాజు వర్ధంతి సందర్భంగా మంథని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన నాగరాజు విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో నాగరాజు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. సాధించిన తెలంగాణాలో నాగరాజు లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో శంకర్ లాల్, కుమార్, శ్రీనివాస్ యాదవ్, శంకర్ గౌడ్ , వేల్పుల గట్టయ్య, వైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ రైతు మహోత్సవానికి తరలి వెళ్లిన గంగారం గ్రామ ప్రజానికం

## గంగారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో

## పెద్ద ఎత్తున రైతు మహోత్సవానికి తల్లి వెళ్లి ప్రజానీకం



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 06:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో.. అబ్దులాపూర్‌మెట్ మండలంలోని కోహెడ గ్రామంలో శనివారం నిర్వహించనున్న చారిత్రాత్మక రైతు మహోత్సవానికి ఘన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మహేశ్వరం మండలంలోని గంగారం రైతులు, ప్రజాప్రతినిధులు,, వ్యవసాయ రంగానికి చెందిన ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధికి మైలురాయిగా నిలిచే ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా సుమారు 239 ఎకరాల విస్తీర్ణంలో రూ.3,300 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న దేశంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సమీకృత పండ్లు, కూరగాయల మార్కెట్ నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతుల రవాణా సౌకర్యం కోసం మహేశ్వరం మండలం నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైతులు,, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ, మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి చేశారు. "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది -- అన్నదాతల అభ్యున్నతే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత" అనే సందేశంతో రైతు మహోత్సవం నిర్వహించబడుతోంది..

# కోహెడకు రైతుల భారీ తరలింపు

## జెండా ఊపి ప్రారంభించిన ఏ ఎమ్ సి చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్



వికారాబాద్ జూన్ 6నేటి శుభోదయ:తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచనల మేరకు వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులు పెద్ద సంఖ్యలో కోహెడకు తరలివెళ్లారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చాపల శ్రీనివాస్ ముదిరాజ్ నాయకత్వంలో ఉపాధ్యక్షుడు, పాలకవర్గ సభ్యులు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రత్యేకంగా బయలుదేరారు. ఈ సందర్భంగా చాపల శ్రీనివాస్ ముదిరాజ్ జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు.అంతర్జాతీయ స్థాయి పండ్ల మార్కెట్ ఏర్పాటుతో రైతులకు తమ పంటలకు మెరుగైన ధరలు లభించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల విక్రయానికి విస్తృత అవకాశాలు కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతికి దోహదపడే ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనడం హర్షణీయమని తెలిపారు.

# న్యావనంది లో మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ



నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 06: సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ఈరోజు కొబ్బరికాయ కొట్టి ఘనంగా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దీపా నరేందర్ మాట్లాడుతూ.. మహిళల సర్వతోముఖాభివృద్ధికి, వారి సాధికారతకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ క్రాంతి, ఏపీఎం సువర్ణ, సీసీ పుష్ప, సీఏ లక్ష్మి, ఉప సర్పంచ్ గంగాధర్, విడిసి సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ భవనాన్ని కట్టుకుందాం, మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందాం

**- పిలుపునిచ్చిన మున్నూరు కాపు పెద్దలు**

**- మున్నూరు కాపుల ఆత్మగౌరవం ఆకాశాన్ని తాకేలా ట్రస్ట్ భవన నిర్మాణాన్ని పూర్తి చేద్దాం : అపెక్స్ కౌన్సిల్ చైర్మన్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- ప్రతీ మున్నూరు కాపు బిడ్డ భవన నిర్మాణంలో భాగస్వాములు కావాలి - నిర్మాణంలో సహకరించండి, మున్నూరు కాపుల ఐక్యతను దెబ్బదీయకండి : మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**- ఒకే కులం ఒకే సంఘం ద్వారా మన ఐకమత్యాన్ని చాటుదాం --- ఆత్మ గౌరవ భవన నిర్మాణం లో నలభై లక్షల మున్నూరు కాపు బిడ్డలందరూ భాగస్వాములే**

**- ఇందులో తర తమ పేద ధనిక తేడాలు లేవు : మాజీ మంత్రి, అపెక్స్ కౌన్సిల్ మాజీ చైర్మన్ గంగుల కమలాకర్ మున్నూరు కాపుల సంక్షేమం ప్రగతి కోసం కృషి చేస్తా, మా తండ్రి బొమ్మ వెంకన్న ఆశయాలను సాధిస్తా : మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ - ఆత్మగౌరవ భవన నిర్మాణంలో సంఘం కీలక పాత్ర పోషిస్తుంది. రాష్ట్రంలోని ప్రతి మున్నూరు కాపు కుటుంబం భాగస్వాములు కావాలి ఇంటికి ఒక కర్రను నిర్మాణం కోసం అందించాలి : మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ - భావితరాలకు ఉపయోగపడేలా భవన నిర్మాణం : ట్రస్ట్ కార్యదర్శి రౌతు కనకయ్య - భవన నిర్మాణంలో అందరూ సహకరించాలి, వ్యతిరేకత తో వ్యవహరించి ద్రోహులుగా మిగలొద్దు : ట్రస్ట్ కీలక సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ - అందరూ తమవంతు సహకారాన్ని ఇతోధిక ఆర్థిక సాయాన్ని అందించాలి : ట్రస్ట్ కోశాధికారి తూడి ప్రవీణ్ కుమార్ - జిల్లాలనుంచి సంఘం బాధ్యులు సహకరించి భవన నిర్మాణానికి ఆర్థిక వనరులు అందించాలి : ట్రస్ట్ బోర్డు సభ్యులు మంగళారపు లక్ష్మణ్ - భవన నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు యావత్ మున్నూరుకాపు సమాజం దీక్ష బూనాలి : ట్రస్ట్ సభ్యులు రమేశ్ హజారి**

**- కోకాపేట లో ఘనంగా మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలు : హాజరైన అన్ని పార్టీల ముఖ్య నేతలు**

**- ఎంపీ వద్దిరాజు,మాజీ మంత్రి గంగుల, ప్రభుత్వ విప్ ఆది, కార్పోరేషన్ చైర్మన్ బొమ్మా శ్రీరామ్ తదితరుల ప్రముఖులు ట్రస్ట్ బోర్డు మెంబర్లు - రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన ఆయా జిల్లా సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు**

హైదరాబాద్, కోకాపేట, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: మున్నూరు కాపుల ఆత్మగౌరవం ఆకాశమంత ఎత్తున నిలిచేలా ఆత్మగౌరవ భవన నిర్మాణాన్ని పూర్తి చేసుకుందామని, తమకు తోచిన విధంగా సహకరిస్తూ ప్రతి తెలంగాణ మున్నూరు కాపు బిడ్డల నిర్మాణం లో భాగస్వాములు కావాలని, భవన నిర్మాణంలో ప్రభుత్వం తరపున ఆర్థిక వనరులు అందించేందుకు తమ కృషి సంపూర్ణంగా ఉంటుందని, మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ చైర్మన్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ తెలిపారు. పార్టీలకు అతీతంగా, అంతర్గత వైరుధ్యాలను అధిగమించి తరతమ బేధాలు లేకుండా అందరం కలిసి ఐకమత్యంగా ముందుకు పోతూ ఆత్మగౌరవ భవనాల నిర్మాణంలో సంఘటిత శక్తిని చాటుతూ ఆదర్శంగా నిలబడదామని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బోర్డ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కోకాపేటలోని గత ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల స్థలంలో ఘనంగా జరిగాయి.మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో మాజీ మంత్రి అపెక్స్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ గంగుల కమలాకర్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ వెంకన్న, ఉపాధ్యక్షులు భాస్కర్,కరీంనగర్ గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ట్రస్ట్ బోర్డు కార్యదర్శి







రౌతు కనకయ్య, సభ్యులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం, గాలి అనిల్ కుమార్, తుడి ప్రవీణ్, మంగలారపు లక్ష్మణ్, పన్నాల విష్ణువర్ధన్, రమేశ్ హజారి,సంఘం కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి కంచి సత్యనారాయణ పలు జిల్లాలనుంచి వచ్చిన కుల సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి మంగళరపు లక్ష్మణ్, రమేష్ హజారీలు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.ఈ ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మున్నూరు కాపు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ భవన నిర్మాణానికి పునాదులు తవ్వి పనులు ప్రారంభించడం సంతోషకరమైన విషయమని యావత్ కాపు సమాజం గర్వించదగ్గదని, అంత పెద్ద సంఖ్యలో ఇక్కడ హాజరైన వారిని చూసి ఆనందంగా ఉందని, కోకాపేటలో ఆత్మగౌరవ భవన నిర్మాణానికి (టవర్స్) మున్నూరు కాపులందరి సహాయ సహకారాలు అవసరమని, ఇందుకోసం మరింత ఐకమత్యంతో ముందుకు సాగుదామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కార్పోరేషన్ ఛైర్మన్ బొమ్మా శ్రీరామ్ చక్రవర్తి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి




గంగుల కమలాకర్ లు చెప్పారు.మన భావితరాల వారికి ఉపయోగపడే విధంగా, సౌకర్యవంతంగా దీన్ని గొప్పగా నిర్మించేందుకు ప్రముఖ వాస్తుశిల్పి పన్నాల విష్ణువర్ధన్ రూపకల్ప చేశారన్నారు.ఫౌండేషన్ కోశాధికారి తూడి ప్రవీణ్ వార్షిక నివేదికను సమర్పించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్,మున్నూరుకాపు అపెక్స్ కౌన్సిల్ చైర్మన్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మన భావితరాల వారికి ఉపయోగపడే విధంగా ఈ టవర్స్ ను గొప్పగా నిర్మించేందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ లతో మాట్లాడి మరిన్ని నిధులు తెచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.ఈ స్థలాన్ని సందర్శించాల్సిందిగా మున్నూరుకాపులందరి పక్షాన రేవంత్ రెడ్డిని కోరుతానన్నారు.మున్నూరుకాపు ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ బొమ్మా శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మరిన్ని నిధులు కేటాయించి, వాటిని వెంటనే విడుదల చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తానని హామీ నిచ్చారు. మా నాన్న బొమ్మా వెంకన్న కులం సంక్షేమం, అభ్యున్నతికి విశేష కృషి చేసిన విషయం అందరికి తెలిసిందేనని,మా కుటుంబ సభ్యులందరితో చర్చించి ఈ టవర్స్ నిర్మాణానికి భూరి విరాళం అందజేస్తానని శ్రీరామ్ ప్రకటించారు.సమావేశంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ మనం తలపెట్టిన ఈ భవనాల నిర్మాణం వీలైన తొందరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో, ధ్యేయంతో,దృఢ సంకల్పంతో మనమందరం ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుదా మన్నారు. పనులు ముందుకు సాగితే విదేశాల్లో మంచి హోదాలో ఉన్న మన వారంతా పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తారని గంగుల చెప్పారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు, ఫౌండేషన్ ఛైర్మన్ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఈ రాజకీయాలకు అతీతంగా మనమందరం మరింత సంఘటితమై ఈ టవర్స్ ను గొప్పగా నిర్మించుకుందామని పిలుపునిచ్చారు.కొంతమంది కుల సంఘాల పేరుతో భవన నిర్మాణ కార్యకలాపాలకు ఆటంకాలు కలిగించాలని చూడడం సరికాదని హితవు పలికారు. ఐతే వారు కోకాపేట కార్యాలయాన్ని సందర్శించినందుకు సంతోషిస్తున్నానని, ఇకనైనా లేని పోనీ అపోహలతో ద్వేషం పెంచుకోకుండా మనస్పర్థలను విడనాడి కలిసి రావలసిందిగా కోరుతున్నానని పిలుపునిచ్చారు.ఏ రకమైన అభ్యంతరాలున్నా, వారితో అరమరికలు లేకుండా చర్చించేందుకు మేమంతా కూడా సిద్ధంగా ఉన్నామని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గారు ఇచ్చిన ఒక పేట స్థలం, ఇందులో నిర్మాణమయ్యే స్థలంలో నిర్మించబోయే ఆత్మగౌరవ భవనం టవర్స్, మున్నూరుకాపులందరి ఆస్తి,నిధి, అనీ ఇక్కడ దేవాలయాన్ని కూడా కట్టుకుందామన్నారు. కాంగ్రెస్ నాయకులు గాలి అనిల్ మాట్లాడుతూ టవర్స్ నిర్మాణానికి తాను గతంలో ప్రకటించిన కోటి రూపాయలకు తోడు మరో కోటి రూపాయల విలువైన మెటీరియల్ అందజేస్తానని ప్రకటించారు.సంఘం ప్రముఖులు పుట్టా వేణుగోపాల్ కోటి రూపాయలు, కల్లూరి హనుమంతరావు రూ.50 లక్షలు,గోపాల గణేష్ రూ.11లక్షలు ప్రకటించారు, శంషాబాద్ మాజీ జెడ్పీటీసీ బోరుకుంట సతీష్ 1,07,771 రూపాయల చెక్కు అందజేశారు.ఈ సమావేశానికి మున్నూరుకాపు ఆర్థిక సహకార సంస్థ వైస్ చైర్మన్ అల్లం భాస్కర్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి కంచె సత్యనారాయణ, మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మక్క,గాదె రాజశేఖర్,తుల అరుణ్ కుమార్,కే.ఏస్.ఆనంద్, వాసుదేవుల వెంకటనర్సయ్య,ఆదం విజయ్ కుమార్, లవంగాల అనిల్,ఇసంపల్లి వెంకన్న,ఊసా రఘు, ముత్యాల రాజశేఖర రావు,వేల్పుల శ్రీనివాస్, వాసాల వెంకటేశ్వర్లు, పర్వతం సతీష్,ఆకుల సత్యనారాయణ,జేన్నాయికోడే జగన్మోహన్, లింగం శ్రీశైలం,గాజుల సతీష్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్,బొమ్మా శ్రీరామ్ చక్రవర్తి,అల్లం భాస్కర్,సత్తు మల్లేష్ లను ఎంపీ వద్దిరాజు శాలువాలతో సత్కరించారు."జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు","వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపు ఐక్యత వర్ధిల్లాలి"అనే నినాదాలతో కోకాపేట పరిసరాలు మార్మోగాయి.



## అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు




( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 06:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కోహెడ లో 2284.32 కోట్ల భారీ నిధులతో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం అగ్రికల్చర్ అధికారి. ఏఈఓ ఆఫ్సియా బేగం, మహేశ్వరం పోలీస్ ఏఎస్ఐ రమేష్, మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్, పేయ్యాల దేవేందర్, ఏపూరి సాయిలు,కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, మహేశ్వరం



గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు మోదిని విజయ్ కుమార్, తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 2 వ వార్డు ఇంచార్జ్ గదగుటి మహేందర్ ముదిరాజ్,14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్, గ్రామ శాఖ ప్రచార కార్యదర్శి పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతే యాదయ్య, పేయ్యాల కృష్ణ, సేవియా నాయక్, మహేశ్వరం గ్రామ పెద్దలు కటికల శ్రీహరి ముదిరాజ్ , తదితరులు పాల్గొన్నారు

## న్యావనంది లో మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ



నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 06: సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ఈరోజు కొబ్బరికాయ కొట్టి ఘనంగా భూమి పూజ నిర్వహించారుఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దీపా నరేందర్ మాట్లాడుతూ.. మహిళల సర్వతోముఖాభివృద్ధికి, వారి సాధికారతకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ క్రాంతి, ఏపీఎం సువర్ణ, సీసీ పుష్ప, సీఏ లక్ష్మి, ఉప సర్పంచ్ గంగాధర్, విడిసి సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జల్పల్లిలో మహిళ మిస్సింగ్ కేసు నమోదు



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 06:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం హరీష్ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫిర్యాదు వివరాల ప్రకారం,బీహార్ రాష్ట్రానికి చెందిన మనోజ్ కుమార్ తన భార్య సునీతా దేవి (30) మరియు పిల్లలతో కలిసి నాలుగేళ్ల క్రితం ఉపాధి కోసం జల్పల్లికి వచ్చి నివాసం ఉంటున్నారు.మే 31వ తేదీ రాత్రి కుటుంబ సభ్యులంతా భోజనం చేసి నిద్రించగా,జూన్ 1వ తేదీ ఉదయం లేచి చూసే సరికి సునీతా దేవి ఇంట్లో కనిపించలేదని,ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని తెలిపాడు.అనంతరం బంధువులు,పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని పేర్కొన్నాడు.గతంలో ఎనిమిది నెలల క్రితం కూడా సునీతా దేవి నితిన్ అనే వ్యక్తితో వెళ్లిపోయిన సందర్భంలో మిస్సింగ్ కేసు నమోదు చేయగా తిరిగి ఇంటికి వచ్చిందని తెలిపాడు.ఈసారి కూడా నితిన్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశాడు.అదృశ్యమైన మహిళ ఎత్తు సుమారు 5 అడుగులు,తెల్లటి వర్ణం,అండాకార ముఖం కలిగి ఉండగా,ఇంటి నుంచి వెళ్లే సమయంలో ఆకుపచ్చ రంగు చీర ధరించి ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కౌకూర్, హరిప్రియ కాలనీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి



**నేరెడ్ మెట్, జూన్ 6:మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కౌకూర్, హరిప్రియ కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం, ఎస్సీ శ్మశానవాటికల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌కు వినతిపత్రం అందజేశారు.మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ ప్రతినిధులు కమిషనర్‌ను కలిసి కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను వివరించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రహదారుల అభివృద్ధి, శ్మశానవాటికల్లో సౌకర్యాల కల్పన అత్యవసరమని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల విస్తరణకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో నిరంతరం కృషి కొనసాగుతోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రాజు యాదవ్, రఫీ భాయ్, కొండ సురేష్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మణ్ యాదవ్, మల్లేష్ యాదవ్, తిరుపతి రావు, హనుమాన్ చారి తదితరులు హాజరయ్యారు.**

## ఘనంగా మాదినేని సునీత ప్రసాద్

**దంపతుల వివాహ వేడుకలు- వినాయక మందిరం లో గోపూజలు**

**- 12 వ వార్డు పాత బస్ స్టాండ్ సెంటర్ లో మజ్జిగ పంపిణి**



వైరా, నేటి శుభోదయ ::: వైరా 12 వ వార్డు కౌన్సిలర్ లయన్ మాదినేనిసునీత దుర్గా ప్రసాద్ దంపతుల పెళ్లి రోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వినాయక మందిరం లో పూజలు గోపూజలు నిర్వహించారు.స్నేహితులుబంధువులుకలసి కేక్ కటింగ్ చేసి ఘనంగాసన్మానంచేసిపెళ్లిరోజుశుభాకాంక్షలుతెలియచేశారు.అనంతరం 12 వ వార్డు లో పాత బస్టాండ్ నందు 150 మందికి మజ్జిగ ప్యాకేట్ లను అందిచ్చారు. ఈ సందర్భంగా ఎల్ సి ఐ ఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వర రావు లయన్ మిట్టపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రతి లయన్ మెంబెర్స్ వారి వారి పెళ్లి రోజు పుట్టినరోజు న సేవా కార్యక్రమా లు లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచి సేవా కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామ రావు ఉపాధ్యక్షు లు రంగా సత్య నారాయణ కోశాధికారి గద్దె నీరజ లయన్స్ గాట్ సభ్యులు కొల్లా రాం బాబు సభ్యులు నల్లమోతూ లక్ష్మి నారాయణ పుప్పాల అనంతరామయ్య మరియు మాదినేని లక్ష్మణ్ రావు నాగరాణి దంపతులు మాదినేని సత్య నారాయణ రాయపుడి రజని మిట్టపల్లి సంధ్య తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు కొండబోలు సురేష్ ఆర్థిక సహాయం



వైరా, నేటి శుభోదయ ::: ప్రముఖ ఎన్నారై శ్రీ కొండబోలు సురేష్ మరియు వారి సోదరి కొండబోలు లలిత సహకారం తో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వైరా మండలంలో ని ప్రభుత్వ హైస్కూల్స్ లో పదవ తరగతి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు 10,000, 7500 చొప్పున నగదు ప్రోత్సాహకాలను కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హజరైన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రామదాస్ నాయక్ అంద చేసారు. ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు రాందాస్ నాయక్ మాట్లాడుతూ కొండబోలు సురేష్ దాతృత్వాన్ని ప్రశంసించారు. బీద విద్యార్థులకు కొండబోలు సురేష్ అండ అని ప్రశంసించారు,కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి చావా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మొత్తం ప్రథమ బహుమతులు 2,10,000) ద్వితీయ బహుమతులు 17500/- 127,500 చొప్పున నగదు బహుమతులు ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. కార్యక్రమంలో వైరా మండలం నుంచి గత విద్యా సంవత్సరంలో 90 శాతం పైగా హాజరుతో పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నుండి అందిన ప్రశంసా పత్రాలను శాసనసభ్యులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు అందించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, వైరా మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి విజయలక్ష్మి , ఎం.డి.ఓ సక్రియా, కొండబోలు సురేష్ , మిత్రులు బెజవాడ వీరభద్రం, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి , నాయకులు పొదిలహరినాథ్, మచ్చ వెంకటేశ్వర రావు, గూడపాటి సూర్య ప్రకాశరావు వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 20 వ వార్డ్ లో గ్రామ సభ విజయవంతం




వైరా, నేటి శుభోదయ ::: వైరా 20 వ వార్డు లో పట్టణ ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఈ రోజు 20 వ వార్డ్ లో కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు అధ్యక్షతన జరిగిన గ్రామసభ విజయ వంతమైంది.ఈ గ్రామసభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన డి సి సి హెల్త్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, త్రాగు నీరు, పరిసరాల పరిశుభ్రత వంటి విషయాలమీద ప్రజలకు అవగాహన కల్పించారు.వార్డ్ లో ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ కి సంబందించిన దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయి వార్డ్ ప్రజలు అందించిన పెన్షన్ మరియు ఇందిరమ్మ ఇండ్ల అప్లికేషన్ ల మీద సానుకూలంగా స్పందించారు. ఈ సభలో కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో గవర్నమెంట్ మెడికల్ సిబ్బంది ద్వారా ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు లో దాదాపు 150 మంది వరకు షుగర్, బి.పి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సూపర్ వైజర్ సుధీర్ సానిటరీ ఇన్స్పెక్టర్ ,వాటర్ డిపార్ట్మెంట్, వార్డ్ నాయకులు పువ్వాళ్ళ రాము, బిక్యా, నాగమణి,పండు,పృథ్వి,లక్ష్మీబాయి, విజయ్ రాము,దుర్గయ్య, నాగేశ్వరరావు,కృష్ణ బాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వైరా మురళీకృష్ణ హాస్పిటల్‌లో అంకుర హాస్పిటల్ ఆధ్వర్యంలో సంతానోత్పత్తి క్యాంపు ప్రారంభం

**- ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



వైరా, నేటి శుభోదయ ::: వైరా పట్టణంలోని మురళీకృష్ణ హాస్పిటల్‌లో అంకుర హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంతానోత్పత్తి (ఇన్ఫెర్టిలిటీ) ప్రత్యేక వైద్య శిబిరాన్ని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంతానలేమి సమస్యతో బాధపడుతున్న దంపతులకు ఆధునికవైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావడం అత్యంత అవసరమని తెలిపారు. ఇటువంటి ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని పేర్కొని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ఎండిగైనకాలజీ అండ్ ఆబ్స్ట్రెట్రిక్స , డాక్టర్ కల్పన (ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్) పాల్గొని, ఐ వి ఎఫ్ చికిత్సలు, సంతానలేమికి అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య విధానాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైరా మండల అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి , దాసరి డేనియల్ , ఎస్ఐ పుష్పాల రామారావు , మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లా గంగారావు , గుమ్మా రోశయ్య , పొదిల హరినాథ్ , తోటకూర శ్రీకాంత్ , పువ్వాళ్ళ రాము , జాలా పుల్లారావు , ఆసుపత్రి వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సామాజిక ప్రముఖులు మరియు పలువురు పాల్గొన్నారు.



## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: త్రైమాసిక తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్ళీ ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి మాట్లాడుతూ, ఈవిఎంల భద్రత ముఖ్యమైనదని, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులుఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, బిఆర్ఎస్, బీజేపి, సిపిఐ(ఎం), ఐ.ఎన్.సి., తెలుగు దేశం పార్టీ ప్రతినిధులు ఎస్. సుబ్బారావు, వి. రామయ్య, ఎల్.సతీష్ బాబు, వి.రాజేష్, ఎన్.వీర బాబు, ఏ.గోపాల్, పాలడుగు టి.ఆర్. కృష్ణ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



## గోవింద్ పల్లిలో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



నిజామాబాద్ రూరల్ నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 06:ధర్పల్లి మండలం గోవింద్ పల్లిలో చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గోవింద్ పల్లికి చెందిన గంగాధర్ ఏ గంగయ్య (43) ఎవరూ లేని సమయంలో చెట్టుకు ఉరేసుకున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## మర్పల్లి ఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ 06నేటి శుభోదయ:మర్పల్లి మండల కేంద్రంలో స్లాబ్ కూలి పలువురు గాయపడిన ఘటన అత్యంత దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో కొంతమందికి కాళ్లు, చేతులు విరిగినట్లు తెలిసిందని, బాధితులందరికీ ప్రభుత్వం అత్యుత్తమ వైద్య చికిత్స అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. గాయపడిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుని, వారికి తగిన న్యాయం చేయాలని కోరారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే స్థితిలో భవనాలు ఉంటే వాటిని పర్యవేక్షించాల్సిన అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నారా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రమాదకర స్థితిలో ఉన్న భవనాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాల్లోని ప్రమాదకర నిర్మాణాలను గుర్తించి అనేక సమస్యలను పరిష్కరించామని గుర్తుచేశారు. ప్రస్తుతం కూడా ప్రభుత్వం ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదకర భవనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ ఘటనలో గాయపడిన ప్రతి బాధితుడికి ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు పూర్తి స్థాయిలో అండగా నిలిచి, వారి పునరావాసానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## సర్ ప్రక్రియకు ముందస్తు ప్రణాళిక అవసరం

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

ఖమ్మం, నేటి శుభోదయ :::కేంద్ర (బీజేపీ)ప్రభుత్వం, మోదీ,అమిత్ షాల కుట్రలో భాగమే ఈ సర్ ప్రక్రియ అని బిజెపి కి అనుకూలంగా ఉన్న ఓటర్లను జాబితాలో ఉంచి అనుకూలంగా లేని ఓటర్లను తొలగించడమే ఈ ప్రక్రియ అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో సర్ ప్రక్రియ జరిగిన రాష్ట్రాలలో సజావుగా జరగలేదని,పచ్చిమ బెంగాల్ లో అప్పీల్ సక్సెస్ 61.43 అంశం, బీహార్ లో తొలగించబడిన ఓట్లు 47 లక్షల మందిలో ఇంచుమించు 28,87,210 మంది ఓటు హక్కుకు అర్హులనే నిర్ణయానికి సహేతుకంగా రావచ్చు, ఓటర్ జాబితాలో వారి పేర్లు పునః చేర్పునకు వారు పూర్తి అర్హులు అది వారి హక్కు అని, కానీ జరిగింది వేరని అన్నారు .అదేవిధంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన కార్యక్రమం. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, తప్పులు సరిదిద్దుకోవడం, కొత్త ఓటర్లను చేర్చడం వంటి అంశాలు ఈ ప్రక్రియ ద్వారా జరుగుతాయి.అయితే ప్రస్తుత పరిస్థితుల్లో చాలా మంది ఉద్యోగాలు, ఉపాధి, వ్యాపారాలు, విద్య లేదా ఇతర అవసరాల కోసం తమ స్వస్థలాలను విడిచి ఇతర ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలు, విదేశాలకు కూడా వెళ్తున్నారు. ఇలాంటి సమయంలో అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించినప్పుడు కుటుంబ సభ్యులు అందుబాటులో లేకపోతే వారి ఓటరు నమోదు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది.అందువల్ల సర్ కార్యక్రమాన్ని అమలు చేసే ముందు ప్రజలకు అనుకూలంగా ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉంది. అధికారులు ఏ తేదీల్లో, ఏ ప్రాంతాల్లో పర్యటిస్తారనే విషయాన్ని ముందుగానే ప్రజలకు తెలియజేస్తే వారు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు తగిన ఏర్పాట్లు చేసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఉద్యోగరీత్యా లేదా ఇతర కారణాలతో బయట ఉన్న వారికి ప్రత్యేక అవకాశాలు కల్పించడం, ఆన్‌లైన్ నమోదు విధానాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేయడం అవసరం.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనది. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా ఉండేందుకు అధికారులు అత్యంత జాగరూకతతో ముందస్తు ప్రణాళిక, విస్తృత ప్రచారం, ప్రజలకు అనుకూలమైన విధానాలు అమలు చేయాలని అన్నారు. మ్యాపింగ్,అన్ మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని ఈ విధానంపై ప్రజలకు ఆహాగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ఈ సర్ ప్రక్రియను ధీటుగా ఎదుర్కొనేందుకు ఖమ్మం జిల్లా లోని ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ అప్రమత్తంగా ఉండాలని వారి వారి5 బూత్ లలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా కృషి చేయాలని త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజక వర్గాల వారీగా బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ తరగతులు నిహిస్తామని అన్నారు. కావున బూత్ లెవెల్ ఏజెంట్లు , గ్రామ శాఖ అద్యక్షులు,గ్రామ కమిటీ నాయకులు,పెద్దలు అందరు సమిష్టిగా కృషి చేయాలని కోరిన ఖమ్మం డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

## సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై టీఎన్జీవోస్ వినతిపత్రం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సౌకర్యాల కల్పన విషయంలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ దివాకర టిఎస్ సూచించారు.తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు నాయకత్వంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ని కలిసి సంక్షేమ హాస్టళ్లకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వినతిపత్రంలోని అంశాలను శ్రద్ధగా విన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని, హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.అలాగే, విద్యార్థులతో ఎలాంటి పనులు చేయించరాదని, హాస్టళ్లలో ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.టీఎన్జీవోస్ ప్రతినిధులు 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి హాస్టళ్లలో మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ మరియు ప్లంబింగ్ సిబ్బంది ఏర్పాటు, నిత్యావసర సరుకుల సరఫరా, కామన్ మెనూ అమలు, సపోర్ట్ స్టాఫ్ నియామకం, కళాశాల హాస్టల్ వాచ్‌మెన్‌ల పెండింగ్ వేతనాల విడుదల, విద్యార్థులకు వైద్య సేవల విస్తరణ, సివిల్ సప్లైస్ బియ్యం మరియు ఉచిత వస్తువులను నేరుగా హాస్టల్ పాయింట్లకు చేర్చడం తదితర అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.వినతిపత్రంలోని అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించి, సాధ్యమైనంత త్వరగా తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, హాస్టల్ పరిపాలన బలోపేతం కోసం తాము కూడా పూర్తి బాధ్యతతో పనిచేస్తూ విద్యార్థుల శ్రేయస్సుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, కోశాధికారి వల్లపు వెంకన్న, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, జిల్లా కార్యదర్శి యన్. నాగేశ్వరరావు, జిల్లాలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి

ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన

సీజనల్ వ్యాధుల నివారణ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్



మంథని, జూన్ -06, నేటిశుభోదయ : మంథని మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ప్రజల కోసం నాగులమ్మ దేవాలయం వద్ద, అలాగే 7, 8 అండ్ 9వ వార్డుల ప్రజల కోసం రావుల చెరువు కట్ట హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో వార్డు సభలను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ గ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఘన వ్యర్థాల (చెత్త) నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త మరియు ప్రత్యేక జాగ్రత్త చెత్తను నాలుగు వర్గాలుగా వేరు చేసి మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందజేయాలని సూచించారు.అలాగే ఇంకుడు గుంతల నిర్మాణం, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భవిష్యత్‌లో సురక్షితమైన పర్యావరణం కోసం మొక్కల పెంపకం, త్రాగునీటి నిర్వహణ, రోడ్లు మరియు వీధి దీపాల సంరక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని వారి నుండి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక లు , మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, ఎల్లేంకి వంశీధర్ లు పాల్గొన్నారు.మంథని తహశీల్దార్ అరిఫొద్దిన్, ఎంఎల్‌హెచ్‌పి శంకరమ్మ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ అంకిత్. ప్రజల ప్రాణ రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలి.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 06,( నేటి శుభోదయ),గోదావరి వరదల నేపథ్యంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,అదనపు కలెక్టర్ వేణుగోపాల్, తదితర అధికారులతో కలిసి గోదావరి వరదల సన్నద్ధతపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరదల వల్ల ముంపునకు గురయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు బోట్లు, నాటుపడవలు, లైఫ్ జాకెట్లు, తాడులు, టార్చ్‌లైట్లు, హ్యాండ్ మైకులు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలను ముంపు పరిస్థితులు ఏర్పడిన తర్వాత కాకుండా ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించేలా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.గోదావరి నీటిమట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వరద పరిస్థితులపై ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నంబర్లను సేకరించి సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని చెప్పారు. విద్యుత్, తాగునీరు, వైద్య సేవలు, నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత శాఖలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు మండల, జిల్లా స్థాయిల్లో కూడా కంట్రోల్ రూములు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీలు, వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. 108 అంబులెన్సులు, అత్యవసర మందులు, పాము కాటు, తేలు కాటు నివారణ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు, డ్రైనేజ్ శుభ్రత, మంచినీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లే సమయంలో ప్రజలు దాటకుండా హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. పశువుల రక్షణకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని, పశువైద్య సేవలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.73 అడుగుల వరకు గోదావరి వరదలు వచ్చినా ఎదుర్కొనే విధంగా అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ ముంపు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాలు, రెస్క్యూ బృందాలు, అవసరమైన సామగ్రి సిద్ధంగా ఉంచామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ పనిచేస్తున్నామని చెప్పారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఏఐ వర్క్‌షాప్‌నకు

## ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

సాంకేతిక మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకోవాలి

గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహణ

హైదరాబాద్‌లో కలిసి ఆహ్వానించిన నిర్వాహక కమిటీ



గజ్వేల్, జూన్ 06 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఏఐ వర్క్‌షాప్'కు ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని ఆయన నివాసంలో మండల ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు బొల్లబత్తుల నాగరాజు నేతృత్వంలోని కమిటీ శనివారం నర్సారెడ్డిని కలిసి ఆహ్వాన పోస్టర్ ను అందజేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వస్తున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాలను నిరంతరం పెంచుకోవాలని సూచించారు. సరికొత్త టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా వృత్తిలో మరింత రాణించేందుకు ఈ వర్క్‌షాప్ ఒక అద్భుతమైన అవకాశమని కొనియాడారు. ఈ విజ్ఞాన కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, ఫోటోగ్రాఫర్ల సంఘ భవన నిర్మాణానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్ల సంఘం ఉపాధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి 'ఇండియన్ మిక్సింగ్' శ్రీను, కోశాధికారి అల్వాల యాదగిరి, సహాయ కార్యదర్శి బండారి మహేందర్‌తో పాటు మండల కమిటీ నిర్వాహకులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చెరువు పనుల వేగాన్ని మరింత పెంచాలి

: జీడబ్ల్యూఎంసీ కమిషనర్ ఆదేశం



వరంగల్ ప్రతినిధి జూన్ 06 (నేటి శుభోదయ): దేశాయిపేట చిన్న వడ్డేపల్లి చెరువు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) 13వ డివిజన్ పరిధిలోని దేశాయిపేట, ఎంహెచ్ నగర్ నందు ఉన్న చెరువు ప్రాంతాన్ని ప్రత్యక్షంగా ఆమె సందర్శించారు. అమృత్ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఇరిగేషన్ అధికారులతో మరియు మున్సిపల్ అధికారులతో కలసి పరిశీలించారు.చెరువు కట్ట బలోపేతం, విస్తరణతో పాటు చేపడుతున్న ఇతర మౌలిక సదుపాయాల పనులను కలెక్టర్ క్షుణ్ణంగా సమీక్షించారు.అనంతరం చాహత్ వాజ్పాయ్ మాట్లాడుతూ. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పనుల వేగాన్ని మరింత పెంచి, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. చెరువు బండ్ వెడల్పు పెంపు, బలోపేత పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని స్పష్టం చేశారు.

చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

అభివృద్ధి పనులు పూర్తయితే చెరువు పరిసర ప్రాంతాల సౌందర్యం మెరుగుపడటంతో పాటు స్థానిక ప్రజలకు మెరుగైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.ఇక వినాయక నిమజ్జనాల సమయంలో భక్తులకు రాకపోకల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువు పక్కన సీసీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి, త్వరగా అమలు ప్రక్రియ ప్రారంభించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుచరణ్, బల్దియా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ బాబు, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డీఈ ముజమ్మిల్‌తో పాటు సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. చెరువు అభివృద్ధి పనులపై అధికారులు కలెక్టర్‌కు వివరాలు అందించారు.

## నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్- జిల్లాకు కేటాయించిన మహిళ సమాఖ్య ఆర్టీసీ బస్సుల ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి తగిన చర్యలు చేపట్టాలి- ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభం లోపు యూనిఫామ్స్ సిద్ధం చేయాలి




ఖమ్మం, నేటి శుభోదయ ::: నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి అన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నీట్ పరీక్ష నిర్వహణ, ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభం కు యూనిఫామ్స్ తయారీ, వచ్చే కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం, ధాన్యం కొనుగోలు పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన రూట్ లో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలనీ, విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉంచాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిఈఓ, వైద్యఆరోగ్యశాఖ, డిఎంహెచ్ఓ రామారావు, ఆర్టీసీ డీఎం, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత ప్రధాన లక్ష్యం

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో

భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో గ్రామ సభలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 06,( నేటి శుభోదయ).భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగభూపాలెం, పాత అంజనాపురం, కొత్త అంజనాపురం, కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 4 ఇంక్లైన్, 3 ఇంక్లైన్, ప్రశాంతినగర్, జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుండెపూడి, ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో గల సింగరేణిపల్లి, పాత రెడ్డిపాలెం మరియు మణుగూరు మునిసిపాలిటీ, భద్రాచలం గ్రామపంచాయితీలలో గ్రామసభలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు మహిళల భద్రత, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, మహిళలకు సంబంధించిన చట్టాలు మరియు సెక్షన్లు, మహిళా సంక్షేమ పథకాలు, పోక్సో చట్టం, షీ టాక్స్ వినియోగం, టి సేఫ్ వినియోగం, షీ టీమ్స్ మరియు భరోసా సెంటర్ల పాత్ర, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలు పట్ల, రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితిలో చేయవలసిన టోల్ ఫ్రీ నెంబర్లు మహిళా భద్రత విభాగం హెల్ప్ లైన్ నెంబర్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, అత్యవసర సేవల నెంబర్ 112 లపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, అంగన్వాడి ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## "లోటస్ హిల్స్" కుటుంబ సభ్యుల సంక్షేమ కమిటీ రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల 16వ డివిజన్ పరిధిలోని బోనకల్ రోడ్డులో ఉన్న "లోటస్ హిల్స్" లో శనివారం నిర్వహించిన లోటస్ హిల్స్ కుటుంబ సభ్యుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షునిగా తన్నీరు రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా అయినాల శ్రీనివాసరావు, కోశాధికారిగా వెంకట్ (లెక్చరర్) ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా బొబ్బా శ్రీనివాసరావు, పాతంగుల రామారావు, కార్యదర్శి హైమావతిలను ఎన్నుకోగా, గౌరవ సలహాదారులుగా పత్తిపాక వెంకన్న, వాకా శ్యాంసుందర్ రెడ్డి, జ్యోతి బాసులను నియమించారు.అదేవిధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ ఈసీ సభ్యులను కూడా సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. నూతన కమిటీ సభ్యులు లోటస్ హిల్స్ కాలనీలో నివసిస్తున్న కుటుంబాల సంక్షేమం, అభివృద్ధి, పరస్పర సహకారానికి కృషి చేయాలని సమావేశంలో సభ్యులు ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు కాలనీ వాసులు అభినందనలు తెలియజేశారు.



## తెలంగాణ మజ్దూర్ యూనియన్ మంథని డిపో నూతన కమిటీ ఎన్నిక

. అధ్యక్షులుగా ఎస్.శేఖర్. ప్రధాన కార్యదర్శిగా కె కె. రెడ్డి



మంథని, జూన్-06,నేటి శుభోదయ: టి జి ఎస్ ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ మంథని డిపో నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు . ఈ కమిటీలో ముఖ్య సలహాదారులుగా వి.బాలయ్య ఏ డి సి చైర్మన్ ఏ. రమేష్, అధ్యక్షులుగా ఎస్.శేఖర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి. జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా కె కె. రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎండి మునీర్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కె ఆర్ రావు, కోశాధికారిగా వి. తిరుపతి అలాగే గ్యారేజ్ విభాగంలో ప్రధాన కార్యదర్శి జి కృష్ణ,మహిళా విభాగంలో ప్రధాన కార్యదర్శిగా ఎండి ఇంతియాజ్ బేగం, వైస్ ప్రెసిడెంట్ ఏ గోపి,సహాయ కార్యదర్శి గా ఎస్ రాజయ్య తోపాటు 40మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు . అలాగే కరీంనగర్ విజయం జిల్లా కమిటీలో మంథని డిపోకు చెందిన చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా వి బాలయ్య, వైస్ ప్రెసిడెంట్ గా సదానందం, అసిస్టెంట్ సెక్రటరీగా ఎస్ సదయ్య, మహిళ అసిస్టెంట్ సెక్రటరీగా వి ఏసుమని ని నియమించుకున్నారు. అనంతరం డిపో మేనేజర్ వద్ద కొత్తగా ఎన్నికైన సభ్యులకు రీజనల్ కమిటీ సభ్యుల సమక్షంలో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతన కమిటీని డిఎం అభినందించారు.

## ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- ప్రతి ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించాలి
- ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి
- డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి - మధిర మండలం జాలిముడి గ్రామంలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని సరైన ఓటరు జాబితా బలమైన ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శనివారం మధిర నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మధిర మండలంలోని జాలిముడి గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జూలై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం, ఎన్నికల సిబ్బంది విధులు, పౌరుల భాగస్వామ్యం, ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై అవగాహన పెంచడం ద్వారా ప్రతి అర్హ పౌరుడు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావడానికి సహకరించాలని అధికారులు కృషి చేయాలన్నారు.ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీల తొలగింపు వంటివి జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హుడైన ఓటరుని జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ప్రతి బీఎల్ఏలకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ రాంబాబు, అన్నర్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhubun Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## కోట్ల విలువైన ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**– ఆ స్థలాలల్లో మహిళలకు వాటా కల్పిస్తాం : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: పేదల జీవనోపాధికి ఏ మాత్రం ఇబ్బంది లేకుండా నియోజక వర్గాన్ని యూనిట్‌గా తీసుకొని క్యూర్ పరిధిలో పేదలు నివాసముంటున్న ప్రాంతాలకు సమీపంలోనే అల్పదాయ (ఎల్ ఐజి), మధ్యతరగతి వర్గాలు (ఎం ఐజి) కు లక్ష ఇండ్లు నిర్మించ బోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ స్థలాలల్లో లక్షఇండ్లను నిర్మించి ఆ స్థలములో వారి వాటాకు యజమానిని చేస్తూ పెడింటి ఆడబిడ్డలకు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి క్యూర్ పరిధిలో లక్ష ఇండ్లకు ఇతర ప్రాంతాలల్లో 2.50 లక్షలు మొత్తం 3.50 లక్షల ఇండ్లకు ఇప్పటికే ప్రరిపాలన పరమైన అనుమతులు ఇవ్వడం జరిగిందని, దీనిని దృష్టిలోపెట్టుకొని అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పేదల జీవన పరిస్థితులను, వారి ఉపాధి అవసరాలను ఏ మాత్రం పట్టించుకోకుండా హైదరాబాద్ నగరానికి 30-40 కిలోమీటర్ల దూరంలో అరకొరగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించిందని విమర్శించారు. ఇల్లు అనేది పేద కుటుంబానికి ఎంత అవసరమో, వారి జీవనోపాధి కూడా అంతే ముఖ్యమనే విషయాన్ని గత పాలకులు విస్మరించారని అన్నారు.రోజువారీ కూలి పనులు, చిన్న వ్యాపారాలు, ఉపాధి అవకాశాలపై ఆధారపడే పేద కుటుంబాలు నగర శివార్లలో నిర్మించిన ఇళ్లకు వెళ్లలేకపోయాయని, ఉపాధి దూరమవడంతో పాటు పిల్లల విద్య, వైద్య సదుపాయాలు, రవాణా వంటి సమస్యలు ఎదురవడంతో అనేక కుటుంబాలు ఆ ఇళ్లలో నివసించడానికి ఆసక్తి చూపలేదన్నారు. ఫలితంగా ఆ గృహాలు ఖాళీగా, నిరుపయోగంగా మిగిలిపోయాయని పేర్కొన్నారు. ఇలాంటి తప్పిదాలను పునరావృతం చేయకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాల్లోనే గౌరవప్రదమైన జీవితం గడిపేలా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టబోతున్నామని, ఈ దిశగా విలువైన ప్రభుత్వ భూములను పేదల సంక్షేమం కోసం వినియోగిస్తూ లక్ష ఇళ్ల నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుడుతోన్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ముఖ్యంగా పేద కుటుంబాల మహిళలకు సొంతింటిపై హక్కు కల్పించడం ద్వారా వారి ఆర్థిక, సామాజిక భద్రతను మరింత బలోపేతం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సొంత ఇల్లు మహిళ సాధికారతకు, కుటుంబ స్థిరత్వానికి, భవిష్యత్ తరాల అభివృద్ధికి బలమైన పునాది అవుతుందన్నారు.పేదల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారికి సౌకర్యవంతంగా ఉండేలా ఇండ్ల డిజైన్‌లను రూపొందించాలని, ఇంటి నిర్మాణం కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణం ఉండేలా ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రెటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులు ఫిట్‌నెస్‌కు సిద్ధంగా ఉంచండి

**: ఆర్మూర్ ఎంవీఐ రాహుల్ కుమార్**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 06 నేటి శుభోదయ :ఆర్మూర్ డివిజన్ పరిధిలోని అన్ని విద్యా సంస్థలకు చెందిన బస్సులు,వాహనాలు జూన్ 12వ తేదీలోపు తప్పనిసరిగా ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకోవాలని ఆర్మూర్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) రాహుల్ కుమార్ సూచించారు.విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జూన్ 12 నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.తనిఖీల సందర్భంగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్,వాహన పత్రాలు,అగ్నిమాపక పరికరాలు,ప్రథమ చికిత్స కిట్,అత్యవసర నిష్క్రమణ ద్వారాలు,డ్రైవర్ల అర్హతలు తదితర భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు.నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యా సంస్థల యాజమాన్యాలు గడువులోగా ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసి విద్యార్థుల సురక్షిత రవాణాకు సహకరించాలని ఆర్మూర్ ఎంవీఐ రాహుల్ కుమార్ కోరారు.

## ప్రభుత్వ భూమి వదిలి పట్టా భూమిలో రోడ్డు నిర్మాణం

**– పోలీసులను మోహరించి రోడ్డు నిర్మాణ పనులు– వినతులకు స్పందించని యంత్రాంగం– మీడియా సమావేశంలో సిపిఐ నేత, రైతు మహ్మద్ మౌలానా**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ భూమిని వదిలి పట్టా భూమిలో రోడ్డు నిర్మాణం చేస్తున్నారని ఏడు తరాలుగా ఈ భూమి మా ఆధీనంలో ఉందని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెంకు చెందిన మహ్మద్ మౌలానా తెలిపారు. అనేక సార్లు విజ్ఞప్తులు చేసినా, న్యాయస్థానాల తీర్పులను సైతం అధికార యంత్రాంగం పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహ్మద్ మౌలానా మాట్లాడుతూ ఏదులాపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 64లో తమకు 6.36 ఎకరాలు, సర్వే నెం66లో 3.03 ఎకరాల భూమి ఉందని ఈ భూమిని ఇప్పటికి మేము ఏడు తరాలుగా అనుభవిస్తున్నామని ఆయన తెలిపారు. గతంలో రాజకీయ కక్షల నేపథ్యంలో తాను జైలులో ఉన్నప్పుడు ప్రభుత్వ డొంకను వదిలి తన భూమిలో రోడ్డు నిర్మాణం చేశారని అప్పుడు జిల్లా పరిషత్ పరిధిలో ఉన్న రోడ్డు ఆ తర్వాత ఆర్ అండ్ బి పరిధిలోకి వచ్చిందన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు అందరికీ వినతి పత్రాలు సమర్పిస్తూ న్యాయ స్థానాలను సైతం ఆశ్రయించామన్నారు. ఇటీవల ఆర్డీవో సమక్షంలో ఇంజనీరింగ్ అధికారులు తనను పిలిపించి భూ వివరాలు అడిగారని తనకు కలిగిన పట్టా భూమిని వదిలి రోడ్డు నిర్మాణం చేసుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు. వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే తనకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా గతంలో ఉన్న డొంకను పక్కనే ఉన్న ఎన్నెస్పి మేజర్ కాలువను సర్వే చేయకుండా శుక్రవారం అర్థరాత్రి 50 నుంచి 60 మంది పోలీసులు 40 వాహనాల్లో వచ్చి బలవంతంగా నా భూమిలో రోడ్డు పోసేందుకు ప్రయత్నించారన్నారు. అడ్డుకుంటే బలవంతంగా పోలీస్ స్టేషన్ కు తరలించారన్నారు. కాంట్రాక్టర్ మనుషులు, పోలీసులు, ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కై తన పట్టా భూమిలో రోడ్డు నిర్మిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దౌర్జన్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తాను అభివృద్ధికి వ్యతిరేకం కాదని ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణం చేసుకుంటే తనకు అభ్యంతరం లేదని అవసరమై తన పట్టా భూమిని తీసుకున్నా సర్వే చేసి ఎంత భూమి పోతుందో దానికి పరిహారం చెల్లించాలని మౌలానా డిమాండ్ చేశారు. రోడ్డు పక్కనే ప్రభుత్వ భూమి ఎన్నెస్పి స్థలం కలిపి 70 అడుగుల వెడల్పున ఉందని రోడ్డు నిర్మాణానికి ఎటువంటి ఆటంకం లేదని కానీ కక్షపూరితంగా తన భూమిలో రోడ్డు నిర్మాణం చేస్తున్నారన్నారు. న్యాయస్థానం తీర్పులను, రెవెన్యూ నిబంధనలను, భూసేకరణ చట్టాని అపహాస్యం చేస్తూ దౌర్జన్యంగా పోలీసులతో బెదిరించి భయపెట్టడం ద్వారా తన భూమిలో రోడ్డు నిర్మాణం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తన పట్టా భూమిలో నుంచి రోడ్డు నిర్మాణం జరగనివ్వబోమని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు. న్యాయ పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ కె జానిమియా, సిద్దినేని కర్ణకుమార్, అజ్మీర రామ్మూర్తి, ఏఐవైఎఫ్ నాయకులు మహ్మద్ గౌస్పాషా, స్థానికులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన పైప్ లైన్ పనుల్లో వేగం పెంచాలి

**మంచి నీటి పైప్ లైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే...**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 06 నేటి శుభోదయ :మిర్చి కాంపౌండ్ కి వెళ్లే దారిలో నూతనంగా వేస్తున్న మంచినీటి పైప్ లైన్ పనుల్లో వేగం పెంచాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.శనివారం నగరంలోని మార్వాడి గల్లీ మిర్చి కాంపౌండ్ వద్ద కొనసాగుతున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మంచినీటి పైప్ లైన్ లీకేజీ కావడంతో మురికి నీరు చేరి కలుషితం అవుతున్నాయన్నారు దీంతో నూతన పైప్ లైన్ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.గత 30 ఏళ్లుగా ఉన్న పైప్ లైన్ శిథిలావస్థకు చేరడంతో దెబ్బతిన్నాయన్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న నూతన పైప్ లైన్ పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,వీలైనంత తొందరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలన్నారు.ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు బంటు ప్రీతి ప్రవీణ్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ,మఠం పవన్,నాయకులు పవన్ ముందడ తదితరులు ఉన్నారు.

## పెరిగిన ధరలను నిరసిస్తూ హామీ అమలుకై

**– జూన్ 10న కలెక్టరేట్ ముట్టడి : సిపిఐ నేత బాగం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ సహా ధరల పెరుగుదలను నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 10న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. పెరిగిన ధరలతో సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. సిపిఐ కార్యాలయంలో ఖమ్మం, వైరా, పాలేరు నియోజక వర్గాల సమావేశం శనివారం జరిగింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ సంపన్నులు, కార్పొరేట్ల సేవలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజలను పట్టించుకునే స్థితిలో లేదన్నారు. పదేళ్ల నాడు మోడీ అధికారాన్ని చేపట్టే ముందు రూ. 72 ఉన్న పెట్రోల్ ఇప్పుడు రూ. 115కు చేరుకుందని డీజిల్ సైతం రూ.55 నుంచి రూ. 108లకు చేరుకుందని ఆయన తెలిపారు. గ్యాస్ ధర రెండు రేట్లు పెరిగిందని ఆయన తెలిపారు. ప్రజల అవసరాలకు పెరిగిన ధరలకు అనుగుణంగా రాబడి పెరగలేదని హేమంతరావు తెలిపారు. మోడీ ప్రభుత్వం ప్రజలను ముఖ్యంగా సామాన్యులను విస్మరించి పాలన సాగిస్తుందని యావత్ దేశ సంపదను అంబానీ, అదానీలకు దోచి పెడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా ప్రజలకు అనేక హామీలను ఇచ్చిందని ఆ హామీలు నెరవేర్చడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు.రెండున్నర ఏళ్లలో హామీల అమలులో వైఫల్యం చెందిన ప్రభుత్వం ఇకనైనా హామీల అమలుపై దృష్టిసారించాలని హేమంతరావు డిమాండ్ చేశారు. మహిళలకు రూ.2,500 నెల వారి జమ, కళ్యాణ లక్ష్మి క్రింద తులం బంగారం, కొత్త పింఛన్లు, పింఛన్ల పెంపు వీటిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 24 లక్షల మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేశారని జూన్ రెండు నాటికి రెండు లక్షల పింఛన్లు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం అది కూడా అమలు చేయలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అరకొరగా ఇస్తున్న ప్రభుత్వం నివాస స్థలాల పంపిణీ గురించి మరిచిపోయిందన్నారు. స్థలాలు ఇస్తాం, ఇండ్లు ఇస్తామని చెప్పిన హామీని తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తుందని అందుకే సిపిఐ ఆందోళన బాట పట్టిందన్నారు. రైతు భరోసా కూడా సరిగ్గా అమలు జరగడం లేదని రెండు ఎకరాల రైతులకు మాత్రమే రైతు భరోసా జమ చేశారని మిగిలిన రైతుల పరిస్థితి ఏమిటని హేమంతరావు ప్రశ్నించారు.మళ్లీ వానాకాలం సమీపిస్తుందని రైతు బంధు ఎప్పుడు జమ చేస్తారని ఆయన ప్రశ్నించారు. మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు చేసినా రైతులకు నెలలు గడిచినా ఇంత వరకు రైతుల ఖాతాల్లో నగదు జమ చేయలేదన్నారు. గత ప్రభుత్వం మాదిరే భూములను వేలం వేయడం ద్వారా మాత్రమే ఆదాయం సమకూర్చుకోవాలని ప్రయత్నిస్తుందని హేమంతరావు ఆరోపించారు. ధరణిలోని లోపాలను భూభారతి సరి చేయలేదని భూ భారతి పరిస్థితి ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కుఅన్న చందంగా ఉందన్నారు. పింఛన్లను నాలుగు వేలకు పెంచాలని, అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలని, హామీలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ను ముట్టడించనున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని హేమంతరావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఎస్కె జానిమియా, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాయాపూర్ గ్రామంలో గ్రామసభ నిర్వహణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 06 నేటి శుభోదయ :నందిపేట మండలంలోని మాయాపూర్ గ్రామంలో శనివారం గ్రామసభ నిర్వహించారు.గ్రామాభివృద్ధి వర్షాకాల సన్నద్ధత,సురక్షిత త్రాగునీటి సరఫరా,ఘన వ్యర్థాల నిర్వహణ,జల సంరక్షణ,మొక్కల పెంపకం,ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాలపై చర్చించారు.వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని రైతులకు అధికారులు సూచించారు.అలాగే ప్రతి కుటుంబం కనీసం మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్,ప్రత్యేక అధికారి సంతోష్ రెడ్డి పాల్గొనగా,గ్రామ సర్పంచ్ బ్యాగరి జీవన్ అధ్యక్షత వహించారు.ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ అధికారులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## విపత్తు నివారణపై అవగాహన కార్యక్రమం

**–త్రాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు.**



ఏన్కూర్, నేటి శుభోదయ::రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏన్కూరు మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామపంచాయతీలో శనివారం గ్రామసభ నిర్వహించారు.సర్పంచ్ జారా సాంబయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, తాగునీటి సరఫరా, వర్షాకాల సన్నద్ధత, విపత్తు నిర్వహణ తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.గ్రామసభలో ఇంటి చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి అందించడం, రీసైక్లింగ్, కంపోస్ట్ తయారీ విధానాలపై వివరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల శుభ్రత, రోడ్ల మరమ్మతులు, వర్షపు నీరు నిల్వ కాకుండా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు చేపడుతున్న చర్యలు, నీటి నాణ్యత పరీక్షల ప్రాధాన్యతను వివరించారు.భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉండే సేవల గురించి విపత్తు నిర్వహణ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు.గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజల భద్రత కోసం గ్రామస్థులందరూ పంచాయతీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి అనిల్, వ్యవసాయ విస్తరణ అధికారి నవ్య, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రామస్వామి,పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్లాట్లు కొనుగోలుదారులకు షాక్ కబురు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 06 నేటి శుభోదయ :తెలంగాణ ప్రభుత్వం తాజాగా మార్కెట్ విలువలను పెంచడంతో నందిపేట మండలంలో స్థలాల రిజిస్ట్రేషన్ ఖర్చులు భారీగా పెరగనున్నాయి.నందిపేట గ్రామంలో నివాస ప్రాంతాల గజం విలువ ఇప్పటివరకు ఉన్న రూ.1,100 నుంచి రూ.1,700కు పెరగగా,ప్రధాన రహదారి వెంట ఉన్న ప్రాంతాల్లో గజం విలువను రూ.1,900గా నిర్ణయించారు.అలాగే మండలంలోని పలు గ్రామాల్లో గజం విలువ రూ.500 నుంచి రూ.900కు పెరిగింది.ఈ పెంపుతో స్థలాల కొనుగోలు,రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి అదనపు ఆర్థిక భారం పడనుంది.గతంలో తక్కువ ఖర్చుతో పూర్తయ్యే రిజిస్ట్రేషన్లకు ఇప్పుడు దాదాపు రెట్టింపు రుసుము చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది.దీంతో రియల్ ఎస్టేట్ రంగంతో పాటు ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే మధ్యతరగతి ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.కొత్త మార్కెట్ విలువలు అమల్లోకి రావడంతో రిజిస్ట్రేషన్ ఖర్చులు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు పెరిగే అవకాశముందని స్థానికులు పేర్కొంటున్నారు.

## పుట్టపర్తి విమానాశ్రయంలో వెనిజులా తాత్కాలిక ప్రధాని డెల్సీ రోడ్రీగ్స్ కు ఘన స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**– వెనిజులా ప్రధాని డెల్సీ రోడ్రీగ్స్ పుష్పగుచ్ఛం అందించి శాలువతో సన్మానించి అపూర్వ స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర,జిల్లా కలెక్టర్**



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: భగవాన్ శ్రీ సత్య సాయి బాబా మహా సమాధిని దర్శించుకోవడానికి శనివారం పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన వెనిజులా తాత్కాలిక ప్రధాని డెల్సీ రోడ్రీగ్స్ కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఘన స్వాగతం పలికారు. వెనుజుల ప్రధానికి పుష్పగుచ్ఛ శాలువతో సన్మానించి సత్కరించారు. సత్య సాయి బాబా చిత్రపటంతోపాటు ధర్మవరం పట్టుచీరను ప్రత్యేకంగా వెనుజుల ప్రధానికి ఎమ్మెల్యే పల్లె సింధూర బహూకరించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు కుమారుడు వియన్ కుమార్తె వన్స్ జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,ఎస్పీ సతీష్ బాబు,సత్యసాయి సెంట్రల్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్,సభ్యులు చలం ,జేసి మంత్రి మౌర్య భరద్వాజ్,ఆర్డీఓ సువర్ణ,ఇతర జిల్లా అధికారులు,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ కు తరలి వెళ్లిన ఏఎంసీ పాలకవర్గం




ఏన్కూరు, నేటి శుభోదయ:: రంగారెడ్డి జిల్లా కో హెడ లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించబోతున్న పండ్ల మార్కెట్ కార్యక్రమానికి ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకవర్గం సభ్యులు, అధికారులు, సిబ్బంది, బస్సులో తరలి వెళ్లారు, పండ్ల మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తున్నందున జిల్లాలోని ఏఎంసీ పాలకవర్గాలు, అధికారులు, సిబ్బంది, బస్సుల్లో తరలి వెళ్లారు. ఏన్కూర్ లో ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ లచ్చిరాం నాయక్ జెండా ఊపి ప్రారంభించారు.

## ఫ్రీ ప్రైమరీ విద్య కేంద్రాలలో నియామకాలకు దరఖాస్తు చేసుకోండి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలం లోని ఫ్రీ ప్రైమరీ విద్యా కేంద్రాలలో పని చేయటకు టీచర్లు, ఆయాల కోరకు అర్హత కలిగిన వారు దరఖాస్తు లు చేసుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు కోరారు. మండల విద్యా వనరుల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం లోని బైరవునిపల్లి, రాయగూడెం, చెరువుమాధారం, పైనంపల్లి, సింగారెడ్డిపాలెం(ఎన్ఎస్ఈపీ), నాచేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలను పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా మంజూరు చేశారు. ఈ పాఠశాలలో టీచర్ల గా, ఆయా లుగా పని చేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.8 వ తేది నుంచి 9 వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో 'ధరఖాస్తులు అందించాలని సూచించారు. టీచర్ కు రూ.8 వేలు, ఆయా లకు రూ.6 వేలు గౌరవ వేతనాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కావునా అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సిలార్బీ సేవలు ప్రశంసనీయం




నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండల పరిషత్ లో సేవలు అందించిన యం.డీ. సిల్బా సేవలు ప్రశసంనీయమని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య పేర్కోన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్గా విధులు నిర్వహించి కామేపల్లి మండల పరిషత్ కార్యాలయం కు బదీలీ పై వెళ్తున్న సిలాబ్బీ ని కార్యాలయం సిబ్బంది శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... వృత్తిలో మంచి పేరు సంపాధించుకోవాలని సూచించారు. ఎక్కడా ఉన్నా మనం చేసిన సేవలే గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. వృత్తి రీత్యా ఇటు అధికారులు, అటు ప్రజా ప్రతినిధుల నుంచి ప్రశంసలు అందుకున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ రాజ్యలక్ష్మి, సిబ్బంది నవీన్, కృష్ణ, ఉపేందర్, నాగరాజు, ఆఫ్రిద్, అప్సర్, మైబూబీ, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## జల్లేపల్లిలో నూతన అంగన్వాడి కేంద్రం ప్రారంభోత్సవం



తిరుమలాయపాలెం జూన్ 6 శుభోదయ: తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో అంగన్వాడి (2) నూతన కేంద్రాన్ని శుక్రవారం నాడు జల్లేపల్లి గ్రామ సర్పంచ్ అన్నపర్తి రవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినాడు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల కాంగ్రెస్ నాయకుడు పోట్ల కిరణ్ కుమార్ గుమ్మడికాయ కొట్టి గృహప్రవేశానికి నాంది పలికినాడు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి, స్థానిక అంగన్వాడీ టీచర్స్ పద్మ, మలసూరమ్మ, కొబ్బరికాయలు కొట్టి నూతన భవనానికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది మానస, పార్వతి, వార్డు మెంబర్లు తేజావత్తు ఉపేందర్, గాదరి మస్తాన్, గ్రామ కాంగ్రెస్ నాయకులు చిప్పరపల్లి రమేష్, తురక వేణు, అంగన్వాడి టీచర్లు నిర్మల, ఎల్లమ్మ, శ్రీదేవి, ఆశా వర్కర్లు వీరమ్మ,కవిత తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితో అధిక దిగుబడులు సాధించాలి

**– పెసర విత్తనాలు పంపిణీ చేసిన సొసైటీ ఛైర్మన్ రమణయ్య నేలకొండపల్లి,**



నేటి శుభోదయ ::: రైతులు పంట మార్పిడి విధానంతో అధిక దిగుబడులు సాధించాలని నేలకొండపల్లి సోసైటీ చైర్మన్ తీగ రమణయ్య సూచించారు. నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మంజూరైన 10 క్వింటాల పెసర విత్తనాలను శనివారం చైర్మన్ రమణయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీజన్ కు అనుకూలమైన పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. సోసైటీ ద్వారా పచ్చిరొట్ట విత్తనాలు అందించినట్లు పేర్కొన్నారు. కిలో రూ.136 చొప్పున, 4 కిలోల పెసర విత్తనాల సంచి రూ.544 లకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. సోసైటీ పరిధిలోని రైతులకు అవసరమైన విత్తనాలు. ఎరువులు అందించ నున్నట్లు తెలిపారు. సోసైటీ ని జిల్లాలోనే ఆదర్శంగా ఉండేలా పాలకవర్గం ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రైతులు విత్తనాలు ను పొంది పంటలో మేలు దిగుబడులు సాధించాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సీఈవో ఖమ్మం వెంకటేశ్వర్లు, కనపర్తి నాగేందర్, డైరెక్టర్ నున్నా అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ అధ్యక్ష పదవి రేసులో ఎస్కే గౌసుద్దీన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వైరా అసెంబ్లీ నియోజక వర్గంలోని సింగరేణి మండలానికి చెందిన ఎస్కే గౌసుద్దీన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ అధినేత కేసీఆర్, కేటిఆర్, టి హరీష్ రావు ఖమ్మం జిల్లాకు వచ్చిన పలు సందర్భాల్లో ఉద్యమ కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.వైరా ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందిన గౌసుద్దీన్‌కు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలు ఉన్నాయని, వైరా ప్రాంతానికి చెందిన మదన్‌లాల్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారని అభిమానులు చెబుతున్నారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గౌసుద్దీన్‌ను బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా నియమించాలని ఆయన అభిమానులు, మద్దతుదారులు పార్టీ అధిష్ఠానాన్ని కోరుతున్నారు. ప్రజల్లో నిరంతరం ఉంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకుడికి ఈ పదవి ఇవ్వడం ద్వారా మైనార్టీ వర్గాల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు అభిప్రాయ పడుతున్నారు.

## సిరికొండలో మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ!



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 06:మహిళా అభ్యున్నతే ధ్యేయంగ సిరికొండలో నూతన మహిళా గ్రామ సంఘ భవనానికి శంకుస్థాపన చేసారు సిరికొండలో ఘనంగా మహిళా సంఘ భవన భూమిపూజ.. పాల్గొన్న ఎంపీడీవో, సర్పంచ్ మల్లెల సాయిచరణ్.సిరికొండ మండల కేంద్రంలో మహిళల దశాబ్దాల కల నెరవేరబోతోంది. గత 20 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సిరికొండ మహిళా గ్రామ సంఘ భవన సమస్యకు ఎట్టకేలకు స్థానిక సర్పంచ్ మల్లెల సాయిచరణ్ శాశ్వత పరిష్కారం కోసం కృషి చేసారు మహిళలకు మేలు చేయాలనే సంకల్పంతో, సిరికొండ గ్రామంలోని వారం సంత స్థలంలో, దోబీఘాట్ పక్కన నూతన మహిళా గ్రామ సంఘ భవన నిర్మాణానికి శనివారం భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి హాజరై, సర్పంచ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా సంఘాల బలోపేతానికి, వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 20 ఏళ్ల నాటి సమస్యను పరిష్కరించి, భవన నిర్మాణానికి చొరవ చూపిన సర్పంచ్ సాయిచరణ్‌ను మహిళలు, అధికారులు అభినందించారు.ఈ భూమిపూజ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్యామ శోభన్, ఏపిఎం సువర్ణ, పి.ఆర్. ఏఈ పవన్, వీడీసీ చైర్మన్ స్వామి, వార్డు సభ్యులు నరసయ్య, కనగందుల మురళి, అల్లిపురం కిషన్, అల్లిపురం శంకర్, కానాపురం సునీత, బోడాలత, ఇందూరి అమృత, భాదావత తిరుపతి, పంచాయతీ సెక్రెటరీ వినీల్, కారబర్ ప్రవీణ్, గ్రామ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ప్రశంసన ప్రతం అందుకున్న నరసింహారావు



వైరా, నేటి శుభోదయ ::: వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాసు నాయక్ చేతులమీదుగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ జారీచేసిన ప్రశంశా పత్రం ను అందుకుంటున్న ఫిషరీస్ కాలనీ ప్రధానో పాధ్యాయులు వెలిశెట్టి నరసింహారావు, ఉపాధ్యాయులు బీరెల్లి రామకృష్ణ. గత విద్యా సంవత్సరం 90 శాతానికి పైగా పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రశంసా పత్రం అందించడం జరిగింది. ఫిషరీస్ కాలనీ పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు ప్రశంసా పత్రం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు.

## మర్పల్లి ఘటనలో గాయపడిన వారిని పరామర్శించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధిసంగారెడ్డి, జూన్ 06:-- వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో హోటల్ భవనం పైకప్పు కూలిన ఘటనలో గాయపడి సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం పరామర్శించారు.ఈ ప్రమాదంలో గాయపడిన నలుగురు బాధితులను చికిత్స నిమిత్తం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చందన (12), తండ్రి చాద్రు, రమేష్ (25), తండ్రి నరసింహులు లను స్పీకర్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, డిఎం అండ్ హెచ్ ఓ లలితా దేవి లను స్పీకర్ ఆదేశించారు. అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించి, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.అనంతరం గోకుల్ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఎం. డి. నజీర్ (17) మరియు బాలాజీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎం. శివకుమార్ (25) లను స్పీకర్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి యాజమాన్యాలను, డి ఎం అండ్ హెచ్ ఓ ను కోరారు.ఈ సందర్భంగా బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన స్పీకర్,వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా నిచ్చారు.



## గ్రామ సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలి

### గుంజపడుగు సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్



మంథని, జూన్-06, నేటి శుభోదయ:మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు శానిటేషన్ విద్యుత్ స్తంభాల గురించి రైతులు వేయవలసిన పంటల గురించి ఆమె వివరించారు. బాల్య వివాహాల గురించి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు పాల్గొని వంగిన కరెంట్ పోల్స్ వేలాడుతున్న తీగల తడిచేతులతో కరెంటు స్విచ్ లు ఆన్ చేయవద్దని అవగాహన కల్పించేటట్లు ఆమె తెలిపారు. వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య మాట్లాడుతూ గ్రామంలో రైతులు వేయవలసిన పంటల గురించి అలాగే ఎలాంటి పంటలు వేసుకోవాలో వివరించారు. వైద్యాధికారి మాట్లాడుతూ వడదెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వర్షాకాలం ముందు పరిశుభ్రత గురించి వివరించారు. ఎస్ ఐ ఆర్ గురించి జిపిఓ మాట్లాడుతూ ఓటర్ల సవరణ గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీఓ షబ్బీర్, ఉప సర్పంచ్ ఎల్క లక్ష్మి, వార్డు సభ్యులు దొడ్డిపట్ల శంకర్, దేవరకొండ పోచం, శనిగారపు సుమలత, కాజీపేట తిరుపతి , భోగే సంపత్, భోగే రాజేశ్వరి, దేవల లక్ష్మి, కార్యదర్శి సరస్వతి, సతీష్ కుమార్ మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యను పాల్గొన్నారు.

## గుడిపూడి సత్కరించిన టి ఎస్ పిఆర్ టి యు నేతలు



ఖమ్మం, నేటి శుభోదయ :: ఇటీవల ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమించబడిన పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు సోదరుడైన గుడిపూడి బుచ్చిరామయ్య ను ఘనంగా సత్కరించారు . పిఆర్టియు టి ఎస్, పిఆర్పిఏ జిల్లా శాఖలు, పిఆర్డియు ముదిగొండ మండల శాఖల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుచ్చిరామయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యోగులకు సంబంధించిన వివిధ రకాల సమస్యలను, ఆర్థికపరమైన అంశాలను స్థానిక ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి అయినటువంటి మల్లు భట్టి విక్రమార్క తో దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పిఆర్టియు టీఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు, పిఆర్పిఏ అధ్యక్ష, కార్యదర్శులు వై వెంకటేశ్వర్లు,( వైవి )పి కొండలరావు, ముదిగొండ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు బంక గురవయ్య, నల్లజాల సాంబశివరావు, పిఆర్టియు టిఎస్ రాష్ట్ర జిల్లా మండల నాయకులు జి విజయ్ అమృతకుమార్, రాయల్ నరసింహారావు, గుడిపూడి శ్రీనివాసరావు, లింగం సతీష్, జి రమేష్, హమీద్, అంబటి శాంతయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హబీబుల్లగూడలో ప్రత్యేక గ్రామసభ నిర్వహణ సంతోష్ కుమార్




( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 06:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలో...:- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహేశ్వరం మండల పరిధిలోని హబీబుల్లగూడ గ్రామపంచాయతీలో శనివారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ ప్రత్యేక అధికారి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జల సంరక్షణ, ప్లాంటేషన్ కార్యక్రమాలు, వనమహోత్సవం, ఆహార నిర్వహణ--ఆహార భద్రత, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, 'మన ఊరు--మన బాధ్యత' కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అలాగే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించడం, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం, ప్రతి పంటకు పంటకుంటలు తవ్వుకోవడం, ప్రతి గ్రామంలో ఊట కుంటలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రత్యేక అధికారి సంతోష్ కుమార్ గ్రామసభలో పిలుపునిచ్చారు. గ్రామస్థుల సహకారంతో గ్రామసభ విజయవంతంగా ముగిసింది. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ కటిక జగదీష్, ఉప సర్పంచ్ రాజేందర్, పంచాయతీ సెక్రటరీ జంగయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి బైకని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరు



షాద్‌నగర్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమీక్షా సమావేశం షాద్‌నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అధ్యక్షతన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి బైకని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మండల, మున్సిపాలిటీ స్థాయి సమన్వయకర్తలు, పార్టీ ముఖ్య నాయకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు విస్తృతంగా నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయించాలని సూచించారు.రాష్ట్ర నాయకులు బైకని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, సభ్యత్వ నమోదు కార్యక్రమం పార్టీ సంస్థాగత బలోపేతానికి కీలకమని పేర్కొన్నారు. నాయకులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ ఎస్సీ-ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ రాజవర ప్రసాద్, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, మాజీ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## రెండు రోజుల సీఎం పర్యటనతో జిల్లాకు ఒరిగిందేమీ లేదు

### బిఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస రెడ్డిలతో కలిసి మీడియా సమావేశం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 06:మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రులు వి. శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస రెడ్డిలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల జిల్లా పర్యటనలో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. జిల్లాకు వరాల జల్లు కురిపిస్తారని ప్రజలు ఆశించినప్పటికీ కొత్త హామీలు గానీ, నిధుల కేటాయింపులు గానీ ప్రకటించలేదన్నారు.పాలమూరు ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారనే విషయంపై కూడా ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వలేదని అన్నారు. జూరాల పరిధిలో చెక్‌డ్యామ్ నిర్మాణం కోసం ఏరియల్ సర్వే నిర్వహించినప్పటికీ దాని వల్ల తెలంగాణకు ప్రయోజనం ఏమిటో చెప్పలేదని విమర్శించారు. కర్ణాటక ప్రాంతంలోని పనులు, చెక్‌డ్యామ్‌లను పరిశీలించడం ద్వారా రాష్ట్రానికి ఉపయోగం లేదని పేర్కొన్నారు. బాణాకచర్ల అంశంపై కూడా సీఎం ఎలాంటి ప్రస్తావన చేయలేదన్నారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో కాలువలు, టన్నెల్లు, మోటార్లు, పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్ల నిర్మాణం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిలో కనీస పురోగతి కూడా సాధించలేదని ఆరోపించారు. ప్రాజెక్టులో రూ.33,500 కోట్ల విలువైన పనులు పూర్తి చేశామని, పెండింగ్ బిల్లులు చెల్లించి తమదే కృషి అని చెప్పుకోవడం సరికాదన్నారు.ప్రాజెక్టు జాప్యానికి కాంగ్రెస్ పార్టీ వేసిన కేసులే కారణమని ఆరోపించిన ఆయన, రెండున్నర సంవత్సరాలు గడిచినా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో కాలువల తవ్వకాలు ప్రారంభించలేదన్నారు.సొంత జిల్లాకు ప్రతి ఏడాది రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని, ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు గ్రీన్ ఛానల్ ద్వారా అందిస్తామని సీఎం ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతులకు గిట్టుబాటు, విద్యుత్, యూరియా, వృద్ధులకు పెంచిన పెన్షన్లు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ సామాజిక వర్గం కూడా కాంగ్రెస్ పాలనపై సంతృప్తిగా లేదని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పు ఇస్తారని అన్నారు.కాంగ్రెస్ నాయకులు పాలమూరు ప్రాజెక్టులో తమ ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. తాము ప్రారంభించి మధ్యలో నిలిచిపోయిన అభివృద్ధి పనులపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించి వాటిని పూర్తి చేయాలని కోరారు.

## ఈవీఎం ల భద్రత పై సమీక్ష-తనిఖీ.

### --కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి:



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌలి ఆర్యం) నేటి శుభోదయ(జూన్ 6);ఎన్నికల నిర్వహణలో కీలకమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎంలు) భద్రతపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తుంది. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శనివారం సుబేదారిలోని రెడ్ క్రాస్ భవనం వెనుక ఉన్న ఈవీఎంలు, వివిప్యాట్‌లు భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా ఈ పరిశీలన చేపట్టారు. గోదాములో భద్రపరిచిన ఈవీఎంలు ఈవీఎంలు, వివిప్యాట్‌లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు తదితర ఎన్నికల సామగ్రిని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. నిల్వ గదుల పరిస్థితి, భద్రతా ఏర్పాట్లు, యంత్రాల సంరక్షణ విధానాలను సమీక్షించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.అదేవిధంగా గోదాం పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, ఎన్నికల సామాగ్రి భద్రతా విషయంలో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్వహణకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి సంతకాలు చేశారు.ఈ తనిఖీల్లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఆర్డీవో వెంకటేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా హాజరై తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల సామగ్రి భద్రతపై జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు.

# అసాధ్యం అన్నారు.. సుసాధ్యం చేశావ్...

**పట్టు వదలని విక్రమార్కుడు "వీర్లపల్లి శంకర్".. సవ్యసాచి గురితప్పని లక్ష్మీదేవి పల్లి.. సీఎంను వేధించి మరి సాధించిన వీర్లపల్లి.. అనుమానాలను పటాపంచలు చేస్తూ సాధించిన రిజర్వాయర్.. భూసేకరణ కోసం మంత్రులు, అధికారులతో సమీక్ష.. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు రంగం సిద్ధం..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిది జూన్ 06:చుట్టుముట్టు ఎన్ని ఉన్నా సవ్యసాచిగా పేరున్న అర్జునుడి గురి మాత్రం కేవలం మచ్చ యంత్రంలో ఉన్న చేప మీదే ఉంటుంది.. అలా ఎమ్మెల్యే అయ్యాక ఎన్నో పనుల ఒత్తిడి ఉన్నా.. ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నా ఆయన దృష్టి మాత్రం ప్రధానంగా నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ మీదే ఉంది. పాలమూరు ప్రాజెక్టులో అంతర్భాగమైన ఈ రిజర్వాయర్ ను గత ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది.. కెసిఆర్ వల్లనే కాని పని వీర్లపల్లి వాళ్ళ అవుతుందా.. అన్న అనుమానాలను పటాపంచలు చేశాడు.. పట్టువదలని విక్రమార్కుడిలా అడుగు ముందుకు వేసి అనుకున్నది సాధించాడు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ విషయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సాధించిన ఘనత ఇది. వ్యవసాయం చేసుకునే నియోజకవర్గ ప్రజలకు చిరకాలం పాటు గుర్తుండిపోయే రిజర్వాయర్ కలను సాకారం చేసిన ఘనత ఎమ్మెల్యే వీర్లపల్లి దక్కించుకోగలిగారు. ఒక్కసారి ఈ రిజర్వాయర్ పూర్వకథలోకి, వర్తమాన పరిస్థితుల్లోకి తొంగి చూస్తే..

### నిన్నటి కథ..

పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు సంబంధించి బీఆర్ఎస్ హాయాంలోనే బీజం పడినప్పటికీ మొత్తం 21 ప్యాకేజీలకు గాను 18 ప్యాకేజీలు మాత్రమే పూర్తి చేయగలిగారు. ఉదండాపూర్ వరకు పనులు జరిగాయి. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ విషయంలో మాత్రం భూసేకరణ పేరిట జిల్లా కలెక్టర్ సమావేశాలు నిర్వహించినప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఈ క్రమంలో ప్రతిపక్ష నాయకుడిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కీలకపాత్ర పోషించారు. పలుమార్లు రిజర్వాయర్ పై ఉద్యమించడమే కాకుండా అప్పటి సీఎల్పీ నేత ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ప్రస్తుత మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ప్రజా నాయకుడు గద్దర్ తదితర నేతలను తీసుకువచ్చి సమావేశాలు ఏర్పాటు చేసి విషయం వేడెక్కేలా చేశాడు. కానీ బీఆర్ఎస్ హయాంలో ఇది సాకారం కాని కలగానే మిగిలిపోయింది. ఇక వర్తమానం లోకి వస్తే..

### అలుపు లేని పోరాటం..

ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్నప్పటికీ ఒక విధంగా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అలుపెరుగని పోరాటం చేశారనే చెప్పాలి. పలుమార్లు సీఎం వెంట తిరిగి ఆయననే ఈ రిజర్వాయర్ కోసం వేధించారు. అలాగే మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి తో పాటు ప్రతి మంత్రిని కలిసి రిజర్వాయర్ గురించి ప్రస్తావించారు. ఇక్కడ నియోజకవర్గంలోని రైతాంగం ఈ ప్రాజెక్టు మీద ఎన్ని ఆశలు పెట్టుకుందో సవివరంగా చెప్పి తన వంతు ప్రయత్నం చేశారు. మొత్తానికి ఆయన ప్రయత్నం ఫలించింది. పాలమూరు ప్రాజెక్టుకు కొత్త రూపాన్ని ఇవ్వడమే కాకుండా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ కోసం తొలి విడతగా 587 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది అంటే దీని వెనుక వీర్లపల్లి శంకర్ కృషి అసమాన్యం.. అనిర్వచనీయం..

### సీఎం కదిలి వచ్చిన వేళ..

పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డి కదిలి వచ్చి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ఇలాంటి వాళ్ళతో కలిసి సోమశిల లో సమీక్ష సమావేశం నిర్వహించారంటే దీని వెనక లక్ష్మీదేవి పల్లి కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన ప్రయత్నమే ప్రధాన కారణం. 18 ప్యాకేజీలు పూర్తి చేసి 19, 20 21 ప్యాకేజీలను మాత్రం గత ప్రభుత్వం వదిలేసింది. ఇందులో భాగమే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్. దీనిపై ఎమ్మెల్యే వీర్నపల్లి శంకర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వినతిపత్రం అందించారు. కొందరు మండలం లక్ష్మీదేవి పల్లి లో భూసేకరణ తక్షణమే చేపట్టాలని కోరారు. దీనివల్ల షాద్ నగర్ తో పాటు, పరిగి నియోజకవర్గానికి కూడా ప్రయోజనం ఉండడంతో ఇందులో అక్కడికి ఎమ్మెల్యే రామ్మోహన్ ను కూడా రామ్మోహన్ రెడ్డిని కూడా భాగస్వామిని చేశారు. ఇరువైపుల నుంచి ఒత్తిడి ఉండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా స్పందించి ఈ రిజర్వాయర్ కు మోక్షం కల్పించారు. ప్రస్తుతం ఇక్కడ భూసేకరణకు వేగంగా రంగం సిద్ధం అవుతుంది. రైతాంగం కల త్వరలోనే సాకారం కాబోతుంది.

### అసాధ్యుడవి శంకరన్న..

గతంలో 10 ఏళ్ల పాటు పాలించిన సీనియర్ నాయకుల వల్లనే కాని పని కొత్తగా ఎమ్మెల్యేగా అడుగుపెట్టిన వీర్లపల్లి శంకర్ వల్ల అవుతుందా..? వీర్లపల్లి శంకర్ అమాయకుడు.. ఇది అతని వల్ల కాదు.. ఇలాంటి విమర్శలు అన్నింటిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పటా పంచలు చేశారు. అర్జునుడు చేప మీద దృష్టి పెట్టినట్లు వచ్చినప్పటి నుంచి లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు మీద ప్రత్యేక దృష్టి పెట్టి రిజర్వాయర్ ను తెరమీదకి తెచ్చి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించాడు. అమాయకుడు కాదు అసాధ్యుడు అని నిరూపించారు. దీనికి కారణం ప్రధానంగా ఎమ్మెల్యేకు డబ్బు మీద ఆశ లేకపోవడం. ఎమ్మెల్యేగా అధికారంలోకి వచ్చినందుకు ప్రజలకు గుర్తుండిపోయేలా ఏదో ఒకటి చేయాలనే సంకల్పాన్ని మనసులో ఉంచుకోవడం. భాగంగానే సొంత ఖర్చులతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, సీఎంతో పట్టుబట్టి మరి సాధించిన ఏకీ కృత పాఠశాల, ప్రస్తుత లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్. అందుకే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సర్వత్ర అభినందనలు అందుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేధించి సాధించి మరి తన నియోజకవర్గానికి లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను సాధించుకున్నట్టు ప్రభుత్వ పెద్దలే చెబుతున్నారు. కృత నిశ్చయంతో తాను పట్టుబడితే ఏదైనా సాధించగలనని నిరూపించారు. శంకరన్న.. నువ్వు సూపర్..

# షాద్‌నగర్‌కు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వరం

**షాద్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి.బాలరాజ్ గౌడ్**

**లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి ఫలించింది**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 06 :షాద్‌నగర్: షాద్‌నగర్ నియోజకవర్గానికి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ఒక వరమని షాద్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. బాలరాజ్ గౌడ్ అన్నారు. జిల్లేడు చౌదరిగూడ మండలంలోని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి ఎదురవుతున్న ఆటంకాలు ఒక్కొక్కటిగా తొలగిపోతూ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడం ఆనందదాయకమని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా ఉన్న లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో స్థానిక రైతులు, ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోందని అన్నారు. ఈ ప్రాజెక్టు సాధన కోసం స్థానిక రైతులు, ప్రజా సంఘాలు, పాలమూరు ప్రాజెక్టు అధ్యయన వేదికతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా దీర్ఘకాలంగా పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు.రిజర్వాయర్ పూర్తయితే ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలకు కూడా సాగునీరు అందే అవకాశం ఉంటుందని తెలిపారు. దీంతో వేలాది ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలిగి రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు భూసేకరణ, నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేసేందుకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిరంతరం కృషి చేస్తున్నారని బాలరాజ్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలుమార్లు కలిసి ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించి, పనులు వేగంగా ప్రారంభమయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారని చెప్పారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే నియోజకవర్గ అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఈ ప్రాంత రైతులు, ప్రజలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని బాలరాజ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి పల్లి కోసం చేసిన ఉద్యమాలు పోరాటాలను ఆయన గుర్తు చేసుకుంటూ ఓ ఫోటో విడుదల చేశారు..

# మామునూర్ విమానాశ్రయం పనులు శరవేగం



వరంగల్ ప్రతినిధి,జూన్ 06 (నేటి శుభోదయ):తెలంగాణలో హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ (ఓరుగల్లు) శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ క్రమంలోనే ఐటీ, పర్యాటక రంగాల్లో దూసుకుపోతున్న వరంగల్ నగర కీర్తి కిరీటంలో మరో మైలురాయి చేరబోతోంది. వరంగల్ మామిడనూరు ఎయిర్‌పోర్ట్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో పునరుద్ధరించేందుకు పనులు వేగవంతం చేస్తున్నారు. తెలంగాణలోనే రెండో అతిపెద్ద విమానాశ్రయంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు

ఆగష్టు 1న విమానాశ్రయం ప్రహరి గోడ పనులు ప్రారంభం

మామునూరు విమానాశ్రయ అభివృద్ధి పనులు కీలక ముందు అడుగు పడింది విమానాశ్రయం పరిధిలో రూ" 22 కోట్లతో బౌండర్ వాల్ నిర్మాణ పనులు ఆగస్టు 01 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పనులు 15 నెలలో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ప్రాజెక్టులు రిటైనింగ్ వాల్ నిర్మాణం ఫ్రీ కాస్ట్ బౌండరీ వాలు ఏర్పాటు ప్రస్తుతం ఉన్న బౌండర్ గోడను ఎత్తు పెంచే పనులు చేపట్టనున్నారు దీంతో విమానాశ్రమ భృతి మరింత భూతం లభించనుంది

# మహేశ్వరం మండల బీజేపీ ఉపాధ్యక్షుడిగా బండ బిక్షపతి నియామకం

**కోళ్లపడకల్ గ్రామ నేతకు పార్టీ గుర్తింపు**

**-- ప్రజా సేవ,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న బిక్షపతి**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 06:)మహేశ్వరం మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఉపాధ్యక్షుడిగా కోళ్లపడకల్ గ్రామానికి చెందిన బండ బిక్షపతిని నియమించినట్లు మండల అధ్యక్షుడు తెల్గమల్ల యాదీశ్ తెలిపారు.శనివారం మహేశ్వరంలో నిర్వహించిన కార్యక్రమంలో బండ బిక్షపతికి నియామక పత్రాన్ని అందజేశారు.విద్యార్థి దశ నుంచే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో చురుకుగా పనిచేసిన బండ బిక్షపతి జాతీయవాద భావజాల ప్రచారంలో విశేష కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు.అనంతరం బీజేపీలో చేరిన ఆయన పార్టీ అభివృద్ధి,సంస్థాగత బలోపేతం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.మండల వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు,సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పార్టీ చేపట్టిన ఉద్యమాల్లో ముందుండి పనిచేసినందుకు గుర్తింపుగా పార్టీ నాయకత్వం ఆయనకు మండల ఉపాధ్యక్ష బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు.పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత,క్రమశిక్షణ,ప్రజలతో మమేకమై పనిచేసే తీరే ఈ పదవికి కారణమని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా బండ బిక్షపతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ సీనియర్ నాయకత్వానికి,మండల అధ్యక్షుడు తెల్గమల్ల యాదీశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా మరింత అంకితభావంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొని బండ బిక్షపతికి శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్పల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి. సందీప్




(నిజామాబాద్ రూరల్ ధర్పల్లి నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 06:ఇటీవల జరిగిన పోలీసు శాఖ బదిలీలలో భాగంగా ఇందల్వాయి పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ఓగా విధులు నిర్వహించిన ఎస్ఐ జి. సందీప్ ధర్పల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ రోజు ఆయన ధర్పల్లి పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్ఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి. సందీప్ గారు మాట్లాడుతూ, మండల ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే బలం




కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలం కాకునూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభ ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా జరిగింది. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. వర్షాకాల సన్నద్ధత, గ్రామ పారిశుధ్యం, సురక్షిత త్రాగునీటి సరఫరా, మురుగు కాలువల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, హరితహారం కార్యక్రమాల అమలు, రైతుల డిజిటల్ రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే 'సార్' ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై వివరించి, ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని అధికారులు పేర్కొంటూ, ప్రజల సూచనలు, అభిప్రాయాలు అభివృద్ధి కార్యక్రమాలకు దోహదపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు, యువత, రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తమ సమస్యలు, సూచనలు సభ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఎంపీఓ దయానంద్, సర్పంచ్ బుడ్డోళ్ళ రాజు, ఏఈఓ సుధ లేమామిడి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, గ్రామ ప్రజలు మరియు యువకులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు

**--పంట అవశేషాలను కాలిస్తే జరిమానా విధిస్తాం. -- ఎలినోవా ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి.: జిల్లా వ్యవసాయ అధికారి సూచన.**



ఏన్కూర్, నేటి శుభోదయ::ఎలినోవా ప్రభావం తో వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉందని దీంతో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య రైతులకు సూచించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా ఏన్కూర్ మండల పరిధిలోని లింగన్నపేట గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పంట అవశేషాలను కాలిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లోఎలి నోవా ప్రభావంతో తక్కువ వర్షాలు కురుస్తాయని వాతావరణం అంచనా వేస్తున్న నేపథ్యంలో కంది, పెసర, మినుములు, జొన్నలు వంటి పప్పు దినుసు పంటలు వేసుకోవాలిని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు తొందరపడి పత్తి విత్తనాలు వేసుకోవద్దని, భూమి అదును చూసి విత్తనాలు వేసుకోవాలని ఆయన తెలిపారు.నానో యూరియా, నానో డి ఏ పీ మందులను రైతులు విరివిగా వాడాలని కోరారు. అనంతరం టాస్క్ ఫోర్స్ టీం విత్తన షాపులో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. విత్తన రిజిస్టర్లు, స్టాక్ బోర్డు తనిఖీ నిర్వహించారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు అశోక్, సైదులు, సర్పంచ్ ప్రవీణ్ కుమార్, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం




కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026--27 విద్యా సంవత్సరం నుంచి పీ.ఎస్. కొత్తపేట, పీ.ఎస్. కాకునూర్, యూపీఎస్. సంగెం పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభం కానున్నాయి. ఈ తరగతుల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బంది నియామకానికి స్థానిక మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎం. చంద్రశేఖర్ తెలిపారు.ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే ప్రీ-ప్రైమరీ టీచర్ ట్రైనింగ్, డీఎల్ఎడ్ ,డీఈడీ వంటి ఉన్నత విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఆయా పోస్టులకు ఏడవ తరగతి విద్యార్హత కలిగిన అభ్యర్థులు కూడా అర్హులుగా పరిగణించబడతారు.18 నుండి 44 సంవత్సరాల మధ్య వయస్సు గల స్థానిక మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం 2 గంటలలోపు మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్సీ) కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

# కార్ల షోరూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.




రాజేంద్ర నగర్,జూన్06(నేటి శుభోదయ):గుడ్డి మల్కాపూర్ లో నూతనంగా ప్రారంభించిన కార్ల షోరూమ్ ని ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.శనివారం స్థానిక నాయకులు సురేందర్ రెడ్డి,సురేష్ రెడ్డి,భాస్కర్ గౌడ్ నాయకులతో కలిసి ఈ షోరూమ్ ను యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి ఆదర్శంగా నిలవాలని కోరారు.

# ముదిగొండ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ




సమావేశంలో పిలుపురాథోడ్ , బోనకల్, జూన్ 6: బోనకల్ మండల కేంద్రంలోని వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట భవనంలో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మదిర డివిజన్ అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన ముదిగొండ మండలం వెంకటాపురంలో నిర్వహించనున్న జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బోనకల్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వ్యవసాయ కార్మికులు ఈ మహాసభకు తరలిరావాలని కోరారు.జిల్లా మహాసభలో గత మూడు సంవత్సరాలుగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోరాటాలు, సాధించిన విజయాలపై సమీక్ష నిర్వహించడంతో పాటు రానున్న మూడు సంవత్సరాల కార్యాచరణ, కార్మికుల సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన ఉద్యమాలపై చర్చ జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ కార్మికుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బంధం రాజ్యం, మండల ఉపాధ్యక్షుడు కొండా నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు ఉప్పర శ్రీను, చేపూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ బాబు, కొంగర భూషయ్య, బోయినపల్లి గురవయ్య, చింతాల నాగేశ్వరరావు, యేసుపోగు బాబు, కొమ్మినేని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# లింగారెడ్డిగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

**ఇద్దరు మైనర్ బాలురు మృతి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 06 షాద్‌నగర్: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ శివారులోని లింగారెడ్డిగూడ గ్రామం సమీపంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మైనర్ బాలురు దుర్మరణం పాలయ్యారు. బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు బాలురు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, అత్యంత వేగంగా వెళ్తున్న బైక్ ముందుగా ఓ జేసీబీని ఢీకొని, అనంతరం ఎంఎస్ఎన్ బస్సును ఢీకొట్టినట్లు తెలిపారు. ప్రమాదం తీవ్రతకు బైక్ పూర్తిగా ధ్వంసమై, బాలురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.మృతుల వయస్సు సుమారు 16 సంవత్సరాల వరకు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. అయితే వారి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# ఉపసర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడు ముక్కుపువ్వుల ప్రకాష్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు ఎర్రోళ్ల అశోక్ లకు సన్మానం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రతినిధులు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 06 షాద్‌నగర్: ఉపసర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా లింగారెడ్డిగూడ గ్రామ ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, అధ్యక్షుడిగా కిషన్‌నగర్ గ్రామ ఉపసర్పంచ్ ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్ ఎన్నికైన శుభ సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్, ఎర్రోళ్ల అశోక్ తదితరులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా నూతన పదాధికారులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన బాధ్యతను సద్వినియోగం చేసుకుని ప్రజా సేవలో ముందుండాలని సూచించారు. ఉప సర్పంచులుగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ పదవులకు మరింత వన్నె తీసుకురావాలని ఆకాంక్షించారు.నూతన బాధ్యతలు చేపట్టిన ఎర్రోళ్ల అశోక్, ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్‌లు ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు.



కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపసర్పంచుల సంఘం సభ్యులు, సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి, బాలరాజ్ గౌడ్, శ్రీధర్ సాయిలు సర్పంచ్ చందు నాయక్, సింగారం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా సిగరెట్ తాగి ఐ టెన్షన్ పోల్ వద్ద వేయడంతో సంభవించిన అగ్ని ప్రమాదం



రాజేంద్రనగర్,జూన్06(నేటి శుభోదయ):నిర్లక్ష్యంగా సిగరెట్ తాగి ఐ టెన్షన్ పోల్ వద్ద వేయడంతో సంభవించిన అగ్ని ప్రమాదం అని సీనియర్ లీడర్ సయ్యద్ ఫిరాసత్ హుస్సేన్ తెలిపారు.శనివారం డివిజన్ నెం.121,సన్సిటీ,పి అండ్ టి కాలనీ,హిదాయా హైస్కూల్ వెనుక ఉన్న హైటెక్ రెసిడెన్సీ పక్కన అగ్నిప్రమాదం జరిగిందన్నారు.కొందరు వ్యక్తులు విసిరిన వాడిన సిగరెట్ల కారణంగా,ఖాళీ స్థలంలో ఎండిపోతున్న చెట్ల మధ్య మంటలు చెలరేగాయి.సమాచారం అందిన వెంటనే సీనియర్ లీడర్ సయ్యద్ ఫిరాసత్ హుస్సేన్ సంఘటనా స్థలానికి చేరుకుని,విద్యుత్ సరఫరాను నిలిపివేయమని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేశారు.స్థానిక ప్రజల సహాయంతో పొరుగు అపార్ట్మెంట్లు ఇళ్ల నుండి నీటి బకెట్లను సమీకరించి, వెంటనే మంటలను అదుపులోకి తెచ్చారు.విద్యుత్ సరఫరా వైర్లు,కేబుల్లు వేలాడుతుండటంతో వాటికి మంటలు అంటుకుంటే అవి పొరుగు భవనాలకు వ్యాపించే ప్రమాదం ఉన్నందున వెంటనే స్పందించి భారీ నష్టాన్ని నివారించారు.ఫిరాసత్ హుస్సేన్ అధికారులకు,స్థానిక ప్రజలకు వారి సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా,పరిస్థితిని చక్కదిద్దడంలో త్వరితగతిన,సకాలంలో స్పందించినందుకు స్థానిక ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.





# ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, జూన్ 06:రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం కొడిచెర్ల గ్రామ పరిధిలోని ఖాజిగూడ తండాకు చెందిన ఓ రైతు ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక పురుగుమందు సేవించి మృతి చెందిన విషాద ఘటన వెలుగులోకి వచ్చిందిపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖాజిగూడ తండాకు చెందిన విస్లావత్ శ్రీను (50) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఈ నెల 2వ తేదీ రాత్రి తన వ్యవసాయ పొలానికి కాపలా కోసం వెళ్లిన ఆయన అనంతరం ఇంటికి తిరిగి రాలేదు 3వ తేదీ ఉదయం పొలం సమీపంలోని రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో ఉన్నట్లు గ్రామస్తులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని ఆయనను తరలిస్తున్న సమయంలో తాను గడ్డి మందు (క్రిమిసంహారక మందు) సేవించినట్లు తెలిపినట్లు తెలిసింది వెంటనే చికిత్స నిమిత్తం షంషాబాద్‌లోని ట్రైడెంట్ ఆసుపత్రికి తరలించగా అనంతరం మెరుగైన వైద్యం కోసం ఓవైసీ ఆసుపత్రి, అక్కడి నుంచి ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు అయితే చికిత్స పొందుతూ శనివారం (జూన్ 6) సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో ఆయన మృతి చెందాడు మృతుడి కుమారుడు విస్లావత్ నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్థిక సమస్యల కారణంగా మానసిక ఆందోళనకు గురై పురుగుమందు సేవించినట్లు పేర్కొన్నాడు తన తండ్రి మరణంపై ఎవరిపైనా అనుమానం లేదని ఫిర్యాదులో తెలిపాడుఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# వెల్జాల్ లో (కెసీఆర్) అభిమాని చీపిరి రమేష్ యాదవ్,పులిజాల చంద్రశేఖర్ల కు జన్మదిన వేడుకలు

**-బి ఆర్ ఎస్ యువ నాయకుడు వాన రాసి వెంకటేష్**



నేటిశుభోదయ: తలగుంటపల్లి:వెల్జాల్ లో ఘనంగా (కెసీఆర్) అభిమాని)చీపిరి రమేష్ యాదవ్,పులిజాల చంద్రశేఖర్ల కు జన్మదిన వేడుకలు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సర్పంచ్ వానరాశి రాములమ్మ కుమారుడు వానరాశి వెంకటేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు వీరాభిమాని చీపిరి రమేష్ యాదవ్,పులిజాల చంద్రశేఖర్ల కు జన్మదిన వేడుకలు. ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని బిఆర్ఎస్ శ్రేణులు అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి మాజీ కోఆప్షన్ ముజిబూర్ రహమాన్, మాజీ సర్పంచ్ బాలకిష్ణయ్య, శివ విజయ్ కుమార్ గుప్తా, బాలస్వామి, ఈనాడు రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, గ్రామ సీనియర్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, పొద్దుటూరి రాజు, పెంటయ్య గౌడ్,, వార్డు సభ్యులు వట్టెల శేఖర్ యాదవ్, ఎండి సుభాన్, చెన్నకేశవులు, ఆవుల ఆంజనేయులు, నీరడి శేఖర్, సుధాకర్ ,పాపయ్య, సంపత్ కుమార్,ఇస్మాయిల్,.కుమార్,తిరుపతి, శివుడు,కటికల తిరుపతి, సుదర్శన్ , సుదర్శన్ రెడ్డి,సాధకలి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నార్సింగి సర్కిల్ కమిషనర్ లక్ష్మారెడ్డిని సత్కరించిన క్యాతం అశోక్ యాదవ్



రాజేంద్రనగర్,జూన్ 6(నేటి శుభోదయ):నార్సింగ్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ తెలిపారు.శనివారం గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్,మాజీ ఎంపీటీసీలు సంధ్యా రాము,జల్లి సాయిరాం మాజీ వార్డు సభ్యులు సునీత ప్రభు,ప్రసాద్ యాదవ్ సర్కిల్ కార్యాలయంలో డీసీని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ నాయకులు స్థానిక సమస్యలను డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు విద్యాదాన్ స్కాలర్షిప్ అవకాశం

### నాగేపల్లికి చెందిన గుమ్మడి శశాంక్ ఎంపిక



మంథని, జూన్ 06, నేటి శుభోదయ : తెలంగాణ రాష్ట్రంలోని ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం విద్యాదాన్ స్కాలర్షిప్ ప్రోగ్రామ్--2026కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సరోజినీ దామోదరన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ స్కాలర్షిప్‌లు అందించబడుతున్నాయి. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎస్.డి. శిబులాల్ కుటుంబం సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ స్కాలర్షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కనీసం 90 శాతం మార్కులు లేదా 9 సీజీపీఏ సాధించి ఉండాలి. దివ్యాంగ విద్యార్థులకు 75 శాతం మార్కులు అర్హతగా నిర్ణయించారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ లేదా డిప్లొమా చదువుల కోసం సంవత్సరానికి రూ.10 వేల వరకు ఆర్థిక సహాయం అందించనున్నారు. అనంతరం ఉన్నత విద్యలో ప్రతిభ ఆధారంగా సంవత్సరానికి రూ.10 వేల నుంచి రూ.75 వేల వరకు స్కాలర్షిప్ పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక మెరిట్, ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ, హౌస్ వెరిఫికేషన్ ఆధారంగా జరుగుతుందని పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణ మే 5 నుంచి ప్రారంభమై జూన్ 20 వరకు కొనసాగుతుందని, ఆన్‌లైన్ పరీక్ష జూలై 5న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పదో తరగతి మార్కుల మెమో, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, 2026 ఆదాయ ధృవీకరణ పత్రం, అవసరమైతే దివ్యాంగ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ వ్యక్తిగత ఈమెయిల్ ఐడీతో సంబంధిత వెబ్‌సైట్ లేదా విద్యాధాన్ యాప్ ద్వారా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. నమోదు అనంతరం ఈమెయిల్‌కు వచ్చే యాక్టివేషన్ లింక్ ద్వారా అప్లికేషన్ పూర్తి చేయాలని సూచించారు. గత ఏడాది (2024--25) మంథని మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి స్వరూప-సమ్మయ్య దంపతుల కుమారుడు గుమ్మడి శశాంక్ ఈ విద్యాదాన్ మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా మండల విద్యాధికారి లక్ష్మి అభినందనలు తెలియజేస్తూ, ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని వివరాలు ఈమెయిల్ ద్వారానే అందుతాయని, క్రమం తప్పకుండా ఈమెయిల్ చెక్ చేసుకోవాలని తెలిపారు.

## మైలార్దేవపల్లి డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్,జూన్ 06(నేటి శుభోదయ): డివిజన్ లో ఎలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు నేను ఎప్పుడు సిద్ధంగా ఉన్నానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మైలార్దేవపల్లి డివిజన్లో అధికారులతో కలిసి మైలార్దేవ్పల్లి డివిజన్ బృందావన్ కాలనీలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్,అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య,జలమండలి అధికారులతో కలిసి ఆయన పర్యటించారు.కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను స్వయంగా పరిశీలించారు.స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.బృందావన్ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ,తాగునీటి సరఫరా,విధి దీపాల పరిస్థితిపై ఆరా తీశారు.స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే నా లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ పర్యటనలో జిహెచ్ఎంసి,జలమండలి,విద్యుత్ శాఖ అధికారులు,స్థానిక నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.



## పెద్ద తూప్రా తండాలోప్రజా పాలన గ్రామసభ

### 99 రోజుల కార్యచరణ ప్రణాళిక పై ప్రజలకు అవగాహన.




రాజేంద్రనగర్, జూన్06 (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి చేరే విధంగా అధికారులు సహకరించాలని పెద్దతూపర తండా సర్పంచ్ బిఖ్య నాయక్ తెలిపారు. శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తూప్రా తండాలో శనివారం గ్రామ సర్పంచ్ బిఖ్య నాయక్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు.గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు ప్రజా సమస్యల పరిష్కారంపై ఈ సమావేశంలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.

డిపిఓ సురేష్ మోహన్,ఎంపీఓ రమేష్ తో పాటు వివిధ శాఖల అధికారులు హాజరై అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని వారు పేర్కొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం పచ్చదనం మౌలిక వసతుల అభివృద్ధి గ్రామపంచాయతీలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామాల్లో ప్రజలు పారిశుద్ధ్యం పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు.

ప్రజల సహకారంతో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లక్ష్మి,ఉపసర్పంచ్ కేతవత్ గోవిందు,గణేష్,రాము మౌనిక భాస్కర్,శైలజ రామదాస్,బుజ్జి లక్ష్మణ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ జోన్ 119 డివిజన్ యూత్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సాయి కిరణ్ గౌడ్



రాజేంద్రనగర్,జూన్ 06(నేటి శుభోదయ):శంషాబాద్ జోన్ 119 డివిజన్ యూత్ జనరల్ సెక్రటరీగా సాయి కిరణ్ గౌడ్ (పెట్రోల్ సాయి)నియమితులయ్యారు.భారత రాష్ట్ర సమితి రాజేంద్రనగర్ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా సాయి కిరణ్ గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ..తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కొనమల్ల శ్రీనివాస్,చిన్న గండు రాజేందర్,బుచ్చిరెడ్డి,హనుమంతు ముదిరాజ్,వెంకట్ రెడ్డి,రమేష్ రాథోడ్,రమేష్ రాచమల్ల,జీవీపీ సాగర్,శ్రీకాంత్,రజనీకాంత్ రాచమల్ల కార్తీక్,మల్లేష్ మంచాల,మంచర్ల కిట్టు,శేఖర్ రోవన్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## 2027 నాటికి వ్యవసాయ విశ్వవిద్యాలయం 10 లోపు ర్యాంక్ సాధిస్తుంది

### మొత్తం 16 మంది అసోసియేట్ డీన్, డైరక్టర్ లలో 8 మంది ఎస్, సీ, ఎస్టీల నియామకం ఇదే తొలిసారి




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ఫూర్తి తోనే సామాజికన్యాయం అమలు చేస్తున్నాం రాజేంద్రనగర్,జూన్ 6 (నేటి శుభోదయ):వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి అల్దాస్ జానయ్య ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధి లోని వివిధ వ్యవసాయ కళాశాలలకి అసోసియేట్ డీన్స్ గా,పరిశోధనా స్థానాల అసోసియేట్ డైరక్టర్లు గా నూతనంగా నియమితులైన ఎస్ సీ,ఎస్ టీ ఫ్యాకల్టీ సభ్యుల అభినందన,సన్మాన సభ రాజేంద్ర నగర్ లోని వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో జరిగింది.మొత్తం 16 మంది అసోసియేట్ డీన్స్,అసోసియేట్ డైరక్టర్ స్ ఆఫ్ రీసెర్చ్ లో ఎనిమిది మంది ఎస్.సి,ఎస్టీ లే నియమితుల అవడం వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఇదే తొలిసారి అయిన సందర్భంగా విశ్వ విద్యాలయం ఎస్ సీ,ఎస్టీ సెల్,విశ్వ విద్యాలయం బోధన, బోధనేతర ఎస్ సీ,ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య హాజరు అయి రాష్ట్రం నలు మూలల నుంచి హాజరైన ఎస్ సీ, ఎస్టీ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల ని ఉద్దేశించి ప్రసంగించారు.తాను బాధ్యత లు చేపట్టి నేటికి 18 నెలల 18 రోజులు అయిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ఫూర్తి తోనే తాను విశ్వ విద్యాలయం లో అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రతిభ,సామాజిక న్యాయం,సమాన అవకాశాలు కల్పించడం అన్న అంశాల ఆధారంగా నియామకాలు చేపడుతున్నట్లు వివరించారు.ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అదే విధం గా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనం వంటి వినూత్న కార్యక్రమాలతో రైతులతో నిత్యం మమేకం అవుతున్నామని వివరించారు.బోధన, బోధన,బోధనేతర సిబ్బంది సమిష్టి కృషి తోనే ఇన్ని కార్యక్రమాలు చేపట్టగలిగామని అభిప్రాయపడ్డారు.అందరి కృషి వల్లనే గతం లో 37 వ స్థానం లో ఉన్న విశ్వవిద్యాలయం గత ఏడాది 24 వ ర్యాంక్ సాధించిందన్నారు.ఈ ఏడాది 20 లోపు ర్యాంక్ సాధిస్తుందని, 2027లో పది లోపు ర్యాంక్ ని విశ్వవిద్యాలయం సాధిస్తుందని అల్దాస్ జానయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త గా నియమితులైన వారు ఈ అవకాశాలని,అధికారాల్ని నీతి, నిజాయితీ,నిబద్ధత లతో బాధ్యత లని నిర్వర్తించి తెలంగాణా ప్రజల అస్తి అయిన ఈ విశ్వ విద్యాలయం ఖ్యాతి ని మరింత పెంచాలని అల్దాస్ జానయ్య పిలుపు ఇచ్చారు.ఈ సందర్భంగా రాజ్యాంగ అసలు ప్రతిని అల్దాస్ జానయ్య విడుదల చేశారు.ఎస్ సీ, ఎస్టీ ఉద్యోగులు ఉప కులపతి ని సన్మానించారు.అభినవ అంబేద్కర్ గా అభివర్ణించారు.ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ డాక్టర్ ఈజీ సిహెచ్ విద్యాసాగర్, రాజేంద్రనగర్ కళాశాల అసోసియేట్ డీన్ సి.నరేంద్ర రెడ్డి,విశ్వ విద్యాలయ అధికారులు, ఎస్ సీ, ఎస్టీ సెల్ ఆఫీసర్ ఇన్ చార్జి ఎం.రాజేశ్వర నాయక్, ఎస్ సీ, ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం. ప్రవీణ్ కుమార్, ఎస్ ఎస్టీ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. బాలాజీ నాయక్,బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.పరమేశ్వర్ వందన సమర్పణ చేశారు.

## హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నూతన కమిటీ నియామకం

### :డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్.




హఫీజ్ పేట్,జూన్ 06(నేటి శుభోదయ):హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశంలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కమిటీలో నూతన బాధ్యతలు ప్రకటించడం జరిగిందన్నారు,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మారెళ్ల వెంకటేశ్వర్లు, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీఉపాధ్యక్షులుగా యేషమ్ రాజు యాదవ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కార్యదర్శిగా చుక్క శ్రీను హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా అశ్వినీకి డివిజన్ మహిళా మోర్చా కార్యదర్శిగా హేమలతలు నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, బీజేపీ డివిజన్ మాజీఅధ్యక్షులు శ్రీధర్ రావు,బీజేపీ నాయకులు రమణయ్య,సత్యనారాయణ రాజు, డివిజన్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్లకు చెక్!సర్పంచ్,పంచాయతీ కార్యదర్శికి ఇకనుంచి జాయింట్ చెక్ పవర్

### త్వరలోనే కేబినెట్ లో నిర్ణయం.

### పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు.

హైదరాబాద్,జూన్ 6 (నేటి శుభోదయ):రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ లకు చెక్ పవర్ రద్దుకానుంది.ఇక ఆ పవర్ సర్పంచ్ గ్రామ కార్యదర్శులకు చెక్ పవర్ రానుంది.దీనిపై ప్రభుత్వం త్వరలోనే అధికారికంగా నిర్ణయం తీసుకోనుంది.ఉప సర్పంచ్లకు చెక్పవర్ స్థానంలో గ్రామకార్యదర్శికి అప్పగిస్తూ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకో నున్నారు.పాలనా వ్యవస్థలో ఓ ప్రజాప్రతినిధి,మరొకరు అధికారి జవాబుదారీగా ఉండాలని,అందు కోసమే పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు తీసుకురా వాలని నిర్ణయించినట్టు తెలిసింది.ఉపసర్పంచ్లకు చెక్ పవర్ రద్దు చేసి,సర్పంచ్,గ్రామకార్యదర్శి సంతకంతో చెప్పాస్ అయ్యేలా చూడాలని సవరణలు తీసుకురాను న్నారు.అయితే ఉపసర్పంచ్లకు చెక్పవర్ద్వారా ఎదు రవుతున్న సమస్యలను ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదించారు.నిధులు ఇంకా కావాలని కొన్ని శాఖలు అడుగుతుండగా,పంచాయతీరాజ్శాఖలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉందనే ఉద్దేశంతో వెంటనే ఓకే చెప్పినట్టు తెలిసింది.నిధులు ఖర్చుకావడంలో జాప్యంపై ఆశ్చర్యం వ్యక్తం చేసినట్టు తెలిసింది.చట్టస వరణకు సంబంధించిన నిర్ణయం..త్వరలో జరిగే కేబినెట్ ముందుకొచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం.రాజకీయ నిర్ణయం దాదాపు జరిగిందని, అధికారిక ప్రక్రియ మాత్రమే మిగిలి ఉందని చెబుతు న్నారు.ఒకసారి రాజకీయ నిర్ణయం జరిగాక కొంత సమయం తీసుకుంటుందని,అంతే తప్ప వెనక్కి పోవడం ఉండదని అధికారులు ధీమాగా ఉన్నారు.చెక్ పవర్ ఎందుకు?..ఉమ్మడి రాష్ట్రంలో సర్పంచ్ల చెక్పవర్ రద్దు చేయాలనే ప్రతిపాదన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది.ఆ సమయంలో ఈ నిర్ణయంపై పెద్దవి త్తున దుమారం చెలరేగింది.ముఖ్యమంత్రి, మంత్రికి లేని చెక పవర్ కేవలం సర్పంచ్లకు మాత్రమే ఎందుకు అనే చర్చ నడిచింది.ఆ తర్వాత స్వరాష్ట్రం ఏర్పాటుతో బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చింది.సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్కు చెక్పవర్ ఇచ్చారు.గ్రామకార్యదర్శిని పక్కకు పెట్టారు. దీంతో గ్రామాల్లో కొత్త సమస్యలు మొదలయ్యాయి.పాలనా వ్యవహారం అధికారులకు తలనొప్పిగా గ్రామ పంచాయత మారింది.గత బీఆర్ఎస్ హయాంలో అనేక మంది సర్పంచ్లు తమ గౌరవ వేతనాల చెక్లపై కూడా ఉపసర్పంచ్ల సంతకాలు ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు.సర్పంచ్,ఉపసర్పంచ్ రాజకీయ వైరాలతో బిల్లులు పాస్కావడం లేదని, చెక్కులపై సంతకాలు చేయడంలో జాప్యం చేస్తు న్నారని,వారికి నచ్చచెప్పడం అధికారుల నుంచి కావడం లేదని ఉన్నతాధికారులు గుర్తించారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఉపసర్పంచ్కు చెక్ పవర్రద్దు చేయాలని, ఇద్దరు ప్రజాప్రతినిధులకూ రద్దు చేయాలని ప్రతిపాదించారు.ఈ నిర్ణయానికి ప్రభుత్వం సైతం ఓకే చెప్పడంతో త్వరలో నిధుల ఖర్చుకు సంబంధించి పరిష్కారం దొరుకుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

## నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 06 నేటి శుభోదయ :ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.ఈ నెల 21న జరగనున్న నీట్ (యూజీ)-2026 పునఃపరీక్ష నిర్వహణకు సంబంధించి ఢిల్లీ నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలంగాణ ఇన్చార్జి అభిషేక్ సింగ్,హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నీట్ పరీక్ష దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అత్యంత కీలకమైన పరీక్ష అని పేర్కొన్నారు.గతంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో,ఈసారి నీట్ పరీక్ష నిర్వహణలో గోప్యత,భద్రత,పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రశ్నపత్రాల రవాణా,భద్రపరిచే ప్రక్రియ,పరీక్షా కేంద్రాల నిర్వహణ తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.95 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, 208 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. హైదరాబాద్, రంగారెడ్డి,మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో ఎక్కువ సంఖ్యలో కేంద్రాలు ఉన్నందున ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు,బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు,విద్యుత్,తాగునీరు,వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియను కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.అనంతరం రబీలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సీ.ఎస్ సమీక్ష జరిపారు.నిజామాబాద్ తదితర జిల్లాల్లో ధాన్యం సేకరణ పూర్తయిందని,మిగిలిన జిల్లాల్లో కూడా రెండు రోజుల్లో పూర్తి చేయాల్సిందిగా సిఎస్ ఆదేశించారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ నెల 9న హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్టీసీ అద్దె బస్సులను పంపిణీ చేయడం జరుగుతుందని,అన్ని జిల్లాల నుంచి ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు.మహిళా సంఘాల సభ్యుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫార్మ్ త్వరగా కుట్టించి ఇచ్చేలా చూడాలని సూచించారు.ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....నీట్ పరీక్షను జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ నెల 9న మహిళా సంఘాలకు హైదరాబాదులో జరిగే బస్సుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా నుంచి బయలుదేరే సభ్యులకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు,డిఆర్డిఓ సాయన్న,డీఎవో వీరస్వామి,పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్,జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్,నీట్ పరీక్ష కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలలో అవగాహన పెంపొందించేందుకే గ్రామ,వార్డు సభలు

### తాగునీటి అవసరాల కోసం త్వరలో నిజాంసాగర్ ద్వారా నీటి విడుదల

### ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి -- పంటల మార్పిడి ఆవశ్యకతను గుర్తించాలి

### హుమ్నాపూర్ గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 06 నేటి శుభోదయ :సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ అంశాలపై ప్రజలలో అవగాహన పెంపొందించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను,మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను నిర్వహిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు.వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం స్థానిక సర్పంచ్ అప్పిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.జయజయహే తెలంగాణ గీతాలాపనతో సభకు శ్రీకారం చుట్టి,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు.పంటల మార్పిడి,సరైన మోతాదులో ఎరువుల వినియోగం,రక్షిత మంచినీటి సరఫరా,వర్షపు నీటిని ఒడిసిపట్టడం,భూగర్భ జలాల సంరక్షణ,విరివిగా మొక్కల పెంపకం,పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం,ప్రత్యేక ఓటరు జాబితా సవరణ,వానాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....వ్యవసాయ రంగంలో నిజామాబాద్ జిల్లా అరుదైన ఘనతను కలిగి ఉన్నదని గుర్తు చేశారు.పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి విధానాన్ని అవలంభిస్తూ సాగు




రంగంలో ప్రత్యేకతను చాటాలని రైతులకు సూచించారు.ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున,తక్కువ సాగు నీటి అవసరం కలిగిన పంటలను విత్తుకోవాలని హితవు పలికారు.ప్రభుత్వం నోటిఫై చేసిన ఆయా పంట రకాలనే సాగు చేయాలని,నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.నకిలీ,నాసిరకం విత్తనాలను విక్రయించే డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని,అర్హులైన రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సబ్సిడీలు,ఇతర ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ దోహదపడుతుందని తెలిపారు.కాగా వర్షాభావ పరిస్థితులు తలెత్తినా కూడా బోధన్,నిజామాబాద్ పట్టణాలు,నిర్దేశిత గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇందులో భాగంగానే రానున్న రెండు రోజులలో నిజాంసాగర్ నీటిని విడుదల చేయించి,బెల్లాల్ చెరువులోకి మళ్లించడం జరుగుతుందన్నారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని,పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా ఈగలు,దోమల వ్యాప్తిని నివారించవచ్చని,తద్వారా వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చని సూచించారు.ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను గ్రామ పంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు.తడి,పొడి,శానిటరీ,ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించాలన్నారు.ప్రత్యేక ఓటరు సవరణ(ఎస్.ఐ.ఆర్) కార్యక్రమం గురించి ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో కలెక్టర్ బోర్డుపై ముఖ్యమైన తేదీలు,ఇతర వివరాలు రాస్తూ అవగాహన కల్పించారు.జూన్ 25 నుండి బీ.ఎల్.ఓలు ఇంటింటికి తిరుగుతూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహిస్తారని,వారికి సహకరించాలని ప్రజలను కోరారు.ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని,మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ హితవు పలికారు.అర్హులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందేలా చొరవ చూపాలన్నారు.గ్రామ సభలో బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి,మండల ప్రత్యేక అధికారి మధుసూదన్,ఏసీపీ శ్రీనివాస్,డీ.ఎల్.పీ.ఓ శ్రీనివాస్,తహసిల్దార్ ప్రశాంత్,స్థానిక అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

